ప్రజల కోసం.. ప్రకృతి కోసం.. సామాన్యుల గొంతుగా.. సామాజిక సమరంగా..

# ధర్మ ఘంటి

TELTEL/2012/47103

జాతీయ తెలుగు దిన పత్రిక

నల్లగొండ | సంపుటి : 12 | సంచిక : 293 | ఎడిటర్ : మేడే శాంతికుమార్ | సోమవారం 19 జనవరి 2026 | పేజీలు : 12 | వెల : 3

Circulated by: Nalgonda, Hyderabad, Warangal, Ranga Reddy, Medak, Khammam, Adilabad, Nizamabad, Mahabub Nagar, Karimnagar

### అదరగొట్టిన యూనియన్ బ్యాంక్ ఫలితాలు

ప్రభుత్వ రంగంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆకర్ష ణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 డిసెంబర్‌తో ముగిసిన తృతీయ త్రైమాసికం (క్యూ3)లో రూ.5,017 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలోని రూ.4,604 కోట్ల లాభాలతో పోల్చితే 9 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. గడిచిన త్రైమాసికంలో సంస్థ నికర వడ్డీ ఆదాయం

### విదేశీ వాణిజ్యంలో చైనా రికార్డ్

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గతేడాది చైనా వాణి జ్యంపై అనేక ఆంక్షలు పెట్టడం తో పాటుగా భారీగా టారిఫ్‌ల ను పెంచినప్పటికీ రికార్డ్ విదేశీ వాణిజ్యాన్ని నమోదు చేసింది. 2025లో చైనా వస్తువుల విదేశీ వాణిజ్యం ఏడాది ప్రాతిపదికన 3.8 శాతం పెరిగి 45.47 ట్రిలియన్ యువాన్లకు (6.51 ట్రిలియన్ డాలర్ల) చేరుకుంది. ఇది సరికొత్త రికార్డును సృష్టించడమే కాకుండా, బలమైన వాణిజ్యానికి నిదర్శనమని చైనా జనరల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ కస్టమ్స్ వెల్లడించింది.



## నేటితో శబరిమల ఆలయం మూసివేత

- ఈ పుణ్యకాలం నాటి నెయ్యాభిషేక ఆచారం ముగుస్తుంది.
- ఈ ఏడాది శబరిమలకు రికార్డు సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు
- ఇప్పటి వరకు దాదాపు 52 లక్షల మంది అయ్యప్ప భక్తులు స్వామి వారిని దర్శించుకున్నట్టు తెలిసింది.
- 2026లో శబరిమల యాత్ర చరిత్రలోనే అత్యధికంగా రూ.435 కోట్లు ఆదాయం వచ్చింది
- గతేడాది కంటే ఈ సంవత్సరం ఆలయం ఆదాయం దాదాపు 70-80 కోట్ల వరకు పెరిగినట్టు సమాచారం.



## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

- టాయిలెట్‌లో టిష్యూ పేపర్‌పై ఆ మెసేజ్!
- బాంబు బెదిరింపుతో ఇండిగో విమానం ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్
- దిల్లీ నుంచి పశ్చిమ్ బంగాల్‌లోని బాగ్‌డోగ్రాకు వెళుతున్న విమానంలో ఘటన
- విమానం ఆగీ ఆగుతూనే భద్రతా బలగాలు దానిని చుట్టుముట్టేశాయి

## బ్రిటీషర్ల కంటే ఎక్కువ ప్రమాదం

# భాజపాతోనే..

**రైతు కూలీల కోసం చట్టాలను అమలు చేసింది కాంగ్రెస్**
**దేశంలో మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా ఎర్రజెండా నిటారుగా నిలబడి కొట్లాడుతోంది**




- కామ్రేడ్ సోదరులను నేను మనసారా అభినందిస్తున్నాను
- రాబోయే వందేళ్లు కూడా పేదలు, గిరిజనుల కోసం కొట్లాడుతాం
- అవసరమైతే తుదిశ్వాశ వదులుతామే తప్ప ఎర్రజెండాను మాత్రం వదలం అనడానికి ఖమ్మం శతాబ్ది ఉత్సవాలే నిదర్శనం
- కమ్యూనిస్టులను ఆదర్శంగా తీసుకుని పాశవికంగా ప్రవర్తిస్తున్న కొన్ని ప్రభుత్వాలను పడగొట్టాం
- "కాంగ్రెస్, కమ్యూనిస్టు సోదరులు కొట్లాడితేనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది
- దున్నివాడిదే భూమి అని కమ్యూనిస్టు పార్టీ నినాదం ఇస్తే.. దానికి చట్టరూపం కల్పించింది కాంగ్రెస్ సర్కారు

ఖమ్మం

రైతు కూలీల కోసం చట్టాలను అమలు చేసిన పార్టీ కాంగ్రెస్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు ఖమ్మంలో జరిగిన సీపీఐ శతాబ్ది ఉత్సవాల్లో సీఎం పాల్గొన్నారు. ఆయనతో పాటు పార్టీ జాతీయ కార్యదర్శి డి.రాజా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. ఈ సభలో సీఎం ప్రసంగిస్తూ.. ' దేశంలో మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా ఎర్రజెండా నిటారుగా నిలబడి కొట్లాడుతోంది. కామ్రేడ్ సోదరులను నేను మనసారా అభినందిస్తున్నాను. 1925 డిసెంబర్ యూపీలోని కాన్పూర్‌లో ప్రారంభించిన కమ్యూనిస్ట్ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంది. రాబోయే వందేళ్లు కూడా పేదలు, గిరిజనుల కోసం కొట్లాడుతాం. అవసరమైతే తుదిశ్వాశ - మిగతా3లో



## ద్రోహ బుద్ధి అనేది రేవంత్ రెడ్డి

# డీఎన్‌ఏలోనే ఉంది

- మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభా పక్ష డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు
- ముమ్మాటికీ రేవంత్ రెడ్డిది ద్రోహ చరిత్ర..
- అడుగడుగునా వెన్నుపోట్లు.. అనుక్షణం అబద్ధాలు..
- రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానమే ద్రోహాల పుట్ట
- సమైక్యవాదుల కొమ్ముకాస్తూ, స్వరాష్ట్ర కాంక్షతో పోరాడిన ఉద్యమకారుల మీద తుపాకీ ఎక్కుపెట్టిన తెలంగాణ ద్రోహి రేవంత్.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మంలో చేసిన అనుచిత వ్యాఖ్యలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభా పక్ష డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. ముమ్మాటికీ రేవంత్ రెడ్డిది ద్రోహ చరిత్ర.. అడుగడుగునా వెన్నుపోట్లు.. అనుక్షణం అబద్ధాలు.. రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానమే ద్రోహాల పుట్ట. ద్రోహ బుద్ధి అనేది రేవంత్ రెడ్డి డీఎన్‌ఏలోనే ఉందన్నారు. సమైక్యవాదుల కొమ్ముకాస్తూ, స్వరాష్ట్ర కాంక్షతో పోరాడిన ఉద్యమకారుల మీద తుపాకీ ఎక్కుపెట్టిన తెలంగాణ ద్రోహి రేవంత్. చంద్రబాబు తరపున ఎమ్మెల్యేలను కొనేందుకు - మిగతా3లో



## ట్రంప్ మమ్మల్ని ఫూల్స్‌ని చేశాడు

- ఇరాన్ నిరసనకారుల తీవ్ర ఆగ్రహం
- ఇరాన్ లో నిరసనకారులకు ట్రంప్ మద్దతు
- దాంతో మరింత రెచ్చిపోయి ఆందోళనలు చేసిన నిరసనకారులు
- ప్రభుత్వ అణచివేతలో 15,000 మంది మరణించారని ఆరోపణలు
- ట్రంప్ మాట మార్చి వెనక్కి తగ్గడంతో ప్రజల ఆగ్రహం
- తమను బలిపశువులను చేశారంటూ ట్రంప్‌పై ఇరానియన్ల విమర్శలు
- ఆర్థిక సమస్యలతో మొదలై రాజకీయ రూపుదాల్చిన ఆందోళనలు

## ఆ పత్రికలో

# అడ్డగోలు రాతలు

**ఆయన మీద కోపాన్ని నామీద చూపిస్తున్నారు : భట్టి**

**నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల విషయంలో ఓ పత్రికలో అడ్డగోలు రాతలు రాశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం**

**ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చానని వెల్లడి**

**నేరగాళ్ల నుంచి తెలంగాణ ఆస్తులను కాపాడతా**

**"తెలంగాణ ప్రభుత్వ ఆస్తులు, ఆత్మను కాపాడటమే నా లక్ష్యం.**



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులు, ఆత్మను కాపాడటమే తన లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఆస్తుల సంపాదన కోసమో, వ్యాపారాన్ని విస్తరించుకునేందుకో రాజకీయాల్లోకి తాను రాలేదని అన్నారు. నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల విషయంలో ఓ పత్రికలో అడ్డగోలు రాతలు రాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆస్తులు, వనరులను సంరక్షించి, పేదలకు సమానంగా పంచడమే తమ లక్ష్యమని భట్టి విక్రమార్క వెల్లడించారు. సింగరేణి - మిగతా3లో



## 15ఏళ్ల టీఎంసీ 'మహా జంగిల్‌రాజ్'ను మార్చాలని ప్రజలు అనుకుంటున్నారు

- బంగాల్‌లోని సింగూర్‌లో పర్యటించిన ప్రధాని మోదీ
- బంగాల్‌తో పాటు దేశ అభివృద్ధికి వందేమాతరంను మంత్రంగా తీసుకోవాలని సూచన
- టీఎంసీ పాలనతో ప్రజలు విసిగిపోయి అధికారం నుంచి తొలగించాలని నిర్ణయించుకున్నారు
- బిహార్‌లోని జంగిల్‌రాజ్‌కు ముగింపు పలికినట్లుగా, బంగాల్‌లో వీడ్కోలు పలికేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు
- బంగాలీ భాష, సాహిత్యం చాలా గొప్పది

## తప్పుడు ప్రచారం

# చేయొద్దు



**మా మంత్రులను బద్నాం చేయొద్దు**

- సింగరేణి టెండర్లలో అవినీతి జరిగిందని కథనాలు వస్తున్నాయి
- తమ ప్రభుత్వంలో అవకతవకలకు తావు లేదు
- కోల్ మైనింగ్ టెండర్లు అనుభవరం ఉన్నవారికే ఇస్తాం
- సింగరేణిలో బొగ్గంతా మాయమైందని కొన్ని పత్రికలు రాస్తున్నాయి
- తప్పుడు ప్రచారాలతో అపోహలు సృష్టించొద్దు
- మీడియాకు వివరాలు ఇచ్చేందుకు 24 గంటలు అందుబాటులో ఉంటాను"
- వైఎస్సార్ స్ఫూర్తితో ఈనాడు 24 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం
- 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇచ్చారు

ఖమ్మం

సింగరేణి టెండర్లలో అవినీతి జరిగిందని కథనాలు వస్తున్నాయని.. తమ ప్రభుత్వంలో అవకతవకలకు తావు లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మద్దులపల్లి సభలో ఆయన మాట్లాడుతూ.. కోల్ మైనింగ్ టెండర్లు అనుభవరం ఉన్నవారికే ఇస్తామన్నారు. తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. "మీకు మీకు ఉన్న పంచాయితీల్లోకి మమ్మల్ని లాగొద్దు. మా మంత్రులను బద్నాం చేసే ప్రయత్నం చేయొద్దు. ఇలాంటి కథనాల రాసే ముందు మమ్మల్ని వివరణ అడగాలి. మంత్రులపై అవాకులు చవాకులు పేలుతున్నారు. సింగరేణిలో బొగ్గంతా మాయమైందని కొన్ని పత్రికలు రాస్తున్నాయి. తప్పుడు ప్రచారాలతో అపోహలు సృష్టించొద్దు. మీడియాకు వివరాలు ఇచ్చేందుకు 24 గంటలు అందుబాటులో ఉంటాను" అని రేవంత్ చెప్పుకొచ్చారు. "మొట్టమొదటి సారి నా రాజకీయ ప్రయాణం ఖమ్మం నుంచి జరిగింది. 20 సంవత్సరాలలో ఖమ్మం ఎప్పుడు వచ్చినా నన్ను అభిమానించారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తరువాత మూడు కోట్ల పదిహేను లక్షల మందికి సన్నబియ్యం ఇస్తున్నాం. గత ప్రభుత్వంలో రేషన్ కార్డు ఇవ్వలేదు. తెలంగాణ రాష్ట్రంలో ఎవరికి రేషన్ కార్డు రాకపోయినా అందరికీ ఇవ్వండి. ఉచిత విద్యుత్ మీద మొట్ట మొదటి సంతకం పెట్టింది నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి. ..వైఎస్సార్ స్ఫూర్తితో ఈనాడు 24 గంటలు ఉచిత - మిగతా3లో

ధర్మఘంట

## సంపాదకీయం

# ముందుకు సాగని వాణిజ్య చర్చలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భారత ప్రధాని నరేంద్ర మోదీ నేరుగా మాట్లాడకపోవడం వల్లనే ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కుదరలేదంటూ ఆ దేశ వాణిజ్య శాఖ మంత్రి హ్వావార్డ్ లుట్నిక్ పేర్కొనడం ఆసక్తి కలిగించింది. . రెండు దేశాలు సిద్ధమైన వెంటనే ఒప్పందాన్ని ప్రకటిస్తామని చెప్పారు. చర్చలకు గడువు అనేది చెప్పలేమని స్పష్టం చేశారు. ఇరు దేశాల చర్చా బృందాలు పెండింగ్‌లో ఉన్న దాదాపు అన్ని అంశాలపై వర్చువల్‌గా చర్చలు కొనసాగిస్తున్నాయని అగర్వాల్ చెప్పారు. ఒప్పందం చాలా దగ్గరలోనే ఉందని, అయితే ఇరు పక్షాలు సిద్ధమైనప్పుడే, సరైన సమయమని భావించినప్పుడే సరైన ప్రకటన వస్తుందని ఆయన మీడియాతో చెప్పారు.గతేడాది ఫిబ్రవరి 13 నుంచి ఇరుదేశాల మధ్య పలుమార్లు వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరిగాయి. కొన్ని విషయాల్లో అంగీకారం కుదరకపోవడంతో ఒప్పందం సాధ్యపడలేదు.చివరిసారిగా డిసెంబర్ 11న భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం చర్చలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ చర్చలు తుది దశకు వచ్చాయని, త్వరలోనే ఒప్పందం జరుగుతుందని కేంద్ర మంత్రి పీయూశ్ గోయల్ ఆనాడు ప్రకటించారు. అయితే ట్రంప్‌తో మోదీ ఫోన్‌లో మాట్లాడనందునే ట్రేడ్ డీల్ జరగడం లేదని లుట్నిక్ చేసిన వ్యాఖ్యలు అర్ధరహితం. ఇదే విషయాన్ని భారత విదేశాంగశాఖ కార్యదర్శి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు.గతేడాది నుంచి వివిధ అంశాలకు సంబంధించి మోదీ, ట్రంప్ ఇప్పటివరకు 8 సార్లు ఫోన్‌లో సంభాషించుకున్నారన్నారు. ట్రంప్ మాట్లాడిన ప్రతీసారి మోదీ తనకు మంచి మిత్రుడనీ, భారత్‌తో త్వరలోనే వాణిజ్య ఒప్పందం చేసుకోబోతున్నట్లు చెప్పినట్లు తెలిపారు. బ్రిటన్‌తో వాణిజ్య ఒప్పందం కుదిరిన వెంటనే, తదుపరి ఒప్పందం భారత్‌తోనే అని ట్రంప్ స్వయంగా పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు.అయితే వాణిజ్యం విషయంలో భారత్‌కు స్పష్టమైన విధానాలు ఉన్నాయని, ఏ దేశంతోనైనా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు తన సర్వాధికారాన్నీ, స్వతంత్రతను కాపాడుకునే విధంగానే సంప్రదింపులు జరుపుతుందని జైస్వాల్ స్పష్టం చేశారు. ఇక ప్రతీ ఏడాది అమెరికా, భారత్ మధ్య వాణిజ్య ఒప్పందాలు జరుగుతూనే ఉంటాయి. భారత్?అమెరికా మధ్య చర్చలు ఎప్పుడూ నిలిచిపోలేదని అగర్వాల్ అభిప్రాయపడ్డారు. ఇరు పక్షాలు నిరంతరం సంప్రదింపుల్లోనే ఉన్నాయని చెప్పారు. గత ఏడాది డిసెంబర్ చివరి వారంలో వాణిజ్య?పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్, అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమిసన్ గ్రీర్‌తో వర్చువల్ సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 10, 11 తేదీల్లో ఉప యూఎస్టీఆర్ రిక్ స్విట్జర్ నేతృత్వంలోని బృందం భారత్ పర్యటన తర్వాత ఈ సమావేశం జరిగింది. జనవరి 12న తన బాధ్యతల స్వీకరణ సందర్భంగా భారత్‌లోని అమెరికా రాయబారి సెర్జియో గోర్, వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడానికి ఇరు దేశాలు చురుకుగా పనిచేస్తున్నాయని చెప్పారు.భారత్, అమెరికా మధ్య సంబంధాలు ఉమ్మడి ప్రయోజనాలకే పరిమితం కావని, అత్యున్నత స్థాయిలో బలమైన అనుబంధం ఉందన్నారు.నిజమైన మిత్రులు విభేదించినా, చివరకు పరిష్కారం కనుగొంటారని గోర్ వ్యాఖ్యానించారు.ట్రంప్ ప్రభుత్వం విధించిన 50 శాతం వరకు ఉన్న భారీ సుంకాలు ద్వైపాక్షిక సంబంధాలపై ఒత్తిడి తెచ్చాయని అధికారులు పేర్కొన్నారు. అదనపు దిగుమతి సుంకాల అంశంతో పాటు, గత ఏడాది మేలో భారత్?పాకిస్తాన్ ఘర్షణ ముగిసిందని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు, వాషింగ్టన్ కొత్త వలస విధానం వంటి అంశాలపై కూడా ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయని తెలిపారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యం సానుకూల వృద్ధి నమోదు చేస్తోందని చెప్పారు.ఈ ఏడాది మాత్రం ఒప్పందంపై సంతకాలు చేసే విషయంలో జాప్యానికి అమెరికా అనుసరిస్తున్న విధానాలే ప్రధాన కారణమని చెప్పొచ్చు.ముఖ్యంగా చమురు కొనుగోలు విషయంలో భారత్ మొదటి నుంచి ఒక స్పష్టమైన వైఖరిని అవలంబిస్తున్నది. ఎన్నో ఏళ్లుగా మనం రష్యా నుంచే చమురు కొనుగోలు చేస్తూ వస్తున్నాం. కానీ రష్యా నుంచి చమురు కొనుగోలు చేయవద్దంటూ ట్రంప్ పదేపదే ఆంక్షలతో భారత్‌ను బెదిరింపులకు గురి చేస్తున్నారు.రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు ఇప్పటికే 50 శాతం సుంకాలు విధించిన ట్రంప్ తాజాగా వారితో వ్యాపారం ఆపకపోతే టారిఫ్‌ను 500 శాతానికి పెంచడానికి సిద్ధమవుతున్నట్లు ప్రత్యక్ష హెచ్చరికలకు దిగడం కూడా భారత్, అమెరికాల మధ్య వాణిజ్య ఒప్పందం జాప్యానికి కారణంగా నిలిచింది. ఇటీవలే వెనిజులాను తమ కబంధ హస్తాల్లోకి తీసుకున్న అమెరికా.. తమ నుంచి మాత్రమే చమురును కొనాలంటూ భారత్ సహా ఇతర దేశాలపై ఒత్తిడి తీసుకురావడం సమంజసం కాదు.పైగా ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని రష్యా ఆపాలనే ఉద్దేశంతోనే ఆ దేశం నుంచి చము రు కొనుగోలు చేస్తున్న దేశాలపై భారీ సుంకాలు విధించేందుకు సిద్ధమవుతున్నట్లు ట్రంప్ తనను తాను సమర్థించుకున్నారు. అంతేకాదు కేవలం సుంకాల విషయంలోనే వారం వ్యవధిలో తాను సంతోషంగా లేనన్న విషయం మోదీకి తెలుసని ఒకసారి, మోదీ నా పట్ల సంతోషంగా లేరంటూ మరోసారి భారత్ పట్ల మాటలు మార్చడం ట్రంప్‌కే చెల్లింది.

# పశ్చిమబెంగాల్ దిశానిర్దేశకుడు జ్యోతిబసు



మార్క్సిస్టు యోధుడు, సీపీఐ(ఎం) ఆవిర్భావ నాయకులు, ప్రజా, కార్మిక పక్షపాతి జ్యోతిబసు. నాడు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి గా జ్యోతిబసు లెఫ్ట్ ఫ్రంట్ పాలన రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చివేసిన విషయం దేశమంతా తెలిసిందే. కరువు రాష్ట్రంగా కునారిల్లిన పశ్చిమబెంగాల్‌ను అన్నపూర్ణగా మార్చింది.అణగారిన వర్గాలకు ఇరవై ఐదు లక్షల ఎకరాలను పంచి (భూ సంస్కరణలు చేపట్టి) దేశంలోనే కాదు, ప్రపంచంలోనే ఆదర్శంగా నిలిచింది. కష్టజీవులకు, కార్మిక వర్గానికి అండదండలిచ్చింది. అంతర్జాతీయ సౌహార్ధతకు దిక్సూచిగా నిలిచింది. అలాగే ఎల్ఐసి పరిరక్షణకు పూర్తి బాసటగా నిలిచింది.దీనివల్ల,బీమా ఉద్యోగుల పోరాటాలు విజయవంతమయ్యాయి. "ఇలాకో విజిలు పేరుతో ఆటోమేషన్ (కంప్యూటరీకరణ)కి వ్యతిరేకంగా ఏఐఐఇఏ, జరిపిన పోరాటంలో జ్యోతిబసు లెఫ్ట్‌ఫ్రంట్ శ్రేణులు నిర్వర్తించిన మహత్తరమైన పాత్రను ఎల్ఐసి ఉద్యోగులు ఎవరూ మర్చిపోలేరు. బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన ఉన్న సందర్భంగా ఎలాగైనా సూపర్ కంప్యూటర్‌ను ఇన్‌స్టాల్ చేయాలనే ప్రభుత్వ, యాజమాన్య ప్రయత్నాలు ఫలించలేదు. 1968 దసరా సెలవుల్లో కంప్యూటర్‌ను ఇలాకో భవనంలో పెట్టాలని ప్రయత్నాలు, ఊహాగానాలు మొదలయ్యాయి. దీంతో పెద్దఎత్తున ఇలాకో విజిల్ కొనసాగింపు జరిగింది. ఇలాకో భవనం దగ్గర కాళీమాత విగ్రహం పెట్టి దసరా పండగ నిర్వహించారు. జ్యోతిబసు, ఇతర కమ్యూనిస్టు యోధులు, ఇతర రాజకీయ నాయకులు, జాతిన్ చక్రవర్తి, జ్యోతిర్మయి బసుతో బాటు అనేక మంది ఈ విజిల్‌లో పాల్గొన్నారు. 24 పరగణా జిల్లాలోని గిరిజనులు(వీరికి గతంలో కరువు సందర్భంగా అంబలి ఇచ్చి ఎఐఐఈఎ యూనిట్లు వారిని ఆదుకున్నాయి)తమ విల్లంబులతో వచ్చి ఈ విజిల్‌లో పాల్గొన్నారు.24 గంటలూ, 365 రోజుల పాటు ఈ ఉద్యమం కొనసాగింది.

ప్రభుత్వ అంచనాలు తలకిందులె యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచింది.అప్పటి హోంమంత్రి జ్యోతిబసు ఇలాకో భవనంలో కంప్యూటర్ పెట్టడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని చెప్పారు. చివరకు ఫోర్ట్ విలియమ్స్‌లో మిలిటరీ రక్షణలో ఉన్న కంప్యూటర్‌ను పశ్చిమబెంగాల్ నుండి వెనక్కు తరలించారు. కంప్యూటరీకరణ వ్యతిరేక ఉద్యమం చరిత్రాత్మక విజయం సాధించింది.ఆటోమేషన్ వ్యతిరేక ఉద్యమంలో భారత కార్మిక వర్గానికి దశను, దిశను నిర్దేశిస్తూ ఏఐఐఇఏ సాగించిన ఈ ఉద్యమంలో జ్యోతిబసు ఆధ్వర్యంలో వామపక్ష పార్టీలు అనేక మంది జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులను, మేధావులు భాగస్వాములయ్యారు. కంప్యూటర్ పరిజ్ఞానం మన దేశంలో ప్రాథమిక దశలో ఉన్న నేపథ్యంలో బీమా ఉద్యోగులు ఈ ఉద్యమాన్ని చేపట్టింది. ఇండియన్ ఆయిల్ కంపెనీలో కంప్యూటరీకరణ విజయవంతంగా చేయగలిగిన ప్రభుత్వం ఎల్ఐసిలో ఓటమి చూడవలసి వచ్చింది. ఒక కంప్యూటర్ వస్తే దాదాపు 24వేల ఉద్యోగాలు ఎలా పోతాయో ఉద్యోగులు అర్థం చేసుకోగలిగారు. వారిని ఈ పోరాటం జాగృతం చేసింది.పశ్చిమ బెంగాల్‌లో రాజకీయ పరిస్థితులు, కార్మికవర్గ రాజకీయాలు ఈ ఉద్యమానికి కొత్త ఊపునిచ్చాయి. నవంబర్, 67 నుండి మార్చి ,69 వరకు (రాష్ట్రపతి పాలన అమలుఉన్న కాలంలో) అక్కడ ప్రజాతంత్ర ఉద్యమం బీమా ఉద్యోగుల పోరాటాలకు రక్షణాకవచంగా ఉంది.1969 ఎన్నికలలో యునైటెడ్ ఫ్రంట్ ఎన్నిక బీమా ఉద్యోగుల పోరాట విజయానికి బాసటగా నిలిచింది. ఆనాడే కంప్యూటర్లు ఎల్ఐసిలో ప్రవేశించి ఉంటే వేలాది మంది ఉద్యోగాలుపోవడమే గాక, సంస్థలో తర్వాత తరాల ఉద్యోగులకే ఉద్యోగ అవకాశాలు ఉండేవి కావు. అందుకే ఈ మహత్తర పోరాటంలో లెఫ్ట్ ఫ్రంట్ ప్రాధాన్యతను, జ్యోతిబసు చిరస్మరణీయమైన పాత్రను ఎల్ఐసి ఉద్యోగులు నిరంతరం జ్ఞాపకం ఉంచుకుంటారు.

1978లో కలకత్తాలో జరిగిన ఏఐఐఇఏ సిల్వర్ జూబ్లి సమావేశాలకు జ్యోతిబసు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బీమా రంగాన్ని ప్రయివేటుపరం చేయడంతో బాటు, ఎల్ఐసి, జిఐసిలలో యాభైశాతం వాటాలు విక్రయించాలన్న మల్హోత్రా కమిటీ (1994) కమిటీ సిఫార్సు లకు వ్యతిరేకంగా ఆనాడు వామ పక్షాలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశాయి. జ్యోతిబసు ఆధ్వర్యంలోని పశ్చిమ బెంగాల్ లెఫ్ట్‌ఫ్రంట్ ప్రభుత్వం, మల్హోత్రా కమిటీ ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం ఆమోదించింది.అలాగే అప్పటి వామపక్ష ప్రభుత్వాలు అధికారంలో ఉన్న కేరళ, త్రిపుర ప్రభుత్వాలు సైతం ఇదే మాదిరిగా తీర్మానాలు ఆమోదించాయి.ప్రభుత్వ బీమారంగ పరిరక్షణ కోసం ఎల్ఐసి ఉద్యోగులు చేసిన ప్రతి పోరాటానికి సంపూర్ణ సహకారం అందించి, జ్యోతిబసు మొత్తం కార్మిక వర్గంతో బాటు, ఎల్ఐసి ఉద్యోగులకు కూడా ప్రీతి పాత్రులయ్యారు. లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వంఅధికారంలో ఉన్నంత కాలం పశ్చిమబెంగాల్‌లో శాంతి, సామరస్యాలు పరిఢవిల్లాయి. 1992లో బాబ్రీ మసీదు కూల్చివేత సందర్భంగా దేశమంతా మత కల్లోలాలు ప్రజ్వరిల్లినా, పశ్చిమ బెంగాల్‌లో ఒక్క అవాంఛనీయ సంఘటన జరగలేదు. మతోన్మాదశక్తుల పీచమనచడంలో జ్యోతిబసు ప్రభుత్వం స్ఫూర్తివంతమైన పాత్ర పోషించింది.నేడు దేశంలో నెలకొన్న మత ఉద్రిక్తత పరిస్థితులు పురోగామి శక్తులను కలవరపెడుతున్నాయి. ఇటువంటి తరుణంలో జ్యోతి బసు లాంటి పాలనాదక్షుల, రాజనీతిజ్ఞుల అవసరాన్ని మొత్తం దేశం గుర్తిస్తోంది ఎల్ఐసి సంస్థపై, ఉద్యోగులపై, కార్మికవర్గంపై నిరంతరం దాడులు జరుగుతున్న ప్రస్తుత నేపథ్యంలో జ్యోతిబసు జీవితం కార్మిక వర్గానికి, ప్రత్యేకించి బీమా ఉద్యోగులకు ప్రేరణ ఇస్తుంది. ఎల్ఐసి సంస్థను,ప్రభుత్వ రంగాన్ని, కార్మిక హక్కులను, దేశ సమ్మిళిత సంస్కృతిని, సెక్యులర్, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడానికి కృషి చేయడమే జ్యోతిబసుకు బీమా ఉద్యోగులిచ్చే నిజమైన నివాళి.

# పెన్షనర్లకు ఏదీ దిక్కు?

ఆశలు ఆవిరయ్యాయి. కలలు కల్లలయ్యాయి. వర్తమానమే కాదు, భవిష్యత్తు కూడా అంధకారమని అర్థమవుతున్నది. బాధ్యతలు రోజురోజుకూ బరువెక్కుతున్నాయి. ఆరోగ్యం అనుక్షణం హెచ్చరిస్తున్నది. జీవితంపై విరక్తి కలుగుతున్న పరిస్థితి నెలకొన్నది. మోసపోయి ఘోష పడుతున్నామన్న ఆవేదన. కనుచూపు మేరలో ఆశాకిరణం కనపడడం లేదు. ఇన్నాళ్ల నిస్వార్థ సేవకు ప్రతిఫలం ఇదేనా అని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు నిలదీస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వంలో చలనం లేదు.

తాము వేసిన ఒక్కొక్క ఓటు తమ జీవితాలను కోలుకోకుండా దెబ్బ తీసింది అన్న ఆవేదన పెన్షనర్లను వేధిస్తున్నది. చేసిన తప్పును సరిదిద్దుకోలేని పరిస్థితి వారిది. ఇంకా ఎంతకాలం ఈ నిరీక్షణ? ఎదురుచూపులు ఎండమావులేనా అనే భయం వెన్నాడుతోంది. అవును 61 ఏండ్ల వయసు తరువాత పదవీ విరమణ చెందిన ఉద్యోగులు వారికి రావాల్సిన బకాయిల గురించి చెందుతున్న ఆందోళన వర్ణనాతీతం. ధర్నాలు చేస్తే ప్రభుత్వం అరెస్టులకు దిగుతున్నది. విజ్ఞాపనలు బుట్ట దాఖలవుతున్నాయి. ప్రాతినిధ్యాలు పని చేయడం లేదు. అసెంబ్లీలో ప్రతిపక్ష పార్టీలు పెన్షనర్ల బకాయిల చెల్లింపు గురించి అడిగినా, చివరకు హెచ్చరించినా ప్రభుత్వం మౌనముద్ర వహిస్తున్నది. నిరసనలకు, నిరాహారదీక్షలకు కనీస స్పందన లేదు. కోర్టు ఉత్తర్వులను కూడా ఖాతరు చేయని పరిస్థితి. అంటే పెన్షనర్ల పట్ల ప్రభుత్వం చాలా చులకన భావంతో ఉన్నట్లు స్పష్టమవుతున్నది. రెండేండ్ల క్రితం పెన్షనర్ల ఓట్లు మాత్రం కాంగ్రెస్ పార్టీకి కావాల్సి వచ్చింది. మళ్లీ ఐదేండ్లకు వారిని ఏదో విధంగా మభ్యపెట్టి వాళ్ల ఓట్లు దండుకోవచ్చునని దూ(దు)రాలోచన. నాడు కాళ్ళకు బలపాలు కట్టుకుని కాంగ్రెస్ కోసం ప్రచారం చేసిన మేధావి వర్గం నేడు ప్రభుత్వంతో చర్చిస్తాం అన్న ప్రకటనలకే పరిమితమైంది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులు సహజంగానే ప్రభుత్వాలకు బాసటగా నిలుస్తారు. ఏ ప్రభుత్వమైనా తమ ఉద్యోగుల బాగోగులు చూసుకోవడంలో రాజీ పడబోదు. 20 ఏండ్ల తర్వాత తెలంగాణలో అధికారం చేజిక్కించుకోవడానికి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ఉద్యోగులకు, పెన్షనర్లకు హామీల వర్షం కురిపించింది. అమలులో ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని, పెండింగ్ డీఏలు వెంటనే ప్రకటిస్తామని, ఆరు నెలల్లో పీఆర్సీ అమలు చేస్తామని, ఆరోగ్య కార్డులు ఇస్తామని, 317 జీవో బాధితులు తదితర అంశాలపై సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని ఇచ్చిన హామీలను ఉద్యోగులు, పెన్షనర్లు అమాయకంగా నమ్మి తమ మద్దతు తెలిపారు. క్రమంగా ప్రభుత్వ వైఖరి బట్టబయలైంది. మోసపోయిన ఉద్యోగులు పెన్షనర్లకు రెండేండ్లకు ఒక్క డీఏ విదిల్చింది. పీఆర్సీ నివేదిక అందుకునే సాహసమే చేయడం లేదు. పాత పెన్షన్ విధానం గూర్చి మాట మాత్రమైనా పలకడం లేదు.ఆరోగ్య కార్డు పథకం రకరకాల కారణాలతో అటకెక్కింది. నెలకు రూ.500 కోట్లు విడుదల చేసి ఉద్యోగుల పెన్షనర్ల ఆర్థిక డిమాండ్లు నెరవేర్చుతామన్న ప్రభుత్వం పది నెలల్లో కేవలం మూడుసార్లు మాత్రమే విడుదల చేసింది. అందులో పెన్షనర్లకు దక్కింది 15% కూడా లేదు. విడుదల చేసిన దానిలో కేవలం మెడికల్ బిల్లులు మాత్రమే ఉన్నాయి. సహనం నశించిన వారు కోర్టు నుండి ఉత్తర్వులు తెచ్చుకున్నా వారికి కూడా పెద్దగా చెల్లింపులు జరగడం లేదు. మరోవైపు బకాయిల చెల్లింపునకు ఆర్థిక శాఖలో మామూళ్ల పర్వానికి తెరలేపారు. మరణించిన వారి అంత్యక్రియలకు చెల్లించే రూ.30 వేలు కూడా విడుదల చేయకపోవడం దారుణం. మొత్తం పెన్షనర్లకు 21 నెలల కాలానికి రూ.13,500 కోట్లు విడుదల చేస్తే వారు రోడ్డెక్కే పరిస్థితి రానే రాదు. కానీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టుగా కూడా లేదు. రాష్ట్రంలో గత రెండేండ్లలో దాదాపు 40 మంది పెన్షనర్లు ఆర్థిక భారం భరించలేక ఆత్మహత్య చేసుకుంటే వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఈ రకమైన పరిస్థితి ఉమ్మడి రాష్ట్రంలో కాని, పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కాని ఏర్పడలేదు. ప్రభుత్వానికి ఆర్థిక నియంత్రణ లోపించడమే ఇందుకు ప్రధాన కారణం. ప్రాధాన్యతలు పక్కదారి పట్టడంతో ప్రభుత్వం జవాబు చెప్పలేని పరిస్థితిలో ఉన్నది. నాటి ఓడ మల్లయ్యలు నేడు బోడి మల్లయ్యలయ్యారు.'ఆర్థిక స్థితి బాగాలేదు, అప్పు పుట్టడం లేదు, నన్ను కోసుకు తిన్నా పైసా రాదు, ఒకటవ తేదీనే జీతాలు ఇస్తున్నాం సంతోషించండి' అంటూ పలికిన ముఖ్యమంత్రి అందాల పోటీలకు, గ్లోబల్ సమ్మిట్ పేరుతోనూ మనవడి సరదా కోసం ఫుట్‌బాల్ మ్యాచ్ ఏర్పాటు చేయడం లాంటి కార్యక్రమాలకు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం ఏ రకమైన ఆర్థిక స్థితిని తెలియజేస్తుంది? ఇందులో ప్రజలకైనా, రాష్ట్రానికైనా ఏం ఒరిగింది? ప్రభుత్వమే అప్రతిష్టపాలైంది. అయినా ఇంకా ఉద్యోగులను, పెన్షనర్లను సర్దుకుపొమ్మని సలహా ఇవ్వడం ఆశ్చర్యకరం. ప్రజాసేవ చేస్తున్నామని చెప్పుకుంటున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ జీతభత్యాలను ఒక నెల త్యాగం చేస్తే వారికి ఉద్యోగ వర్గాల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల ఈతి బాధలు తెలుస్తాయి. కానీ ఉద్యోగులు సౌమ్యులు. ఇలాంటి డిమాండ్ ఏనాడూ చేయడం లేదు. తమ ఆరోగ్యం కోసం ఖర్చు చేసిన మెడికల్ బిల్లులు, తాము దాచుకున్న జీపీఎఫ్, జీఎల్ఐసీ సొమ్ము వెంటనే చెల్లించాలని కోరుతున్నారు. పదవీ విరమణ పొందిన వారి హక్కు అయన గ్రాట్యుటీ, కమ్యుటేషన్ బకాయిలను విడుదల చేయమని ప్రభుత్వాన్ని అడుగుతున్నారు. ప్రతిరోజు జిల్లాలలో పెన్షనర్లు ఆందోళన చేస్తున్నా, కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పిస్తున్నా ప్రభుత్వం చెవులు, కళ్లు మూసుకుంది. ఐదు డీఏలు పెండింగ్ ఉన్న రాష్ట్రంగా దేశంలో రికార్డు సృష్టించింది తెలంగాణ. ఇంత బాధ్యతారహితమైన ప్రభుత్వాన్ని మొదటిసారిగా ప్రజలు 'మార్పు' పేరున తెచ్చుకున్నందుకు శిక్షను అనుభవించాల్సి వస్తున్నది. 'ప్రజలకు ఇచ్చే ఏ సంక్షేమ పథకాన్ని అయినా నిలిపివేసి ఉద్యోగుల, పెన్షనర్ల బకాయిలు చెల్లించాలి' అంటూ స్వయంగా ముఖ్యమంత్రి ప్రజలను వారికి వ్యతిరేకంగా రెచ్చగొట్టినట్లుగా మాట్లాడడం రాజనీతి కాదు. ప్రజలు విజ్ఞులు కాబట్టే ఆయన వ్యాఖ్యలకు అనుకూల స్పందన రాలేదు. ఎందుకంటే ఉద్యోగ పెన్షనర్లు ప్రజల్లో భాగమే. అందరూ నేటి ప్రభుత్వ బాధితులే. ఓపిక నశించిన పెన్షనర్లు రోడ్డెక్కడం లేదా బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. సంక్షేమం తమ మొదటి ప్రాధాన్యతగా చెప్పుకునే నేటి పాలకులు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంక్షేమం నిర్లక్ష్యం చేయడాన్ని సదరు వర్గాలు జీర్ణించుకోలేకపోతున్నాయి. జాతీయ మానవ హక్కుల కమిషన్ కూడా రాష్ట్ర చీఫ్ సెక్రటరీకి ఎనిమిది వారాల గడువిస్తూ పెన్షనర్ల సమస్యలను తీర్చాలని ఆదేశించింది. ఏమి అద్భుతాలు జరుగుతాయో వేచి చూద్దాం.మాటల్లోనూ, చేతల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వ డొల్లతనం బహిర్గతమైంది. ఇక ఇందుకు విరుగుడుగా ఉద్యోగుల పదవీ విరమణ వయసును పెంచే దిశగా ఆలోచిస్తున్నట్లు, రహస్యంగా జీవో విడుదలకు ప్రయత్నాలు చేస్తున్నట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయి. పదవీ విరమణ వయసును పెంచితే భవిష్యత్తులో బకాయిలు మరింత పేరుకుపోయి ప్రభుత్వం చేతులెత్తేసే పరిస్థితి ఏర్పడవచ్చు. కానీ ఆర్థిక పరిస్థితి మెరుగుపడే అవకాశం మాత్రం కనుచూపుమేరలో లేదు. మరి అదే నిజమైతే నాడు ఉద్యోగులకు ఇచ్చిన హామీలు తప్పు, అబద్ధం అని ప్రజల సాక్షిగా ఒప్పుకున్నట్లే. అదేవిధంగా పదవీ విరమణ వయస్సు పెంపు విషయంలో నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లినట్లే అవుతుంది. వారి జీవితాలతో ఆడుకున్నట్లే అవుతుంది. నోటిఫికేషన్లు ఇచ్చి వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఎన్ని నియామకాలు చేపట్టిందో మనకు తెలుసు. గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లకు తతంగం పూర్తయిన తర్వాత కేవలం నియామక పత్రాలను అట్టహాసంగా ఇచ్చి తామే చేసినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటు. రెండేండ్లు గడిచినా నేటి వరకు నోటిఫికేషన్లు ఇచ్చింది లేదు, పోస్టులు నింపింది లేదు! ఇప్పుడు నిరుద్యోగులను కూడా దగా చేసే ప్రయత్నం చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లతో ఈ విధంగా ఆడుకుంటుంటే కేంద్ర ప్రభుత్వం కూడా తానేమీ తక్కువ తినలేదు అన్నట్లు ప్రవర్తిస్తున్నది. వారి నెత్తిన పిడుగు పడవేయడానికి సిద్ధంగా ఉన్నది. వ్యాలిడేషన్ చట్టం పేరుతో 1982 జస్టిస్ నకారా తీర్పునకు వ్యతిరేకంగా గత పెన్షన్ చట్టాలన్నింటినీ రద్దు చేస్తూ పెన్షనర్లకు భవిష్యత్తులో పెంచబోయే డీఏ కాని, పీఆర్సీలు కాని వర్తించబోవు అనే బాంబు పేల్చింది. అంటే పెన్షనర్ల జీవితంలో ఇకపై మార్పు ఉండబోదు. వారి జీవితకాలం అదే పెన్షన్ తీసుకుంటారు. దీనికి వ్యతిరేకంగా కొత్త ఢిల్లీలో జాతీయస్థాయిలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాలు నిరసన తలపెట్టాయి.

ధర్మఘంట

# నేటితో శబరిమల ఆలయం మూసివేత



**తిరువనంతపురం:** కేరళలోని శబరిమలలో సోమవారంతో ఆలయంలోకి దర్శనాలు ముగుస్తున్నాయి. మకరవిళక్కు ఉత్సవం ముగింపు దశకు చేరడంతో రేపు రాత్రి 10 గంటల తర్వాత భక్తులను ఆలయంలోకి అనుమతించరు. రాత్రి సారం కుతికి ఊరేగింపు ఉంటుంది. ఈ సంవత్సరం మకరవిళక్కు యాత్ర సాయంత్రం పూజ తర్వాత గురుతితో ముగుస్తుంది. శబరిమల శ్రీ ధర్మశాస్తా సన్నిధానం సోమవారం వరకు భక్తుల దర్శనం కోసం తెరిచి ఉంటుంది. రాత్రి 10 గంటలకు జరగనున్న అథాళ పూజ వరకు యాత్రికులకు ప్రార్థనలు చేయడానికి అనుమతి ఉంటుంది. సాయంత్రం 6 గంటలలోపు పంబ చేరుకున్న యాత్రికులను దర్శనం కోసం సన్నిధానం వద్దకు వెళ్లడానికి అనుమతిస్తామని పోలీసులు తెలిపారు. ఆలయాన్ని పవిత్ర ఆభరణాలతో (తిరువాభరణం) అలంకరించిన తర్వాత ప్రత్యేక దర్శనం నిన్న పూర్తయింది. పందలం కుటుంబ ప్రతినిధి పునర్థం నల్ నారాయణన్ వర్మ హాజరైన ఉచ్ఛ పూజ సందర్భంగా తిరువాభరణాన్ని అలంకరించారు. సాయంత్రం దీపారాధన కూడా తిరువాభరణంతో జరిగింది. ఈ పుణ్యకాలం నాటి నెయ్యాభిషేక ఆచారం ఈరోజుతో ముగుస్తుంది. నెయ్యభిషేకం ఉదయం 10 గంటల వరకు మాత్రమే జరుగుతుంది. ఆ తర్వాత, పండళం కుటుంబ ప్రతినిధి సమక్షంలో జరిగే కలభాభిషేకానికి సన్నాహకంగా గర్భగుడి మరియు ఆలయ ప్రాంగణాన్ని కడిగి శుభ్రం చేస్తారు. తంత్రి కందరారు మహేష్ మోహనరు నేతృత్వంలో కలభ పూజ, తరువాత కలభాభిషేకం జరుగుతుంది. నిన్న సాయంత్రం దీపారాధన తర్వాత , పవిత్ర పడి పూజ జరిగింది. పర్వతారోహణ పూర్తి చేసిన యాత్రికులు సాయంత్రం 5 గంటల నుండి దిగువ ఆలయ ప్రాంగణంలో ఈ ఆచారాన్ని చూడటానికి వేచి ఉన్నారు. సాయంత్రం 6.30 గంటలకు ప్రాంగణం పూర్తిగా రద్దీగా మారింది. పడి పూజ తర్వాత పవిత్ర పద్దెనిమిది మెట్లను ఎక్కడానికి భారీ రద్దీ ఏర్పడింది. వర్చువల్ క్యూ సిస్టమ్ ద్వారా 30,000 మంది యాత్రికులకు మరియు స్పాట్ బుకింగ్ ద్వారా 5,000 మంది యాత్రికులకు దర్శన అనుమతి మంజూరు చేయబడింది. అయితే , దర్శనం కోసం ఆలయానికి భక్తులు గణనీయంగా పెద్ద సంఖ్యలో రావడంతో రద్దీ పెరిగింది.

రికార్డు ఆదాయం..

ఇక, ఈ ఏడాది శబరిమలకు రికార్డు సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. ఇప్పటి వరకు దాదాపు 52 లక్షల మంది అయ్యప్ప భక్తులు స్వామి వారిని దర్శించుకున్నట్టు తెలిసింది. అలాగే, 2026లో శబరిమల యాత్ర చరిత్రలోనే అత్యధికంగా రూ.435 కోట్లు ఆదాయం వచ్చింది. గతేడాది కంటే ఈ సంవత్సరం ఆలయం ఆదాయం దాదాపు 70-80 కోట్ల వరకు పెరిగినట్టు సమాచారం. ఇదిలా ఉండగా.. మకర సంక్రాంతి సందర్భంగా జ్యోతి దర్శనం కోసం భారీగా భక్తులు తరలి వచ్చిన విషయం తెలిసిందే. జ్యోతి దర్శనంతో వేలాది మంది భక్తులు పులకించిపోయారు. హరిహర సుతుడైన స్వామి అయ్యప్పను స్మరిస్తూ స్వామియే శరణం అయ్యప్ప అన్న శరణుఘోషలతో శబరిగిరులు ప్రతిధ్వనించాయి. కాంతమాల కొండలపై దేవతలు, రుషులు కలిసి భగవంతునికి హారతి ఇస్తారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అంతకుముందు పందాళం నుంచి తీసుకువచ్చిన తిరువాభరణాలను ప్రధాన అర్చకులు స్వామివారికి అలంకరించారు. అనంతరం మూలమూర్తికి హారతి నిచ్చారు. ఆ వెంటనే క్షణాల్లో చీకట్లను తొలగిస్తూ పొన్నాంబలంమేడు పర్వత శిఖరాల్లో జ్యోతి దర్శనమైంది.

# 15ఏళ్ల టీఎంసీ 'మహా జంగిల్‌రాజ్'ను మార్చాలని ప్రజలు అనుకుంటున్నారు



బంగాల్‌లోని 15ఏళ్ల మహా జంగిల్‌రాజ్ పాలనకు ముగింపు పలకాలని రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరు అనుకుంటున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. టీఎంసీ పాలనతో ప్రజలు విసిగిపోయి అధికారం నుంచి తొలగించాలని నిర్ణయించుకున్నారని చెప్పారు. బంగాల్‌లోని సింగూర్‌లో పర్యటించిన ప్రధాని మోదీ, అధికార టీఎంసీపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బంగాల్‌తో పాటు దేశ అభివృద్ధికి వందేమాతరంను మంత్రంగా తీసుకోవాలని ఆయన చెప్పారు. "బంగాల్‌లోని ప్రతీ ఒక్కరూ 15 ఏళ్ల టీఎంసీ మహాజంగిల్ రాజ్ పాలనకు చెరమగీతం పాడాలని అనుకుంటున్నారు. టీఎంసీ పాలనతో ప్రజలు విసిగిపోయి అధికారం నుంచి తొలగించాలని నిర్ణయించుకున్నారు. బిహార్‌లోని జంగిల్‌రాజ్‌కు ముగింపు పలికినట్లుగా, బంగాల్‌లో వీడ్కోలు పలికేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. బంగాలీ భాష, సాహిత్యం చాలా గొప్పది. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చాక బంగాలీకి శాస్త్రీయ భాష హోదా దక్కింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రయత్నాలతోనే దుర్గా పూజకు యూనెస్కో సాంస్కృతిక వారసత్వ జాబితాలో స్థానం దక్కింది. దిల్లీలోని సోనియాగాంధీ ప్రభుత్వంలో ఉన్న ఇక్కడ టీఎంసీ నేతలు అప్పుడు ఎందుకు ఇవన్నీ చేయలేదు?" వికసిత భారత్ లక్ష్య సాధనకు వికసిత ఈశాన్య భారతం కూడా ముఖ్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. "అభివృద్ధి చెందిన భారత దేశ నిర్మాణం కోసం అభివృద్ధి చెందిన ఈశాన్య భారతం అనే లక్ష్యాన్ని అందుకునేందుకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. ఇందులో భాగంగానే బంగాల్ అంతటా వందల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు పునాది వేసే అవకాశం నాకు లభించింది. శనివారం దేశంలోనే తొలి వందే భారత్ స్లీపర్ రైలును బంగాల్ నుంచి ప్రారంభించాం. బంగాల్‌కు దాదాపు అర డజను కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు కూడా లభించాయి. ఆదివారం మరో మూడు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రారంభించాం. ఈ రైళ్లలో ఒకటి నా పార్లమెంటరీ నియోజకవర్గమైన కాశీ, బంగాల్ మధ్య అనుసంధానాన్ని మరింత బలోపేతం చేస్తుంది." అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

"టీఎంసీ ప్రభుత్వం బంగాల్‌తో పాటు దేశ భద్రతతో చెలగాటం ఆడుతోంది. కాబట్టి ముఖ్యంగా ఇక్కడి యువత చాలా అప్రమత్తంగా ఉండాలి. టీఎంసీ ఇక్కడ చొరబాటుదారులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తోంది. చొరబాటుదారులను రక్షించడానికి అది నిరసనలు చేపడుతోంది. గత 11 సంవత్సరాలుగా బంగాల్ సరిహద్దులో కంచె వేయాలని కేంద్రం కోరుతోంది. అందుకు భూమి అవసరమని టీఎంసీ ప్రభుత్వానికి కేంద్రం పదే పదే లేఖలు రాస్తోంది. కానీ టీఎంసీ పట్టించుకోవడం లేదు. బంగాల్ ప్రజలకు సేవ చేయాలని నేను అనుకుంటున్నాను. కానీ కేంద్ర పథకాలను ప్రజలకు అందకుండా టీఎంసీ ప్రభుత్వం అడ్డుకుంటుంది. బంగాల్ ప్రజల ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న టీఎంసీ ప్రభుత్వాన్ని శిక్షించకూడదా? వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బంగాల్ ప్రజలు కిరాతక టీఎంసీని తప్పకుండా శిక్షిస్తారు. బంగాల్ అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజిన్ ప్రభుత్వ అవసరం. జాతీయ భద్రతతో టీఎంసీ ఆటలు ఆడుతోంది. వారి ఓట్ బ్యాంక్ అయిన అక్రమ చొరబాటుదారులను కాపాడేందుకు ప్రయత్నిస్తోంది. నకిలీ పత్రాలతో బంగాల్‌లో నివసిస్తున్న అక్రమదారులను గుర్తించి వారి దేశాలకు తిరిగి పంపాలి."

అసోం తర్వాత బంగాల్‌లోని హుగ్లీలో ప్రధాని పర్యటించారు. బాలాగఢ్ వద్ద ఇన్‌ల్యాండ్ వాటర్ ట్రాన్స్‌పోర్ట్ టెర్మినల్, రోడ్ ఓవర్ బ్రిడ్జి, ఎక్స్‌టెండెడ్ పోర్ట్ గేట్ సిస్టమ్ వంటి 830 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు కింద బాలాగఢ్‌ను ఏడాదికి 2.7 మిలియన్ టన్నుల సామర్థ్యం కలిగిన ఆధునిక కార్గో హ్యాండ్లింగ్ టెర్మినల్‌గా అభివృద్ధి చేస్తున్నారు. రద్దీగా ఉండే పట్టణ కారిడార్ల నుంచి నౌకలను మళ్లించడం ద్వారా కార్గో తరలింపు సామర్థ్యాన్ని భారీగా పెంచనున్నారు. వీటితో పాటు కోల్‌కతాను దిల్లీ, వారణాసి, చెన్నైలకు అనుసంధానించే మూడు అమృత్ భారత్ రైళ్లను మోదీ జెండా ఊపి ప్రారంభించారు. జయరాంబటి-బరోగోపీనాథ్‌పూర్-మయ్నాపూర్ రైలు లైనుతో పాటు ఆ మార్గంలో ఓ రైలును ప్రారంభించారు.

# ట్రంప్ మమ్మల్ని ఫూల్స్‌ని చేశాడు



ఇరాన్‌లో జరిగిన ప్రభుత్వ వ్యతిరేక నిరసనల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తమను నమ్మించి మోసం చేశాడని, ద్రోహానికి పాల్పడ్డాడని అక్కడి ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్రంప్ ఇచ్చిన హామీలను నమ్మి తాము రోడ్లపైకి వస్తే, ఆయన తమను ఫూల్స్ ని చేశాడని, మాట మార్చి తమను నట్టేట ముంచాడని ఆవేదన చెందుతున్నారు. ఇరాన్‌లో ఆర్థిక సమస్యలపై మొదలైన ఆందోళనలు ప్రభుత్వ మార్పు డిమాండ్‌తో ఉద్ధృతంగా మారినప్పుడు, ట్రంప్ సోషల్ మీడియా వేదికగా నిరసనకారులకు మద్దతు ప్రకటించారు. "త్వరలోనే సహాయం అందుతుంది" అని, శాంతియుత నిరసనకారులపై హింసకు పాల్పడితే అమెరికా చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. దీంతో అమెరికా సైనిక చర్య తీసుకుంటుందనే ఆశతో చాలామంది నిరసనల్లో పాల్గొన్నారు. అయితే, ఇరాన్ ప్రభుత్వం ఈ నిరసనలను ఉక్కుపాదంతో అణచివేసింది. స్నైపర్ ఫైరింగ్, మెషీన్ గన్లతో జరిపిన దాడుల్లో వేలాది మంది ప్రాణాలు కోల్పోయారని (దాదాపు 15,000 మంది మరణించారని అంచనా) నివేదికలు వచ్చాయి. అయితే, ట్రంప్ తన వైఖరిని మార్చుకుని, ఇరాన్ ప్రభుత్వం హత్యలు ఆపేస్తామని హామీ ఇచ్చిందని, సైనిక చర్య ఉండదని ప్రకటించారు. ఈ పరిణామంతో నిరసనకారులు తీవ్ర నిరాశకు లోనయ్యారు. ట్రంప్ చర్యలపై ౨×వీజు పత్రికతో పలువురు ఇరానియన్లు తమ ఆవేదనను పంచుకున్నారు. "ఈ 15,000 మరణాలకు ట్రంపే బాధ్యుడు. ఆయన పోస్టులు చూసే చాలామంది రోడ్లపైకి వచ్చారు" అని టెహ్రాన్‌కు చెందిన ఓ వ్యాపారవేత్త అన్నారు. "ట్రంప్ మమ్మల్ని యుద్ధంలో బలిపశువులుగా వాడుకున్నారు. మా కాళ్ల కింద నుంచి నేల లాగేశారు" అని మరికొందరు ఆరోపించారు. వాస్తవానికి, దేశంలో కరెన్సీ విలువ పడిపోవడం, ధరల పెరుగుదల వంటి ఆర్థిక సమస్యలతో ఈ నిరసనలు మొదలయ్యాయి. అయితే, ఇవి క్రమంగా ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలుగా మారాయి. ఇరాన్ అధికారులు మాత్రం ఈ నిరసనలను అమెరికా కుట్రగా అభివర్ణిస్తున్నారు. ట్రంప్ తీరుతో ఇరాన్ ప్రజల్లో ఆయనపై తీవ్ర అపనమ్మకం నెలకొంది.

## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు



టాయిలెట్‌లో దొరికిన ఒక చిన్న టిష్యూ పేపర్ ముక్క కలకలం సృష్టించింది. ఆకాశ మార్గంలో ఉన్న విమానాన్ని అర్ధాంతరంగా కిందకు దించేలా చేసింది. ఆదివారం ఉదయం దిల్లీ నుంచి బాగ్‌డోగ్రాకు వెళ్తున్న ఇండిగో విమానంలో ఈ హైడ్రామా జరిగింది. విమానం గాల్లో ఉండగా, వాష్‌రూమ్‌లోని ఓ టిష్యూ పేపర్‌పై 'విమానంలో బాంబు ఉంది' అని రాసి ఉండటాన్ని సిబ్బంది గుర్తించారు. దీంతో అప్రమత్తమైన పైలెట్లు, సిబ్బంది క్షణం కూడా ఆలస్యం చేయకుండా పైలట్లు విమానాన్ని ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లఖ్‌నవూకు మళ్లించి అత్యవసరంగా ల్యాండ్ చేశారు. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విమానం గాల్లో ఉండగా సిబ్బందిలో ఒకరు టాయిలెట్‌కు వెళ్లారు. అక్కడ ఒక టిష్యూ పేపర్‌పై పెన్నుతో రాసిన రాతలు కనిపించాయి. 'విమానంలో బాంబు ఉంది' అని ఇంగ్లీష్‌లో రాసి ఉంది. అది చూడగానే సిబ్బంది గుండెలు అదిరిపోయాయి. వెంటనే ఈ విషయాన్ని పైలట్ల దృష్టికి తీసుకెళ్లారు. విమానంలో మొత్తం 237 మంది ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని భావించి 'ఎమర్జెన్సీ ప్రోటోకాల్'ను అమలు చేశారు.

**లఖ్‌నవూలో హైటెన్షన్**

ఉదయం 8:46 గంటలకు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్(ఏటీసీ)కు ఇండిగో పైలట్ల నుంచి అత్యవసర సందేశం వెళ్లింది. విమానంలో బాంబు ఉందన్న సమాచారంతో అధికారులు అప్రమత్తమయ్యారు. దగ్గర్లోని లఖ్‌నవూ విమానాశ్రయంలో ల్యాండింగ్‌కు అనుమతి కోరారు. అధికారులు వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఉదయం 9:17 గంటలకు లఖ్‌నవూలోని చౌదరి చరణ్ సింగ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానం (6జు 6650) సురక్షితంగా దిగింది. ల్యాండ్ అవ్వగానే విమానాన్ని ప్రధాన రన్-వే నుంచి దూరంగా ఉన్న 'ఐసోలేషన్ బే'కి తరలించారు.

**చుట్టుముట్టిన బలగాలు**

విమానం ఆగీ ఆగుతూనే భద్రతా బలగాలు దానిని చుట్టుముట్టేశాయి. సీఐఎస్ఎఫ్ బలగాలు, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ రంగంలోకి దిగాయి. అంబులెన్సులు, ఫైర్ ఇంజిన్లను సిద్ధంగా ఉంచారు. ప్రయాణికులందరినీ అత్యవసరంగా కిందకు దించారు. వారి లగేజీని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. విమానంలోని ప్రతి మూలను బాంబ్ స్క్వాడ్ జల్లెడ పట్టింది. విమానంలో ప్రయాణిస్తున్న వారి వివరాలను అధికారులు వెల్లడించారు. మొత్తం 237 మంది విమానంలో ఉన్నారు. ఇందులో 222 మంది పెద్దవారు ఉన్నారు. 8 మంది చిన్నారులు ఉన్నారు. వీరితో పాటు ఇద్దరు పైలట్లు, ఐదుగురు క్యాబిన్ సిబ్బంది ఉన్నారు. క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత విమానంలో ఎలాంటి పేలుడు పదార్థాలు లేవని తేలడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.


**పోలీసులు ఏమన్నారంటే?**

ఈ ఘటనపై కృష్ణానగర్ ఏసీపీ రజనీశ్ వర్మ వివరాలు వెల్లడించారు. "బాంబు బెదిరింపు సమాచారం కేవలం ఒక టిష్యూ పేపర్ ద్వారా వచ్చింది. చేతి రాతతో రాసిన ఆ నోట్ టాయిలెట్‌లో దొరికింది. వెంటనే పైలట్ డీజీసీఏను, ఏటీసీని సంప్రదించారు. ప్రస్తుతం విమానంలో ఎలాంటి అనుమానాస్పద వస్తువులు దొరకలేదు. ఎవరో కావాలనే ఇలా రాసి ఉంటారని అనుమానిస్తున్నాం. దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది" అని ఆయన స్పష్టం చేశారు.

**ఇండిగో ప్రకటన**

ఈ ఘటనపై ఇండిగో సంస్థ కూడా అధికారిక ప్రకటన విడుదల చేసింది. "ప్రయాణికుల భద్రతే మాకు ముఖ్యం. భద్రతా ముప్పు ఉందని తెలియగానే నిబంధనల ప్రకారం విమానాన్ని లఖ్‌నవూకు మళ్లించాం. ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా రిఫ్రెష్‌మెంట్స్ (అల్పాహారం) అందిస్తున్నాం. వారికి వేరే ఏర్పాట్లు చేస్తున్నాం. దర్యాప్తు సంస్థలకు పూర్తిగా సహకరిస్తున్నాం" అని ఇండిగో పేర్కొంది.

## ముంబై పోలీసుల కోసం 45 వేల ఇండ్ల నిర్మాణం.. మహారాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం



మహారాష్ట్ర ప్రభుత్వం ముంబై పోలీసుల సంక్షేమం కోసం కీలక నిర్ణయం తీసుకుంది. ముంబై పోలీసుల కోసం ఇండ్లను భారీ స్థాయిలో నిర్మాణం, అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఏకంగా ముంబై పోలీసుల కోసం 45,000 ఇండ్ల నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది. ఇందుకోసం రూ.20,000 కోట్లు అవసరమవుతాయని ప్రభుత్వం అంచనా వేసింది. దీనిలో భాగంగా ఇప్పటికే ఉన్న పోలీసు కాలనీల అభివృద్ధితోపాటు, కొత్త ఇండ్ల నిర్మాణాన్ని భారీగా చేపడతారు. మొత్తం 45 వేల ప్రభుత్వ క్వార్టర్లను ప్రభుత్వం నిర్మిస్తుంది. దీనికి సంబంధించి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో ఆమోదం లభించింది. ఇందుకోసం ప్రభుత్వం 30 శాతం నిధులు కేటాయిస్తుంది. మిగతా 70 శాతం వివిధ సంస్థల నుంచి రుణం తీసుకుంటారు. దీనికి ప్రభుత్వం ష్యూరిటీ ఇస్తుంది. మహారాష్ట్ర స్టేట్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎంఎస్ఐడీసీ) ఈ ప్రాజెక్టు చేపడుతుంది. ఈ ప్రాజెక్టు సాంకేతికతను పరిశీలించడానికి రూ.100 కోట్లు కేటాయిస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. ముంబైలో పెరుగుతున్న జనాభా, ఇతర అవసరాల నేపథ్యంలో కొత్త తరహా, ఆధునిక ఇండ్ల నిర్మాణం అవసరమని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా పోలీసులకు క్వార్టర్లు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించింది. మొత్తం ఐదు కోట్ల చదరపు అడుగుల స్థలంలో ఈ ప్రాజెక్టును చేపడతారు. ముంబైలో 51,308 మంది పోలీసులున్నారు. అయితే, వీరిలో 22,904 సర్వీస్ హౌజులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మరో 3,777 క్వార్టర్లు నివాసానికి పనికిరావని తేల్చారు.

## 150 మందికి పైగా పిల్లలను రక్షించిన మహిళా పోలీస్ అధికారిణి.. రైల్వే అత్యున్నత పురస్కారం

న్యూఢిల్లీ: రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్)కు చెందిన అధికారిణి 150 మందికిపైగా పిల్లలను రక్షించారు. ఈ నేపథ్యంలో ఆమె సేవలను రైల్వే మంత్రిత్వ శాఖ గుర్తించింది. రైల్వే అత్యున్నత పురస్కారంతో సత్కరించింది. (ఔశీఝఱ జశీజూ ఎశీఅశీబతీవఎ) ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ చందనా సిన్హాకు భారత రైల్వే అత్యున్నత సేవా గౌరవమైన అతి విశిష్ట రైల్ సేవా పురస్కారాన్ని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ అందజేశారు. కాగా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన చందనా సిన్హా దూరదర్శన్‌లో ప్రసారమైన 'ఉడాన్' సీరియల్ ద్వారా స్ఫూర్తి పొందారు. 2010లో ఆర్పీఎఫ్‌లో చేరారు. 2024 నుంచి భారత రైల్వే ఆపరేషన్ 'నాన్హే ఫరిష్టే' (ఆపరేషన్ లిటిల్ ఏంజిల్స్)లో ఆమె భాగమయ్యారు. రైళ్లు, రైల్వే స్టేషన్ ప్రాంతాల్లో తప్పిపోయిన, మానవ అక్రమ రవాణాకు సంబంధించిన 152 మంది పిల్లలను ఆమె రక్షించారు. మరోవైపు బచ్‌పన్ బచావో సమితితో కలిసి మరో 41 మంది పిల్లలను బాల కార్మికుల నుంచి చందనా సిన్హా విముక్తి కల్పించారు. అక్రమ రవాణా పిల్లలను పునరావాసం కోసం బాలల సంక్షేమ కమిటీకి అప్పగించారు. చందనా సిన్హా ధైర్యం, 'నాన్హే ఫరిష్టే'పై అంకితభావం, పిల్లల భద్రత పట్ల నిరంతర నిబద్ధతను రైల్వే గుర్తించింది. రైల్వేల అత్యున్నత సేవా పురస్కారంతో ఆమెను సత్కరించింది.

# బ్రిటీషర్ల కంటే ఎక్కువ ప్రమాదం భాజపాతోనే..

-మొదటిపేజీ తరువాయి

వదులుతామే తప్ప ఎర్రజెండాను మాత్రం వదలం అనడానికి ఖమ్మం శతాబ్ది ఉత్సవాలే నిదర్శనం. కమ్యూనిస్టులను ఆదర్శంగా తీసుకుని పాశవికంగా ప్రవర్తిస్తున్న కొన్ని ప్రభుత్వాలను పడగొట్టాం‘ అని సీఎం రేవంత్ అన్నారు. ‘కమ్యూనిస్టులు పేదల కోసం ప్రభుత్వాలపైనే యుద్ధాలు చేశారు. దున్నేవానిదే భూమి అనే నినాదంతో భూస్వాముల నుంచి భూములను పేదలకు పంచడం జరిగింది. దొరల గడీల దగ్గర బానిసలుగా బతుకుతున్న కూలీల కోసం పోరాటం చేసిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ. అలానే రైతు కూలీల కోసం చట్టాలను అమలుచేసి, వారు ఉద్యమాలు చేస్తే వారికి కావాల్సిన చట్టాలను చేసింది కూడా కాంగ్రెస్ పార్టీయే. నాలుగు వేల మంది నేలకొరిగితేనే ఆ విముక్తి రైతాంగ చట్టాలకు కళ్లు తెరిపించింది. రజాకార్ల నుంచి ప్రజలకు విముక్తి కల్పించింది కమ్యూనిస్టు పార్టీనే‘ అని సీఎం తెలిపారు. ‘ఆనాడు బ్రిటిష్ వాళ్లతో ఎంత ప్రమాదమో.. ఇప్పుడు బీజేపీతోనూ అంతే ప్రమాదముంది. నాడు జాతీయ ఉపాధి హామీ చట్టానికి కాంగ్రెస్ తీసుకొస్తే ఇప్పుడు ఆ పథకాన్ని రద్దుచేసి గ్రామాల్లో వలసలకు బీజేపీ కారణమైంది. బీజేపీ అంటే బ్రిటిష్ పాలనా పార్టీ. అది విభజించి పాలిస్తుంది. పోరాటాల ఫలితంగా వచ్చిన ఉపాధి హామీ పథకానికి మోదీ ప్రభుత్వం తూట్లు పొడిచి నిర్వీర్యం చేయాలని చూస్తోంది. అదానీ, అంబానీలకు కూలీలు దొరకటం లేదు. గత ఎన్నికల్లో బీజేపీ 400 సీట్లు అడిగింది. రాజ్యాంగాన్ని మారుస్తారని రాహుల్ గాంధీ ప్రచారం




చేయడంతో 290 సీట్లకు పరిమితమైంది‘ అని గుర్తు చేశారు ముఖ్యమంత్రి. ‘నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారానే ప్రత్యేక రాష్ట్రం వచ్చింది. నిజాం రజాకార్లను తరిమిన చరిత్ర ఈ ప్రాంతానికి ఉంది. పుచ్చలపల్లి సుందరయ్య, చండ్రా రాజేశ్వరరావు, నల్లమల్ల గిరిప్రసాద్ పోరాటం చేశారు. పేదల వ్యతిరేక పార్టీ బీజేపీ. ఓటు తొలగిస్తే సంక్షేమ పథకాలు పోతాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. కాంగ్రెస్, కమ్యూనిస్టు ఏకమవ్వాలి. ఎర్రజెండా సోదరులు పిలవగానే వచ్చాను. మీరు పోరాడే వాటికి చట్టం చేస్తాం. ఇక్కడ నరేంద్ర మోదీ, అమిత్ షా ఇద్దరూ కలిసివచ్చిన రెండు సర్పంచ్ స్థానాలను గెలిపించలేరు.‘ అంటూ సీఎం ఫైర్ అయ్యారు.

# తొందరలోనే రేవంత్ అధికార కోట కూలుతుంది

**హైదరాబాద్:** తెలంగాణలో చంద్రబాబుకు పట్టిన గతే రేవంత్‌కూ పడుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై డీజీపీ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. దమ్ముంటే బీఆర్ఎస్ దిమ్మెలు కూలగొట్టండి. మేమేంటో చూపిస్తామంటూ జగదీష్‌రెడ్డి సవాల్ విసిరారు. రోత రాతల పత్రికపై చర్యలు తీసుకోవాలని ఐఏఎస్‌ల సంఘం కోరాలి. త్వరలోనే పోలీసుల కూడా ప్రభుత్వంపై తిరగబడే రోజు వస్తుందంటూ జగదీష్‌రెడ్డి వ్యాఖ్యానించారు. "తొందరలోనే రేవంత్ అధికార కోట కూలుతుంది. అసలు రాష్ట్రంలో ఏం జరుగుతుందో ప్రజలకు అర్థం కావడం లేదు. దొంగలు దొంగలు కలిసి ఊర్లు పంచుకున్నట్లు, పంచుకునేందుకు ఒకరికొకరు సహకరించుకుంటున్నారు. నేడు ఖమ్మం సభలో తెలుగుదేశం జెండాలు కనిపించినప్పుడే అర్థమైంది. ఆనాడు చంద్రబాబు కూడా ఇలానే మాట్లాడిండు. అలా మాట్లాడిన బాబును పాతాళలోకానికి ప్రజలు పాతరేశారు." అని జగదీష్‌రెడ్డి గుర్తు చేశారు. "చంద్రబాబు వైఖరినీ రాజకీయంగా కేసీఆర్ ఎదుర్కొన్నారు. తప్పా వ్యక్తిగత ఆరోపణలు చేయలేదు. కేసీఆర్ కాలి గోటికి రేవంత్ రెడ్డి సరిపోడు. కేసీఆర్ స్థాయికి.. రేవంత్ రెడ్డి గడ్డి పోసతో సమానం. కేటీఆర్‌పై సోషల్ మీడియాలో పోస్టులపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఫిర్యాదు చేస్తే ఇంత వరకు చర్యలు లేవు" అని జగదీష్‌రెడ్డి మండిపడ్డారు.



# రంగారెడ్డిని ఎంఐఎంకు ఇచ్చేస్తారా?

**హైదరాబాద్:** రంగారెడ్డి జిల్లాను సగం ఎంఐఎంకు అప్పజెప్పాలనే ప్రయత్నం జరుగుతోందని.. కాంగ్రెస్ ప్రభుత్వంపై చేవెళ్ల బీజేపీ ఎంపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రంగారెడ్డి జిల్లాను ముక్కలు చేసి.. ఆగం చేయకండి. ప్రజాభిప్రాయం లేకుండా మున్సిపల్ విభజన జరుగుతుంది అంటూ వ్యాఖ్యలు చేశారు. చేవెళ్ల బీజేపీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ..‘రంగారెడ్డి చుట్టుపక్కల ఉన్న గ్రామాలను చార్మినార్‌లో కలుపుతున్నారు. రంగారెడ్డి జిల్లాను సగం ఎంఐఎంకు అప్పజెప్పుతున్నారా?. పాతబస్తీలో నీళ్ల బిల్లులు, కరెంట్ బిల్లులు కడతారా?. కట్టని వారితో మా జిల్లా ప్రజలను ఎందుకు కలుపుతున్నారు?. మెజారిటీగా హిందూ ప్రజలున్న గ్రామాలను చార్మినార్‌లో కలపడం సరైంది కాదు. పాతబస్తీలో బిల్లుల ఎగవేత వల్ల వాటర్ బోర్డ్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్లు నష్టాల పాలవుతున్నాయి. రంగారెడ్డి జిల్లాల గ్రామాలను చార్మినార్‌లో కలపడం వల్ల, ఆ జిల్లా ప్రజల బ్రతుకులు ఆగం అవుతాయి. మాకు గులాంలు కొట్టడం తెలీదు. గులాంలు కొట్టే బ్రతుకులు మావి కాదు. హైదరాబాద్‌కు ఆర్థిక వనరు రంగారెడ్డి. జిల్లా ఖజానా అంతా నాడు కేసీఆర్ ఫామ్ హౌస్‌కు తరలిపోయింది. నేడు ఎంఐఎం ఇలాకాలోకి పంపేందుకు ప్రయత్నం జరుగుతుంది. పన్నులు కట్టేవారిని, పన్నులు కట్టనివారితో కలపకండి. రంగారెడ్డి జిల్లాపై అనేక అపోహలు ఉన్నాయి. రంగారెడ్డి జిల్లాను ముక్కలు చేయకండి. ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలి. ప్రజాభిప్రాయం తర్వాత నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం’ అంటూ వ్యాఖ్యలు చేశారు.



# దానం.. ‘ఢిల్లీ’ వ్యూహం!

## యూరప్ పర్యటనలోనూ వీడని సస్పెన్స్

## ఫిరాయింపుల వ్యవహారంలో కోర్టు తీర్పును అనుసరించి

## ప్లాన్ ‘బి’ అమలుకు సిద్ధం

**హైదరాబాద్:** నగరంలోని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ విదేశీ పర్యటన రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. వ్యక్తిగత పర్యటన నిమిత్తం శనివారం యూరప్ బయలుదేరిన ఆయన, మార్గంమధ్యలో దేశ రాజధాని ఢిల్లీలో ఆగడం చర్చనీయాంశమైంది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని ప్రతిపక్షాలు ఒత్తిడి తెస్తున్న తరుణంలో ఢిల్లీ పర్యటన ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. ఆయన అక్కడ కాంగ్రెస్ అధిష్టానంలోని కొందరు కీలక నేతలను కలిసినట్లు సమాచారం. గతంలో బీఆర్ఎస్ గుర్తుపై గెలిచిన దానం, అనంతర పరిణామాలతో కాంగ్రెస్‌లో చేరిన సంగతి తెలిసిందే. ఇటీవల స్పీకర్ కార్యాలయం నుంచి ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు రావడం, దానికి ప్రతిగా తాను ‘కాంగ్రెస్ ఎమ్మెల్యేనే’ అని ఆయన బహిరంగంగా ప్రకటించిన నేపథ్యంలో.. తదుపరి చట్టపరమైన, రాజకీయ పరిణామాలపై చర్చించడానికే ఢిల్లీ మజిలీ అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**కోర్టు డెడ్‌లైన్.. దానం ‘ప్లాన్ బి’**

ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంపై కోర్టు ఇచ్చిన గడువు ముగుస్తుండటంతో, ఒకవేళ అనర్హత వేటు పడితే అనుసరించాల్సిన ‘ప్లాన్ బి’పై దానం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

**‘ఖైరతాబాద్‌కు ఉప ఎన్నిక వస్తే కాంగ్రెస్**



జెండా ఎగురవేసాం‘ అని ఆయన గతంలోనే ధీమా వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే టికెట్ భరోసా, పార్టీ అండదండల కోసం ఆయన ఢిల్లీని వేదికగా చేసుకున్నట్లు సమాచారం. అయితే.. ఢిల్లీలో తన పని ముగించుకుని ఆయన యూరప్ పర్యటనకు బయలుదేరారు.

**పర్యటన అనంతరం కార్యాచరణ..**

యూరప్ నుంచి తిరిగి వచ్చిన వెంటనే దానం నాగేందర్ ఖైరతాబాద్ నియోజకవర్గంలో భారీ బహిరంగ సభ లేదా పాదయాత్ర చేపట్టే ఆలోచనలో ఉన్నట్లు ఆయన సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. తద్వారా తన బలాన్ని నిరూపించుకోవాలని ఆయన భావిస్తున్నారు. మొత్తానికి, దానం నాగేందర్ ఢిల్లీ మజిలీ.. రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయాల్లో, ముఖ్యంగా ఫిరాయింపుల వ్యవహారంలో ఎటువంటి మలుపులకు దారి తీస్తుందో వేచి చూడాల్సిందే.

## తప్పుడు ప్రచారం చేయొద్దు

-మొదటిపేజీ తరువాయి

విద్యుత్ ఇస్తున్నాం. 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలకు ఇళ్లు ఇవ్వలేదు. ఇందిరమ్మ ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్లు ఇచ్చాము. సన్నబియ్యం పథకం, ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం ఖమ్మంలోనే జరిగింది. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 20 లక్షల కోట్ల రూపాయలు వచ్చాయి. కేసీఆర్ పేదలను దగా చేసిండు తప్ప ఇళ్ళు ఇవ్వలేదు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకాలను ఈ ప్రభుత్వం కొనసాగిస్తోంది. ..ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరం పూర్తి కాకముందే ప్రభుత్వాన్ని గద్దె దింపాలని ప్రయత్నం చేశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని రాష్ట్రాన్ని దోచుకునే వాళ్ల గురువు ఫామ్ హౌస్‌లో ఉన్నాడు.. ఫామ్ హౌస్‌లో ఉండి పేదల ప్రభుత్వాన్ని పడగొట్టాలని ఆలోచన చేస్తున్నాడు. ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. ..మా ప్రభుత్వంలో అవకతవకలకు తావులేదు. 100 రోజుల్లో సమ్మక్క,సారక్క పనులు పూర్తి చేశాం. గత ముఖ్యమంత్రి ఏకపాత్రాభినయం చేశాడు. మేమందరం సమన్వయంతో ప్రభుత్వాన్ని నడుపుతున్నాం. కోల్ మైనింగ్ టెండర్‌లో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. ఖమ్మం జిల్లాలో 1130 గ్రామపంచాయతీలు ఉంటే 790 గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచింది. మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి. అభిప్రాయ భేదాలను పక్కన పెట్టి అందరూ కలిసి పనిచేయాలి" అని రేవంత్ పిలుపునిచ్చారు.

## ద్రోహ బుద్ధి అనేది రేవంత్ రెడ్డి డీఎన్ఏలోనే ఉంది

-మొదటిపేజీ తరువాయి

నోట్ల బ్యాగులు మోస్తూ రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయిన ‘ఓటుకు నోటు’ దొంగ, ప్రజాస్వామ్య ద్రోహి రేవంత్ అని హరీష్ రావు అన్నారు. ఎన్టీఆర్ జన్మపర్యంతం ద్వేషించిన కాంగ్రెస్ లో చేరి, నమ్మిన పార్టీకి, నాయకుడికి వెన్నుపోటు పొడిచిన టీడీపీ ద్రోహి. సీఎం పదవి అనుభవిస్తూనే, కేంద్రంలోని బీజేపీతో చీకటి స్నేహాలు చేస్తూ సోనియా గాంధీని, రాహుల్ గాంధీని వంచిస్తున్ కాంగ్రెస్ ద్రోహి రేవంత్. కంచె చేను మేసినట్టు తానే ముఖ్యమంత్రి అయి వుండీ, రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగేలా బనకచర్ల లాంటి ప్రాజెక్టులకు కోసం పొరుగు రాష్ట్ర ప్రయోజనాలకు పని చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ద్రోహి రేవంత్. అవినీతి దాహం, ప్రజా ద్రోహం వెరసి రేవంత్ రెడ్డి అన్నారు.

**బీజేపీ, టీడీపీ కూటమికి మేలు చేసేలా రేవంత్ వ్యవహారశైలి..**

దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బీజేపీ సర్కార్‌ను వ్యతిరేకిస్తూ ఉంటే.. రేవంత్ మాత్రం బీజేపీ ప్రభుత్వాన్ని భుజాన మోస్తున్నటీడీపీపై బహిరంగంగా అభిమానం కురిపించడం వెనుక మతలబు ఏంటి..? కాంగ్రెస్ శత్రువులైన బీజేపీ, టీడీపీ కూటమికి మేలు చేసేలా రేవంత్ వ్యవహారశైలి ఉంది. పగలు రాహుల్ గాంధీ జపం.. రాత్రి బీజేపీ, టీడీపీ దోస్తీ.. రేవంత్ రాజకీయ యాత్ర మొత్తం గురువు చంద్రబాబు కనుసన్నలలోనే సాగుతున్నది. సోనియా గాంధీ ఇచ్చిన సీఎం పదవిని అనుభవిస్తూ.. కాంగ్రెస్ సిద్ధాంతాలకు తూట్లు పొడుస్తూ కమలం చెంతన, కమలానికి కాపు కాస్తున్నబాబు చెంతన చేరడం రేవంత్ ద్రోహబుద్ధికి పరాకాష్ట అని హరీష్ రావు మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ జెండా దిమ్మెలను కూల్చాలని, ఒక ముఖ్యమంత్రి బహిరంగంగా పిలుపునివ్వడం అంటే.. అది రాష్ట్రంలో శాంతిభద్రతలను ప్రత్యక్షంగా దెబ్బతీయడమే. ఇది నేరాన్ని ప్రోత్సహించడం కాదా..? శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు బాధ్యత ఎటు పోయింది? సాక్షాత్తూ ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి, శాంతి భద్రతలను కాపాడే హోమ్ శాఖను నిర్వహిస్తున్న వ్యక్తి ఇంత బహిరంగంగా నేర చర్యలను, విద్వేషాలను రెచ్చగొడుతుంటే రాష్ట్ర డీజీపీ గారు ఎందుకు మౌనంగా ఉన్నారు? చట్టం అందరికీ ఒక్కటేనని నిరూపించే ధైర్యం పోలీస్ శాఖకు ఉందా..? అని హరీష్ రావు అడిగారు. రాజకీయంగా ఎదుర్కోలేక భౌతిక దాడులకు, ఆస్తుల ధ్వంసానికి సీఎం పిలుపునివ్వడం రేవంత్ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు హరీష్ రావు. ఇలాంటి చర్యలతో తెలంగాణలో అరాచకాన్ని సృష్టించాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. బీఆర్ఎస్ దిమ్మెలు కూలగొడితే రేవంత్ దిమ్మతిరిగేలా బదులిస్తాం, ప్రజాక్షేత్రంలో ప్రజల చేతనే గుణపాఠం నేర్పుతామన్నారు. తెలంగాణ డీజీపీ ఈ హింసను ప్రేరేపించే సీఎం వ్యాఖ్యలపై మీరు తీసుకునే చర్యలేమిటి..? రాష్ట్రంలో రాజ్యాంగం అమలవుతోందా..? లేక రేవంత్ రాజ్యాంగం నడుస్తోందా? అని హరీష్ రావు ప్రశ్నించారు.

## ఆ పత్రికలో అడ్డగోలు రాతలు


-మొదటిపేజీ తరువాయి

సంస్థ, నైనీ బొగ్గు బ్లాక్ టెండర్లను పిలిచిందని అన్నారు. దీనిపై కట్టు కథ, పిట్ట కథలు అల్లి ప్రజలను మభ్యపెట్టేలా కథనం రాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారమే టెండర్లు పిలవాలని సింగరేణి సంస్థకు సూచించామని, తాను వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి సన్నిహితుడిని కావడంతో ఆయనపై ఉన్న కోపం తన మీద చూపిస్తున్నారని అన్నారు. ఆ పత్రికలో వచ్చిన కథనం వెనక రాజకీయ ఉద్దేశం ఏమిటో తెలిశాక పూర్తి వివరాలు వెల్లడిస్తానని తెలిపారు. గద్దలు, దోపిడీదారులు, వ్యవస్థీకృత నేరగాళ్ల నుంచి తెలంగాణ ఆస్తులను కాపాడతానని ప్రకటించారు.


ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చా : ఒకరి వ్యక్తిత్వాన్ని హననం చేసే కథనాలు రాసే అధికారం ఎవరికీ లేదని, నాయకుల మధ్య విభేదాలు సృష్టించేందుకు కట్టు కథలు రాశారని డిప్యూటీ సీఎం దుయ్యబట్టారు. దీనికి భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదని, సింగరేణి ప్రజల ఆస్తి అని, బొగ్గు గనులు ప్రజల ఆత్మ గౌరవమని, పదవుల కోసం కాదని, ప్రజాసేవ కోసమే తాను రాజకీయాల్లోకి వచ్చానని పేర్కొన్నారు. టెండర్లను పిలిచింది సింగరేణి సంస్థేనని, మంత్రి కాదని గుర్తు చేశారు. క్లిష్ట ప్రాంతాల్లో గనులున్నందున ఫీల్డ్ విజిట్ నిబంధన తప్పనిసరి అని, ఇలాంటి నిబంధనలు కేంద్ర ప్రభుత్వ సంస్థల్లోనూ ఉన్నాయని తెలిపారు. ఓ ఛానల్ కథనంలో తన పేరును అనవసరంగా తీసుకువచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా సంస్థల మధ్య ఉన్న విషయాల్లోకి ప్రజా ప్రతినిధులను లాగొద్దని, వ్యక్తిగత వ్యవహారాల జోలికి వెళ్లడం తగదని సూచించారు.

"తెలంగాణ ప్రభుత్వ ఆస్తులు, ఆత్మను కాపాడటమే నా లక్ష్యం. ఆస్తుల సంపాదన కోసమో, వ్యాపారాన్ని విస్తరించుకునేందుకో నేను రాజకీయాల్లోకి రాలేదు. రాష్ట్ర ఆస్తులు, వనరులను సంరక్షించి పేదలకు సమానంగా పంచడమే నా లక్ష్యం. నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల విషయంలో అడ్డగోలు రాతలు రాశారు. నైనీ బొగ్గు బ్లాక్‌లకు టెండర్లు పిలిచింది సింగరేణి సంస్థ. కట్టుకథ, పిట్టకథలు అల్లి ప్రజలను మభ్యపెట్టేలా కథనం రాశారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారమే టెండర్లు పిలవాలని సింగరేణి సంస్థకు చెప్పాము. నేను వైఎస్‌కు సన్నిహితుడిని కావడంతో వైఎస్ఆర్ మీద ఉన్న కోపం నా మీద చూపిస్తున్నారు. ఒక పత్రికలో వచ్చిన కథనం వెనక రాజకీయ ఉద్దేశం ఏమిటో తెలిశాక పూర్తి వివరాలు వెల్లడిస్తా."

## విజయవాడ హైవేపై యాక్సిడెంట్.. ఢీకొట్టిన మూడు కార్లు




**నల్గొండ:** హైదరాబాద్ –విజయవాడ నేషనల్ హైవేపై సినిమాస్టంట్‌ను తలపించే యాక్సిడెంట్ జరిగింది. మితిమీరిన వేగంతో వచ్చిన కార్లు ఒకదానికొకటి వరుసగా మూడుకార్లు ఢీకొన్నాయి. అయితే ఈ ప్రమాదంలో ఎవరికీ తీవ్ర గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి శివారులో మితిమీరిన వేగంతో వెళుతున్న ఓ కారు అక్కడ హైవే నెంబర్ 65 వద్ద కారు డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో దాని వెనుక వచ్చిన రెండు కార్లు వెనువెంటనే ఢీకొన్నాయి. దీంతో అందులో ఉన్న ఐదుగురికి గాయాలయ్యాయి. యాక్సిడెంట్‌తో రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కిలోమీటర్ మేర వాహనాలు నిలిచిపోయాయి. మరోవైపు సంక్రాంతి సెలవులు ముగియడంతో పండగకు హైదరాబాద్ నుంచి ఊరెళ్లిన ప్రజలు తిరుగుప్రయాణమయ్యారు. దీంతో విజయవాడ–హైదరాబాద్ జాతీయ రహదారిపై పెద్దఎత్తున ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.



# బ్లూటూత్ పెట్టుకోవడం వల్ల క్యాన్సర్ వస్తుందా?

అధునిక యుగంలో వైర్‌లెస్ ఇయర్‌ఫోన్‌లు దైనందిన జీవితంలో భాగమయ్యాయి. ఆఫీస్ కాల్స్ నుండి సంగీతం, సోషల్ మీడియా వరకు, ఈ పరికరాలు గంటల తరబడి చెవుల్లోనే ఉంటాయి. బ్లూటూత్ ఇయర్‌ఫోన్‌ల ద్వారా వెలువడే రేడియేషన్ ఆరోగ్యానికి హానికరమా? క్యాన్సర్‌కు కారణమవుతుందా అనే ప్రశ్నలు తలెత్తున్నాయి. అధునిక యుగంలో వైర్‌లెస్ ఇయర్‌ఫోన్‌లు దైనందిన జీవితంలో భాగమయ్యాయి. ఆఫీస్ కాల్స్ నుండి సంగీతం, సోషల్ మీడియా వరకు, ఈ పరికరాలు గంటల తరబడి చెవుల్లోనే ఉంటాయి. బ్లూటూత్ ఇయర్‌ఫోన్‌ల ద్వారా వెలువడే రేడియేషన్ ఆరోగ్యానికి హానికరమా? క్యాన్సర్‌కు కారణమవుతుందా అనే ప్రశ్నలు తలెత్తున్నాయి. ఇంటర్నెట్‌లో వైరల్ వాదనలు కూడా వాటిని ధరించడం వల్ల తల దగ్గర మైక్రోవేవ్ పట్టుకోవడం లాంటిదని చెబుతున్నాయి. ఈ గందరగోళాన్ని తొలగించడానికి, అమెరికాలోని మిచిగాన్ న్యూరోసర్జరీ ఇన్‌స్టిట్యూట్ న్యూరోసర్జన్ డాక్టర్ జే జగన్నాథన్ ఇటీవల ఒక వీడియో విడుదల చేశారు. ఇందులో శాస్త్రీయ వాస్తవాల ఆధారంగా పరిస్థితిని స్పష్టం చేశారు. అక్టోబర్ 13, 2025న ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఈ వీడియోలో, ఎయిర్‌పాడ్‌లు ధరించడాన్ని మైక్రోవేవ్‌లకు గురికావడాన్ని పోల్చిన వైరల్ క్లిప్‌కు ఆయన స్పందించారు. డాక్టర్ జగన్నాథన్ తెలిపిన వివరాల ప్రకారం, ఈ పోలిక పూర్తిగా తప్పుదారి పట్టించేది. వైర్‌లెస్ ఇయర్‌ఫోన్‌ల ద్వారా వెలువడే రేడియేషన్ "నాన్-అయనీకరణం" అని, ఆఔంని దెబ్బతీసే సామర్థ్యాన్ని కలిగి ఉండదని ఆయన వివరించారు. అందుకే దీనిని క్యాన్సర్‌తో నేరుగా అనుసంధానించే ఖచ్చితమైన ఆధారాలు లేవని కొట్టిపారేశారు. బ్లూటూత్ ఇయర్‌ఫోన్‌ల ద్వారా విడుదలయ్యే రేడియేషన్ మొబైల్ ఫోన్‌ల కంటే చాలా తక్కువగా ఉంటుందని వారు అంటున్నారు. డేటా ప్రకారం, ఎయిర్‌పాడ్‌ల వంటి పరికరాల ద్వారా విడుదలయ్యే రేడియేషన్ మొబైల్ ఫోన్‌ల కంటే 10 నుండి 400 రెట్లు తక్కువగా ఉంటుంది. కాబట్టి, మొబైల్ ఫోన్ వాడకం నుండి క్యాన్సర్‌కు ఎటువంటి నిశ్చయాత్మక ఆధారాలు లేనప్పటికీ, ఇయర్‌ఫోన్‌ల ప్రమాదం ఇంకా తక్కువగా ఉంటుందని అంటున్నారు.క్యాన్సర్ వాదనలకు సంబంధించి ఎక్కువగా ఉదహరించిన పరిశోధన నేషనల్ టాక్సికాలజీ ప్రోగ్రామ్ (ఔఖ) చేసిన అధ్యయనం. ఈ అధ్యయనం ఎలుకలను దీర్ఘకాలిక రేడియోఫ్రీక్వెన్సీ రేడియేషన్‌కు గురిచేసింది. మగ ఎలుకలలో కొన్ని రకాల గుండె క్యాన్సర్ సంభవంలో స్వల్ప పెరుగుదలను ఇది గుర్తించింది. అయితే ఆడ ఎలుకలలో ఎటువంటి స్పష్టమైన ప్రభావం కనిపించలేదు. ఈ అధ్యయనాన్ని తరువాత జూ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ సమీక్షించిందని డాక్టర్ జగన్నాథన్ వివరించారు. ఈ పరిశోధన మానవులలో క్యాన్సర్, రేడియేషన్ మధ్య ప్రత్యక్ష సంబంధాన్ని నిరూపించలేదని ఈఆం స్పష్టంగా పేర్కొంది. ఈ అధ్యయనంలో ఎలుకలకు రేడియేషన్ బహిర్గతం మొబైల్ ఫోన్లు లేదా ఇయర్‌ఫోన్‌ల నుండి నిజ జీవితంలో సాధారణంగా ఎదుర్కొనే పరిస్థితులకు భిన్నంగా ఉందని గమనించడం ముఖ్యం. ప్రస్తుత శాస్త్రీయ ఆధారాల ఆధారంగా, వైర్‌లెస్ ఇయర్‌ఫోన్‌లు క్యాన్సర్‌కు కారణమవుతాయని నిర్ధారించడం తప్పు అని నిపుణులు అంటున్నారు.

## పర్యావరణ విద్యలో.. ప్రపంచవ్యాప్త ఖ్యాతి!



మనం ముందు కాపాడుకోవాల్సింది పర్యావరణాన్ని. అది బాగుంటేనే కదా మిగతావి. కానీ.. జనాల బుర్ర ఇప్పుడు పర్యావరణం గురించి ఆలోచించే స్థితిలో లేదు. ఆలోచింపజేసేలా.. ఆకర్షణీయంగా.. వినూత్నంగా చెప్తేనే జనాల మెదళ్లకు ఎక్కుతుంది. దీనిని గుర్తించిన 17 ఏళ్ల యువతి సిరి వడ్లమూడి పర్యావరణం గురించి ప్రపంచాన్ని ఆలోచింపజేస్తోంది. ఆటలతో ఆకర్షణీయంగా.. సూర్యాపేట.. హైదరాబాద్‌లోని 25 పాఠశాలల్లో పర్యావరణ కాలుష్య పాఠాలు బ్లాక్‌బోర్డు లెక్చర్లతో నడవవు. దానికి బదులుగా ఆ పాఠశాలల్లోని విద్యార్థులు వార్తాపత్రికలతో ఎకో-ఫ్రెండ్లీ బ్యాగ్‌లు మడతపెడుతూ.. మట్టి ఇంకా ఆకులతో వినాయక విగ్రహాలు తయారు చేస్తూ.. బాటిల్ క్యాప్‌ను తడి లేదా డ్రై వేస్ట్‌లో వేస్తూ చర్చిస్తారు. అంటే చెప్పడం ఉండదు. ప్రాక్టికల్‌గా చేసి చూపించుడే అన్నమాట. ఈ మార్పుకు మార్గదర్శకురాలు 17 ఏళ్ల సిరి వడ్లమూడి. హైదరాబాద్‌లోని ఆర్కా గ్లోబల్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ సెకండియర్ చదువుతున్న సిరి పర్యావరణ పాఠాలను ఆటలతో ఆకర్షణీయంగా మార్చింది. ఉత్తమ డిబేటర్.. సిరి సూర్యాపేటలో పుట్టింది. ట్రినిడాడ్‌లో పెరిగింది. పదో తరగతి పూర్తయిన తర్వాత ఇండియాకు తిరిగొచ్చి హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. ట్రినిడాడ్‌లోనే సిరికి పర్యావరణం పట్ల అవగాహన ఏర్పడింది. ఇంటి సమీపంలోని మ్యాంగ్రోవ్ అడవుల నిర్మూలనపై మొదట్లో తనొక వీడియో తయారు చేసింది. మ్యాంగ్రోవ్‌ల నష్టం వల్ల వచ్చే పర్యావరణ హానిని నేరుగా చూసిందామె. ఆ అనుభవమే తనను పర్యావరణం పట్ల మరింత బాధ్యత పెంచింది. 2022లో ట్రస్ట్ ఫర్ సస్టెయినబుల్ లివింగ్ డిబేట్లలో పాల్గొని ఉత్తమ డిబేటర్‌గా ఎంపికైంది. గుర్తింపు సంతోషమిచ్చినా యువత పర్యావరణ గురించి ఎందుకు ఆలోచించట్లేదనే ప్రశ్న మొదలైంది.


యూత్ గేమిఫికేషన్ క్లబ్.. హైదరాబాద్‌కు వచ్చినంక.. బయోడిగ్రేడబుల్.. మైక్రోప్లాస్టిక్స్.. సెగ్రిగేషన్ వంటి పదాలను తెలుగులో వివరించడం కష్టంగా అనిపించింది. ఆటలతో అవగాహన కల్పిస్తే ఎలా ఉంటుంది? అని ఆలోచించింది సిరి. ఆ ఆలోచనే యూత్ గేమిఫికేషన్ క్లబ్ స్థాపించేలా చేసింది. తన తమ్ముడు సార్థక్‌తో కలిసి స్థాపించిన ఈ క్లబ్‌లో కాన్సెప్ట్‌లను సరళంగా.. దృశ్యాత్మకంగా వివరించడం మొదలుపెట్టింది. అలా ఎకోసిస్టమ్.. వరదలు.. కరువులు వంటివి తెలియజేస్తోంది. ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో చూపిస్తోంది. మాటలతో కాకుండా స్వయంగా అనుభవించేలా కార్యక్రమాలు డిజైన్ చేస్తోంది. సిరి వర్క్‌షాప్‌లు శాశ్వత ప్రభావం చూపిస్తున్నాయి. ప్రతి పాఠశాలలో ఎకో-అంబాసిడర్లను శిక్షణ ఇచ్చి.. సెషన్లు ముగిసిన తర్వాత క్యాంపెయిన్ కొనసాగిస్తుంటారు. వీళ్లు వాళ్ల పరిసరాల్లో క్లీనప్ డ్రైవ్‌లు నిర్వహిస్తారు. కుటుంబాలను సింగిల్-యూజ్ ప్లాస్టిక్స్ తగ్గించమని ఒప్పిస్తారు. అలా 25 పాఠశాలల్లో మార్పు తీసుకొచ్చారు. ఒకప్పుడు పర్యావరణ శాస్త్రం బోరింగ్‌గా అనిపించిన విద్యార్థులు ఇప్పుడు ఆసక్తి.. ఉత్సాహంతో కనిపిస్తున్నారు. ఈ-వేస్ట్‌ను మాక్రోఎకనామిక్ ఫ్యాక్టర్లతో లింక్ చేసే రీసెర్చ్ పేపర్.. ఏఐ అండ్ ఎకనామిక్స్‌పై డిబేట్లో అంతర్జాతీయ స్థాయిలో మొదటి స్థానం సాధించింది.

## ఓవర్ థింకింగ్‌తో నిద్రను కోల్పోతున్న మహిళలు..!



స్త్రీలు యావరేజ్‌గా రాత్రిపూట 2 నుంచి 4 గంటల నిద్రను ఓవర్ థింకింగ్ వల్ల కోల్పోతున్నారని, ఇది వారి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందనే వాదన ఈ మధ్య సోషల్ మీడియాలో తరచుగా వైరల్ అవుతోంది. కాగా ఓవర్ థింకింగ్ ప్రమాదకరమే కానీ.. ఇది కేవలం మహిళలకు మాత్రమే కాదు, పురుషులకు కూడా వర్తిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అయితే చాలా వరకు పురుషులకంటే మహిళలు ఒత్తిడి, ఆందోళనలు ఎక్కువగా ఎదుర్కొంటున్నారని, దీనివల్ల నిద్రలేమి లేదా నిద్రా భంగం వంటి సమస్యలు సైతం అనుభవిస్తున్నారని పరిశోధనలు చూపిస్తున్నాయి. అమెరికన్ అకాడమీ ఆఫ్ స్లీప్ మెడిసిన్ సర్వే ప్రకారం.. పురుషులతో పోలిస్తే 74% మంది మహిళలు ఒత్తిడి వల్ల, 68% మంది ఆందోళన వల్ల ఓవర్ థింకింగ్ బారిన పడుతున్నారు. దీనివల్ల నాణ్యమైన నిద్రను కోల్పోతున్నారు. అయితే పర్యవసనాల విషయానికి వస్తే స్త్రీలు పురుషుల కంటే రెండింతలు ఎక్కువగా డిప్రెషన్, ఆందోళనలతో బాధపడుతున్నారు. ఇది వారిలో ఇన్‌సామ్నియాకు దారితీస్తున్నది. ఇక గాలప్ పోల్ ప్రకారం కూడా 18-49 సంవత్సరాల మహిళలు పురుషుల కంటే 53% ఎక్కువ ఒత్తిడిని అనుభవిస్తూ తక్కువ నిద్రను పొందుతున్నారు. ఇక ఓవర్‌థింకింగ్ లేదా పదే పదే వేధించే ఆలోచనలు స్త్రీలలో ఎక్కువగా వస్తూ నిద్రను అడ్డుకుంటున్నాయి. దీనికి ప్రధాన కారకాలు ఒత్తిడి, ఆందోళన, పనుల్లో మల్టీటాస్కింగ్ అంటున్నారు నిపుణులు. చాలామంది స్త్రీలు కుటుంబ బాధ్యతలతో పాటు ఉద్యోగ బాధ్యతలు కూడా నిర్వహించడం. అదనంగా ఇంటి పనులు చేసుకోవడం, పిల్లల్ని చూసుకోవడం వంటి అదనపు బాధ్యతలు మోస్తున్నారు. ఇవి మెదడును నిరంతరం యాక్టివ్‌గా ఉంచుతూ, విశ్రాంతి తీసుకోవడాన్ని కష్టతరం చేస్తున్నాయి. క్రమంగా ఓవర్ థింకింగ్‌కు, హార్మోనల్ మార్పులకు, నిద్రలేమికి కారణం అవుతున్నాయి. తక్కువ నిద్ర వల్ల ఒత్తిడి, కోపం, మానసిక అలసట పెరుగుతాయి. ఇవి డిప్రెషన్, యాంగ్జైటీలకు దారితీస్తాయి. ప్రస్తుతం చాలామంది మహిళలు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. దీర్ఘకాలిక నిద్రలేమి మొత్తం ఆరోగ్యం, మానసిక శ్రేయస్సుపై ప్రభావం చూపుతుంది. నిద్ర లోపం వల్ల కాగ్నిటివ్ ఫంక్షన్ దెబ్బతింటుంది, రోగనిరోధక శక్తి తగ్గుతుంది. హార్ట్ ప్రాబ్లమ్స్, ఒబేసిటీ, దయాబెటిస్ వంటి హెల్త్ రిస్క్ పెరుగుతాయి. ఈ సమస్య నుంచి బయటపడాలంటే ఓవర్ థింకింగ్‌ను వదిలేయాలని, కనీసం 6 గంటలకు మించిన క్వాలిటీ స్లీప్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

## మే నెలలో పుట్టిన అమ్మాయిలు చాలా అట్రాక్టివ్ ఉంటారు..!



ఫలానా అమ్మాయి ఎందుకో చాలా అట్రాక్ట్‌గా ఉందని మీరెప్పుడైనా భావించారా? మిగతా వారికంటే ఫలానా మహిళలో ఏదో ఆకర్షణ ఉందబ్బా అని ఎవరైనా పొగడటం విన్నారా? అయితే వారు దాదాపు మే నెలలో జన్మించిన వారై ఉంటారు! ఎందుకంటే ఈ నెలలో జన్మించిన మహిళలు వారి కలర్ నలుపైనా, తెలుపైనా హైట్ అండ్ వెయిట్ ఎలా ఉన్నా చూడ్డానికి మాత్రం.. మిగతా మహిళలతో పోల్చినప్పుడు ఆకర్షణీయంగా అనిపిస్తారని పోలండ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ వ్రోక్లా నిర్వహించిన ఒక అధ్యయనం వెల్లడించింది. బోర్న్ టు బీ బ్యూటిఫుల్' అనే స్టడీలో భాగంగా రీసెర్చర్స్ అత్యధికమంది ప్రజలు ఏ విధమైన మహిళల్ని అట్రాక్టివ్ గలవారిగా భావిస్తారో తెలుసుకునేందుకు ప్రయత్నించారు. ఇందులో భాగంగా 21 నుంచి 23 సంవత్సరాలలోపు వయసుగల 5, 294 మహిళల సోషల్ మీడియా ఫొటోలను సైతం అంచనా వేశారు. ప్రత్యక్షంగా, ఆన్‌లైన్ వేదికగా పరిశీలనలు జరిపారు. ఈ సందర్భంగా తేలిందేమిటంటే.. మిగతా వారితో పోలిస్తే.. వసంతకాలం(మే నెల)లో పుట్టిన మహిళలు, శరదృతువులో (సెప్టెంబర్, నవంబర్) పుట్టినవారికంటే చాలా ఆకర్షణీయంగా ఉన్నట్లు రేటింగ్ పొందారు. ఇది ఆకర్షణను కొలిచే స్కేల్‌లో స్పష్టంగా కనిపించింది. మేలో పుట్టినవారి స్కోర్ 10.22గా ఉండగా, సెప్టెంబర్, అలాగే నవంబర్‌లో పుట్టినవారి అట్రాక్టివ్ రేటింగ్ 10.15 అండ్ 10.14గా ఉంది. అంటే మే నెలలో పుట్టినవారు అత్యంతక ఆకర్షణీయంగా ఉంటున్నారు. మే నెలలో పుట్టిన మహిళలు/అమ్మాయిలు సెప్టెంబర్, నవంబర్ నెలల్లో పుట్టినవారికంటే ఎక్కుక ఆకర్షణీయంగా అనిపించడానికి ముఖ్య కారణం.. వారి పుట్టిన సీజన్‌తో ముడిపడిన ఆరోగ్య ప్రయోజనాలేనని అధ్యయనం పేర్కొన్నది. రీసెర్చర్స్ చెప్పినట్లుగా.. వసంతకాలం(మే)లో పుట్టినవారు సహజంగానే పోషకాహారం, చలి, వేడి, డీహైడ్రేషన్ వంటివి సీజనల్ కారకాల వల్ల మెరుగైన ఆరోగ్యాన్ని కలిగి ఉంటారు. ముఖ్యంగా ఫిబ్రవరి నుంచి మే మధ్య పుట్టిన శిశువులు జన్మించిన తర్వాత రెండు నెలల వరకు బాలింతల్లో ఇమ్యూనోగ్లోబులిన్స్ (ఇమ్యూనిటీ ప్రోటీన్లు) వల్ల రోగనిరోధకత బలంగా ఉంటుంది. ఇది శిశువుల్లో డిసీజ్ రిస్క్‌ను తగ్గిస్తుంది. దీని వల్ల వారు పెరిగే కొద్దీ కూడా దీర్ఘకాలంలో శారీరక ఆకర్షణ పెరుగుతుంది. సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ వంటి నెలల్లో పుట్టినవారి కంటే కూడా మే నెలలో పుట్టిన వీరు చాలా తక్కువ హెల్త్ ప్రాబ్లమ్స్‌ను ఎదుర్కొంటారు. అమెరికన్ మెడికల్ ఇన్ఫర్మాటిక్స్ అసోసియేషన్ 2015 స్టడీ కూడా మే నెల పుట్టినవారిలో 55 రకాల డిసీజ్‌ల రిస్క్ తక్కువగా ఉంటుందని నిర్ధారించింది. మొత్తానికి ఈ థియరీల వెనుక శాస్త్రీయ కారణాలు ఉన్నట్లు అనిపించినప్పటికీ పూర్తిగా యూనివర్సల్ మాత్రం కాదు. ఎందుకంటే ఆకర్షణ జన్యువులు, లైఫ్‌స్టైల్ వంటి ఇతర కారకాలపై కూడా ఆధారపడి ఉంటుంది. పైగా సదరు అధ్యయనాలు ముఖ్యంగా పోలిష్ మహిళలపై ఆధారపడినవి. ఇటీవల తరచుగా వైరల్

ధర్మఘంట

# లోక బాపురెడ్డి తల్లి నర్సవ్వ ద్వాదశ దినకర్మకు హాజరైన బీఆర్ఎస్ నేతలు

**కథలాపూర్ :** కథలాపూర్ మండలం భూషణరావుపేట గ్రామానికి చెందిన మార్కెఫెడ్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి లోక బాపురెడ్డి తల్లి నర్సవ్వ ఇటివలే మృతిచెందారు. కాగా ఆదివారం కథలాపూర్ మండలకేంద్రంలోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో నర్సవ్వ ద్వాదశ దినకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్‌కుమార్, మాజీ మంత్రి రాజేశంగౌడ్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు, ఉమ్మడి కరీంనగర్ మాజీ జడ్పీ అధ్యక్షురాలు తుల ఉమ, జగిత్యాల మాజీ జడ్పీ అధ్యక్షురాలు దావ వసంత, విజయ డైరీ మాజీ చైర్మన్ లోక భూమారెడ్డి, కరీంనగర్ ప్రముఖ వైద్యులు బీ ఎన్ రావు, నియోజకవర్గ నాయకులు ఏనుగు మనోహర్రెడ్డి, రాఘవరెడ్డి, జగిత్యాల మాజీ జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణరావు, కథలాపూర్ మాజీ ఎంపీపీ జవ్వాజి రేవతి, మాజీ జడ్పీటీసీ, చింతకుంట సర్పంచ్ నాగం భూమయ్య పాల్గొని నర్సవ్వ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వారి వెంట సర్పంచ్ బద్దం మహేందర్రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గడ్డం భూమారెడ్డి, మామిడిపెల్లి రవి, వర్ధినేని నాగేశ్వర్రావు, గంద్ర కిరణవు, గుండారపు గంగాధర్, నాంపెల్లి లింబాద్రి. ఎం.డీ. రఫీ, విద్యాసాగర్రావు, చందుర్తి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, మిర్యాల



వెంకటేశ్వర్రావు, సాయిరెడ్డి, రాజేశ్, రిక్కల సంజీవ్ రెడ్డి, ముస్కు శ్రీనివాస్ రెడ్డి, ఏజీబీ మహేందర్, పూంద్ర జనార్ధన్రెడ్డి. తీట్ల శంకర్, వినోద్రావు, గంగారెడ్డి, శేఖర్ రెడ్డి, శశిధర్రెడ్డి, స్వాగత్ చారి, ఓంకార్, తిరుజాని,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ అమలు చేయాలి

## ఎస్టీయూటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జట్టు గజేందర్

**కోరుట్ల :** విద్యాహక్కు చట్టం అమలు తేదీకి ముందు నియామకమైన ఉపాధ్యాయులందరికీ టెట్ నుంచి మినహాయింపు ఇచ్చేలా పార్లమెంట్ సమావేశాల్లో చట్ట సవరణ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులందరికీ పీఆర్సీ అమలు చేయాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జట్టు గజేందర్ డిమాండ్ చేశారు. కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ఫిబ్రవరి 5న ఆల్ ఇండియా ఉపాధ్యాయ సంయుక్త ఉద్యమ కార్యాచరణ సమితి (ఏ.ఐ.జాక్టో) ఆధ్వర్యంలో తలపెట్టిన చలో పార్లమెంట్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఉపాధ్యాయుల పాలిట అశనిపాతం లా మారిన టెట్ పై సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని కోరారు. జాతీయ ఉపాధ్యాయ శిక్షణ సంస్థ నిర్లక్ష్య ధోరణితో ఈ తీర్పు వచ్చిందని, దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులు పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు, ఆందోళనలు చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 51శాతం ఫిట్మెంట్ తో పీఆర్సి తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు హైకోర్టు తీర్పు మేరకు, కేంద్ర ఉత్తర్వులకు అనుగుణంగా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, సీపీఎస్ రద్దు చేయాలన్నారు. సీపీఎస్ ఉద్యోగులకు 90శాతం జీపీఎఫ్




ఏరియర్స్ 30 వాయిదాలలో చెల్లించే విధానం సరికాదన్నారు. జి.పి.ఎఫ్ వడ్డీరేటు నిర్ణయించి పెండింగ్ లో ఉన్న జీపీఎఫ్ బకాయిలు విడుదల చేయాలన్నారు. సర్వీస్ రూల్స్ రూపొందించి వేసవి సెలవుల్లో బదిలీలతో కూడిన పదోన్నతులు చేపట్టాలని, హెల్త్ కార్డ్స్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లాలో ప్రమాదంలో మరణించిన ఉపాధ్యాయులకు నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్, పాలేపు శివరామకృష్ణ, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి మచ్చ శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సీర్ణంచ రవీందర్, జిల్లా ఆర్థిక కార్యదర్శి మేకల ప్రవీణ్, జిల్లా మండల నాయకులు బండి శ్రీనివాస్, తిరుపతి చారి, అఖిల్ అహ్మద్, సాయి కుమార్, రత్నం, సురేష్ రమేష్, మహేష్, కృష్ణ, గంగాధర్, రాజశేఖర్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లు వస్తేనే ప్రజలను గుర్తుకు తెచ్చుకునే వ్యక్తిని కాదు..

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని :** 'కేవలం ఎన్నికల సమయంలో ఓట్లు వచ్చాయని.. ప్రజల సమస్యలు విన్నట్టుగా నటిస్తూ అధికారం కోసం పాకులాడే వ్యక్తిని తాను కాదు.. మంథని మట్టిలో పుట్టిన బిడ్డను.. ఈ ప్రాంతాన్ని ముద్దాడిన వ్యక్తిని.. ఇక్కడి ప్రజల కళ్లలో కన్నీళ్లు చూశా.. కడుపులో ఆఖలిని చూసినా.. మంథని నియోజకవర్గంలో 80శాతానికి పైగా నా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీల కోసం తాను పోరాటం చేయక పోతే ఇంకా వెనుకడి పోతారు.. నోట్ల సంచులతో ఓట్లను కొనుక్కునే దుద్దిళ్ల శ్రీధర్ మెదలు వచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంతో పాటు నియోజకవర్గ ప్రజల సంక్షేమం పోరాటం చేస్తా' అంటూ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమృత్ 2.0పథకంలో భాగంగా స్థానిక పోచమ్మవాడలో చేపట్టిన వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను పుట్ట మధూకర్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ పోచమ్మవాడలో 2024 జూలై 15న వాటర్ ట్యాంక్ నిర్మాణానికి ఈ ప్రాంత ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు శంఖుస్థాపన చేశారని, ఆ సమయంలో కేవలం 6 నెలల్లో నిర్మాణ పనులు పూర్తి చేస్తామని చెప్పి ఏడాదిన్నర గడిచి పోయినా కూడా పనులు పూర్తి చేయక పోవడం కాదు కదా కనీసం 30 శాతం కూడ పనులు చేయక పోవడం నిజంగా ఆయన పని తీరుకు అద్దం పడుతున్నదన్నారు. కాంగ్రెస్ పార్టీకి శంఖుస్థాపనలు, శిలాఫలకాలు వేయడం తప్ప వాటిని పూర్తి చేయడం తెలియదు అని చెప్పడానికి ఇది ఒక చక్కటి నిదర్శమన్నారు. కేంద్ర ప్రభుత్వం 50 శాతం నిధులిచ్చిన వాటర్ ట్యాంక్



కట్టమన్నా కూడ పనులు చేయడం చూస్తే ఈ ప్రాంతం మీద ఆయనకు ఉన్న ప్రేమ కన్పిస్తున్నదన్నారు. ఈ ప్రాంత ప్రజలు ఓట్లు వేసి అధికారం ఇస్తే దుద్దిళ్ల కుటుంబం అభివృద్ధి చెందుతుంది తప్పా ఈ ప్రాంతం, ఇక్కడి ప్రజలు అభివృద్ధి చెందడం లేదన్నారు. మళ్లీ ఇప్పుడు కుల సంఘాల భవవాలకు నిధులు మంజూరు చేశామని శిలాఫలాకాలను ప్రారంభించారని, అవి పూర్తవుతాయో లేదో కూడ తెలియదన్నారు. కుల సంఘాలకు వాగులో శిలాఫలకాలు వేయడం ఏంటని దీనిపై మంత్రి క్లారిటీ ఇవ్వాలన్నారు. ఈ ప్రాంత ప్రజల ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీధర్‌బాబుకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు తాగునీరు అందించాలన్నారు. తాను గెలిచినా..ఓడినా ప్రజల మధ్యే ఉండే నాయకుడినన్నారు. అధికారం కోసం తాను పోరాటం చేయడం లేదని, ప్రజల సమస్యల పరిష్కారామే న్యా ధ్యేయమన్నారు. 80 శాతం కన్నా ఎక్కువగా ఉన్న నా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీల కోసం తాను పోరాటం చేయక పోతే.. నోరు మెదపక పోతే ఇంకా వెనుకబడి పోతారన్నారు. అందుకే వారి కోసం మోస పూరిత మాటలు.. నోట్ల సంచులతో అధికారంలోకి వచ్చిన ఈ ప్రాంత ఎమ్మెల్యేను ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, మాచీడి రాజుగౌడ్, ఆరెపల్లి కుమార్, ప్రసాద్‌రావు, పిల్లి సత్తయ్య, కాయితీ సమ్మయ్య, వెల్పుల గట్టయ్య, బాలయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం..రోగాల బారిన ప్రజలు




**నార్నూర్ :** ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం మాలేపూర్, చిత్తగూడ గ్రామంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. వీధులలో డ్రైనేజీ లేకపోవడంతో మురుగు ఏరులై పారుతోంది. దీంతో స్థానికులు ఇబ్బందులు పడవాల్సి వస్తుంది. పారిశుద్ధ్య పనులు క్రమం తప్పకుండా చేపట్టకపోవడంతో వీధులలో చెత్తాచెదారంతో నిండిపోయి దర్శనమిస్తున్నాయి. మురుగు నిల్వ ఉన్న ప్రదేశాలు దోమలకు నిలయంగా మారిందని గ్రామస్తులు వాపోతున్నారు. మురుగు నీరుతో దుర్వాసన భరించలేకపోతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇలాగే ఉంటే వ్యాధుల బారినపడే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఐదేళ్లుగా ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరించిన దాఖలాలు లేవని గ్రామస్థులు ఆరోపించారు. అధికారులు చుట్టపు చూపుగా వచ్చి చూసి వెళ్లిపోతున్నారని పేర్కొన్నారు. చెత్త సేకరణ, బ్లీచింగ్ పౌడర్ చల్లినా దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో డ్రైనేజీ లను నిర్మించి విధులను శుభ్రంగా ఉంచేలా చూడాలని కోరుతున్నారు.

## ఖానంపల్లిలో ముగిసిన ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు.. విజేతలకు నగదు, ట్రోఫీల ప్రదానం



**ధర్మారం :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం ఖానంపల్లిలో రెండు రోజులపాటు జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ఆదివారం సాయంత్రం ముగిశాయి. స్థానిక సర్పంచ్ కాలువ మల్లయ్య, ఉప సర్పంచ్ బెజ్జంకి యమున రాజేందర్, స్థానిక నాయకుడు ఆరే కొమురయ్య సహకారంతో ఈ పోటీలను స్థానిక యువకులు పొన్నం సాయి, కట్కూరి సాయి,కట్కూరి మహేష్, గడ్డం అజయ్ ఆర్గనైజర్లుగా వ్యవహరించి పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో 20 జట్లు పాల్గొని హోరా హోరీగా తలపడ్డారు. ఈ పోటీలలో లక్సెట్టిపేట జట్టు విజేతగా నిలిచింది. పుట్నూరు జట్టు రన్నర్ గా నిలిచింది. తృతీయ స్థానంలో తురకల మద్దికుంట జట్టు నిలిచింది. విన్నర్ జట్టుకు రూ.10వేలు, రన్నర్ జట్టుకు రూ.5వేలు, తృతీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.3వేలు నగదు , ట్రోఫీలను సర్పంచ్,ఉప సర్పంచ్ ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆరె రాజు, పొన్నం ఉదయ్, నేరెళ్ల రాజు, రాపల్లి శ్రీకాంత్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారంలో కొనసాగుతున్న సమ్మక్క జాతర ఏర్పాట్లు



**ధర్మారం :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని శీతల చెరువు సమీప గుట్టల కింద నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతర కోసం జాతర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ముమ్మరంగా ఏర్పాటు జరుగుతున్నాయి. ఈనెల 28 నుంచి 31 వరకు ఇక్కడ జాతర ఉత్సవాలు జరుగనున్నాయి. దీంతో ఉత్సవాలు కోసం జాతర ఉత్సవ కమిటీతో పాటు దాతలు విరాళాలు అందిస్తున్నారు. ఈ క్రమంలో జాతర ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు దాగేటి ఉదయ్, అధ్యక్షుడు నార ప్రేమ్ సాగర్, ఉపాధ్యక్షుడు కల్వల రవి, కోశాధికారి తుమ్మల తిరుపతి ఆధ్వర్యంలో జాతర ఉత్సవ ప్రదేశంలో ఏర్పాటు చేస్తున్నారు. అమ్మవార్ల గద్దెల భక్తులు సాఫీగా వెళ్లడానికి ఇదివరకు ఉన్న దారిని జేసీబీ, బ్లేడు ట్రాక్టర్ ద్వారా చెట్లు, చేమలు తొలగించి శుభ్రం చేయిస్తున్నారు. జాతర ప్రదేశం వద్ద ఇదివరకే ఉన్న జంపన్న వాగు లో పూడిక తొలగింపజేసి నీటిని నింపి క్లోరినేషన్ చేయించి సిద్ధం చేస్తున్నారు. జాతర ఉత్సవ నిర్వాణ కోసం గ్రామంలోని అన్ని కుల సంఘాలకు సమాచారం ఇచ్చి విరాళాల సేకరణ కోసం సన్నాహాలు చేస్తున్నట్లు జాతర ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ తెలిపారు.

## నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు తప్పవు.. కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్

**కోరుట్ల :** నిషేధిత సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ రవీందర్ హెచ్చరించారు. ఆదివారం పట్టణంలోని పలు కిరాణా షాపులు, స్వీట్ హోమ్, టిఫిన్ సెంటర్లు, బేకరీ షాపుల్లో, మున్సిపల్ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిషేధిత ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు వినియోగిస్తున్న, విక్రయిస్తున్న దుకాణదారులు, హోటల్ యజమానులకు రూ.4600 జరిమానా విధించారు. బట్ట, పేపర్, జనపనార సంచులు ఉపయోగించాలని అవగాహన కల్పించారు. ప్రతి దుకాణదారుడు ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలని లేనిచో షాపులు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ట్రేడ్ లైసెన్స్ చెల్లించని దుకాణదారుల నుంచి రూ.5944 పీజులు అధికారులు వసూలు చేశారు. హోటల్లో కస్టమర్లకు నాణ్యత కూడిన ఆహారాన్ని అందించాలని సూచించారు. దుకాణాల నుంచి వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్ స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, వార్డ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



బిజినెస్

## హైదరాబాద్‌లో విమానాల పండుగ

### ఈ నెల 28 నుంచి 31 వరకు




**హైదరాబాద్ :** మళ్లీ హైదరాబాద్‌లో విమానాల పండుగ రాబోతున్నది. ఈ నెల 28 నుంచి నాలుగు రోజుల పాటు 31 వరకు 'వింగ్స్ ఇండియా 2026' పేరుతో బేగంపేట్ ఎయిర్‌పోర్ట్‌లో నిర్వహించనున్నారు. 'దేశీయ విమానయానం: భవిష్యత్తుకు బాటలు వేయడం..రూపకల్పన నుంచి అమలు వరకు, తయారీ నుంచి నిర్వహణ వరకు, సమ్మిళితత్వం నుంచి ఆవిష్కరణ వరకు, భద్రత నుంచి సుస్థిరత వరకు' అనే నినాదంతో జరిగే ఈ ఏవియేషన్ షోను పౌర విమానయాన మంత్రిత్వశాఖ, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సంయుక్తాధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. నాలుగు రోజులపాటే జరిగే ఈ సదస్సును కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కే రామ్మోహన్ నాయుడు ప్రారంభించనున్నారు. ఈ సదస్సుకు విమానయాన రంగానికి చెందిన దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులు, విమాన తయారీ సంస్థలు హాజరుకానున్నాయి. దేశీయ విమానయాన రంగం రాకెట్ వేగంతో దూసుకుపోతున్నదని, భవిష్యత్తులో విమానాల తయారీ హబ్‌గా భారత్ మారుతున్నదని, అలాగే తయారీ, సేవలు, ఆవిష్కరణలు, సుస్థిర విమానయాన పరిష్కారాల కోసం కీలక కేంద్రంగా ఎదగడమే లక్ష్యంగా ఈసారి ఏవియేషన్ షో జరుగుతున్నదని నిర్వాహకులు వెల్లడించారు. ఈ ఎగ్జిబిషన్‌లో పలు విమానయాన సంస్థలు తమ విమానాలను డిస్‌ప్లే చేయడంతోపాటు ఫ్లైయింగ్, ఏరోబెటిక్ షోస్ కూడా జరగనున్నది. అలాగే అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లు, సీఈవోల రౌండ్‌టేబుల్ సమావేశాలు, బీ2బీ, బీ2జీ మీటింగ్‌లు, ఏవియేషన్ జాబ్ ఫెయిర్, అవార్డు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబోతున్నారు. 20 దేశాలకు చెందిన డెలిగేట్స్, ప్రభుత్వ ఉన్నతాధికారులు కూడా పాల్గొంటున్నారు.

**వింగ్స్ ఇండియాకు రూ.85 లక్షలు**

వింగ్స్ ఇండియా–2026 కార్యక్రమ ఏర్పాట్లకు తెలంగాణ ప్రభుత్వం రూ. 85 లక్షల నిధులను విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విమానయాన రంగాన్ని ప్రోత్సహించేందుకు ఉద్దేశించి ఆసియాలోనే అతిపెద్దదిగా చెప్పబడే ఈ కార్యక్రమంలో ప్రపంచ ప్రఖ్యాత ఏవియేషన్ సంస్థలు పాల్గొనే అవకాశముంది. ఈ సందర్భంగా వ్యూహాత్మక భాగస్వామ్యాలు, పెట్టుబడుల ఆకర్షణతోపాటు ప్రపంచవ్యాప్తంగా అమలవుతున్న మెరుగైన విధానాలను తెలుసుకునే వీలు కలుగుతుంది.

# ఊహించనంతగా పెరుగుతున్న బంగారం




బంగారం ధరలు రోజు రోజుకి అమాంతం పెరిగిపోతూ ఉన్నాయి. ధరల పెరుగుదల చాలామంది పసిడి ప్రియులలో నిరాశను కలిగిస్తున్నాయి. ఇంతకీ గోల్డ్ రేటును ఎవరు నిర్ణయిస్తారనేది చాలామంది తెలుసుకోవాలనుకునే విషయం. ఈ కథనంలో పసిడి ధరలను నిర్ణయించడంలో అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావం ఎంత వరకు ఉంటుంది?, మన దేశంలో గోల్డ్ రేటును ఏఏ అంశాలు ప్రభావితం చేస్తాయనే విషయాలను తెలుసుకుందాం.

బంగారం ధరలను ప్రభావితం చేసే అంతర్జాతీయ అంశాలు

ఎల్‌బీఎంఏ ఫిక్సింగ్: ఎలక్ట్రానిక్ వేలం ప్రక్రియ ద్వారా ఎల్‌బీఎంఏ (లండన్ బులియన్ మార్కెట్ అసోసియేషన్) రోజుకు రెండుసార్లు బెంచ్‌మార్క్ బంగారం ధరలను నిర్ణయిస్తుంది. ఈ ధరలు ప్రపంచ వాణిజ్యం, పెట్టుబడులకు రిఫరెన్స్ పాయింట్‌గా పనిచేస్తాయి. గోల్డ్ ఫ్యూచర్స్ & ట్రేడింగ్ మార్కెట్లు: కమోడిటీ ఎక్స్ఛేంజీ–కామెక్స్ (న్యూయార్క్), షాంఘై గోల్డ్ ఎక్స్ఛేంజ్ (ఎస్‌జీఈ), మల్టీ కామోడిటీ ఎక్స్ఛేంజీ–ఎంసీఎక్స్ (ఇండియా) వంటి ప్రధాన ఫైనాన్షియల్ ఎక్స్ఛేంజీలు బంగారం ధరలను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ట్రేడింగ్ యాక్టివిటీ, ఇన్వెస్టర్ల సెంటిమెంట్, స్పెక్యులేషన్ ఆధారంగా నేరుగా ధరల కదలికలను ప్రభావితం చేస్తాయి. సెంట్రల్ బ్యాంక్ రిజర్వ్ & మానిటరీ పాలసీ: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ), యూఎస్ ఫెడరల్ రిజర్వ్ (ఫెడ్), యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ (ఈసీబీ)తో సహా కేంద్ర బ్యాంకులు గణనీయమైన బంగారు నిల్వలను కలిగి ఉన్నాయి. వారి క్రయవిక్రయాలు ప్రపంచవ్యాప్తంగా బంగారం ధరలను ప్రభావితం చేస్తాయి. ద్రవ్యోల్బణం & ఆర్థిక అనిశ్చితి: బంగారం తరచుగా ద్రవ్యోల్బణం, ఆర్థిక తిరోగమనానికి వ్యతిరేకంగా రక్షణ కవచంగా ఉపయోగించబడుతుంది. ప్రపంచ మార్కెట్లు మాంద్యం, వాణిజ్య వివాదాలు లేదా భౌగోళిక రాజకీయ సంఘర్షణలు వంటి అనిశ్చితిని ఎదుర్కొన్నప్పుడు బంగారం ధరలు పెరుగుతాయి.

**మన దేశంలో బంగారం ధరలను ప్రభావితం అంశాలు**

దిగుమతి సుంకాలు, ప్రభుత్వ నిబంధనలు: భారతదేశంలో బంగారం దిగుమతులపై ఆధారపడుతుంది. ప్రభుత్వం కస్టమ్ సుంకాలు పసిడి ధరను నిర్ణయిస్తాయి. ఇది స్థానిక ధరలను నేరుగా ప్రభావితం చేస్తుంది. పన్ను విధానాల్లో మార్పులు బంగారాన్ని మరింత ఖరీదైనవి లేదా సరసమైనవిగా మారుస్తాయి. కరెన్సీ మారకం రేట్లు: బంగారం అమెరికా డాలర్లలో ట్రేడ్ అవుతుంది కాబట్టి, భారత రూపాయి మారకం రేటులో హెచ్చుతగ్గులు దేశీయ పసిడి ధరలను ప్రభావితం చేస్తాయి. రూపాయి బలహీనపడితే భారతీయ కొనుగోలుదారులకు బంగారం ఖరీదుగా మారుతుంది.

పండుగలు, వివాహాలు: దేశంలో బంగారం పట్ల బలమైన సాంస్కృతిక అనుబంధం ఉంది. ముఖ్యంగా దీపావళి, అక్షయ తృతీయ వంటి పండుగలు, వివాహ సీజన్లలో దీన్ని అధికంగా కొనుగోలు చేస్తారు. ఈ సమయంలో డిమాండ్ పెరగడం వల్ల ధరలు పెరుగుతాయి. దేశీయ సరఫరా, మార్కెట్ ధోరణి: బంగారం స్థానిక లభ్యత, ఆభరణాల రూపకల్పనలో వినియోగదారుల ప్రాధాన్యతలు, బంగారు పెట్టుబడి ఉత్పత్తులలో ఆవిష్కరణలు (ఈటీఎఫ్‌లు, డిజిటల్ బంగారం మొదలైనవి) వివిధ ప్రాంతాల్లో ధరల వ్యత్యాసాలను ప్రభావితం చేస్తాయి.

ఐబీజేఏ: ఐబీజేఏ (ఇండియన్ బులియన్ జ్యువెల్లర్స్ అసోసియేషన్) గ్లోబల్ బెంచ్‌మార్క్‌లు, దేశీయ మార్కెట్ పరిస్థితుల ఆధారంగా రోజువారీ ధరల మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది. రిటైల్ బంగారం ధరలో స్థిరత్వాన్ని నిర్ధారిస్తుంది. గోల్డ్ రేటును ఒక వ్యక్తి లేదా ఒక సంస్థ మాత్రమే నిర్ణయించదు. ఇది అంతర్జాతీయ మరియు దేశీయ కారకాల కలయికతో నిర్ణయించబడుతుంది. కాబట్టి బంగారం ధరలు ఎప్పుడూ స్థిరంగా ఉండవు. అవి ఆర్థిక విధానాలు, ప్రపంచ ఆర్థిక ధోరణులు, వినియోగదారుల ప్రవర్తనల కారణంగా మారుతాయి. అంతర్జాతీయ, దేశీయ కారకాలను అర్థం చేసుకోవడం ద్వారా పెట్టుబడిదారులు, కొనుగోలుదారులు బంగారాన్ని ఎప్పుడు కొనాలి.. ఎప్పుడు అమ్మాలి లేదా పెట్టుబడి పెట్టాలి అనే దానిపై నిపుణుల సలహాతో నిర్ణయాలు తీసుకోవచ్చు.

## డేటా పంచుకోలేం.. కోర్టును ఆశ్రయించిన గూగుల్!




సెర్చ్ ఇంజిన్ దిగ్గజం గూగుల్‌కు, అమెరికా న్యాయస్థానాలకు మధ్య జరుగుతున్న 'గుత్తాధిపత్య' పోరు కొత్త మలుపు తిరిగింది. తమ సెర్చ్ డేటాను చాట్‌జీపీటీ సృష్టికర్త ఓపెన్‌ఏఐ వంటి ప్రత్యర్థి సంస్థలతో పంచుకోవాలన్న కోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ గూగుల్ ఫెడరల్ అప్పీల్స్ కోర్టును ఆశ్రయించింది. అప్పీలుపై తుది నిర్ణయం వచ్చే వరకు ఈ డేటా బదిలీని వాయిదా వేయాలని కంపెనీ కోరింది.

**తీర్పు నేపథ్యం ఏమిటి?**

ఆన్‌లైన్ సెర్చ్ మార్కెట్‌లో గూగుల్ చట్టవిరుద్ధమైన గుత్తాధిపత్యాన్ని ప్రదర్శిస్తోందని 2024లో వాషింగ్టన్ డిస్ట్రిక్ట్ న్యాయమూర్తి అమిత్ మెహతా చారిత్రాత్మక తీర్పునిచ్చారు. యాపిల్, శామ్‌సంగ్ వంటి కంపెనీలకు ఏటా 20 బిలియన్ డాలర్లకు పైగా చెల్లించి, గూగుల్‌ను 'డిఫాల్ట్' సెర్చ్ ఇంజిన్‌గా ఉంచడం ద్వారా పోటీని అణచివేసిందని కోర్టు నిర్ధారించింది. ఈ ఆధిపత్యాన్ని తగ్గించే క్రమంలో గూగుల్ తన సెర్చ్ డేటాను ప్రత్యర్థులకు అందుబాటులో ఉంచాలని న్యాయమూర్తి ఆదేశించారు.

**గూగుల్ వాదన ఏంటి?**

అప్పీలు పెండింగ్‌లో ఉండగానే డేటాను పంచుకుంటే కంపెనీకి చెందిన కీలక వాణిజ్య రహస్యాలు ప్రత్యర్థుల చేతికి వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. 'ప్రజలు గూగుల్‌ను బలవంతంగా కాకుండా, మంచి సేవలు అందిస్తుంది కాబట్టే వాడుతున్నారు' అని గూగుల్ రెగ్యులేటరీ వ్యవహారాల వైస్ ప్రెసిడెంట్ లీ–అన్నే ముల్హోలాండ్ స్పష్టం చేశారు. ఇప్పటికే మార్కెట్‌లో గట్టి పోటీ ఉందని, కోర్టు నిర్ణయం ఆవిష్కరణల స్థాయిని తక్కువ అంచనా వేసిందని కంపెనీ వాదిస్తోంది.

**షరతులకు అంగీకారం.. కానీ!**

గోప్యత, భద్రతా రక్షణలకు సంబంధించిన నిబంధనలను పాటించడానికి సిద్ధమని గూగుల్ తెలిపింది. అయితే డేటా షేరింగ్, సిండికేటెడ్ ఫలితాలు, ప్రకటనల పంపిణీ విషయంలో మాత్రమే స్టే కోరుతోంది.

# ఇటలీ ప్రపంచకప్ జట్టులో సౌతాఫ్రికా ఆటగాడు

స్పోర్ట్స్

భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న టీ20 ప్రపంచకప్ 2026కు ఇటలీ అర్హత సాధించింది. ఈ మెగా టోర్నీకి ఆ జట్టు తొలిసారి క్వాలిఫై అయ్యింది. ఈ టోర్నీ కోసం 15 మంది సభ్యుల జట్టును నిన్న (జనవరి 17) ప్రకటించారు. వేన్ మ్యాడ్సన్ ఈ జట్టుకు నాయకత్వం వహిస్తాడు.

ఈ జట్టులో ఓ ఆసక్తికర ఎంపిక జరిగింది. 2017–21 మధ్యలో సౌతాఫ్రికా జాతీయ జట్టుకు ఆడిన 37 ఏళ్ల జేజే స్మట్స్ ఈ జట్టులో చోటు దక్కించుకున్నాడు. స్మట్స్ సౌతాఫ్రికా తరఫున 6 వన్డేలు, 13 టీ20లు ఆడాడు. స్మట్స్ ఇటీవల జరిగిన వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్–2025లో (ఔజూ) సౌతాఫ్రికా లెజెండ్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఆ టోర్నీలోని ఓ మ్యాచ్‌లో అతను ఏబీ డివిలియర్స్‌తో కలిసి విధ్వంసం సృష్టించాడు. 53 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 85 పరుగులు చేశాడు. కుడి చేతి వాటం ఓపెనింగ్ బ్యాటర్, స్లో లెఫ్ట్ ఆర్మ్ స్పిన్ బౌలర్ అయిన స్మట్స్.. ప్రస్తుతం జరుగుతున్న సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో డర్బన్ సూపర్ జెయింట్స్ తరఫున కూడా ఆడుతున్నాడు. స్మట్స్ ఇటలీ పౌరసత్వం తన భార్య నుంచి సంక్రమించుకున్నాడు. కాగా, ఇటలీ వరల్డ్‌కప్ యూరప్ క్వాలిఫయర్స్‌లో రెండో స్థానంలో నిలవడం ద్వారా ప్రపంచకప్‌కు అర్హత సాధించింది. ఈ విభాగం నుంచి మరో జట్టుగా నెదర్లాండ్స్ ఉంది. ప్రపంచకప్ 2026లో ఇటలీ.. టు టైమ్ ఛాంపియన్స్ ఇంగ్లండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, నేపాల్‌తో పాటు గ్రూప్–సిలో ఉంది.



ఇటలీ జట్టు ఫిబ్రవరి 9న బంగ్లాదేశ్ మ్యాచ్‌తో టీ20 వరల్డ్‌కప్ అరంగేట్రం చేయనుంది. కోల్‌కతా వేదికగా ఈ మ్యాచ్ జరునుంది. అనంతరం ఈ జట్టు ఫిబ్రవరి 12న ముంబైలో నేపాల్‌తో తలపడుతుంది.

**టీ20 ప్రపంచకప్ 2026కు ఇటలీ జట్టు..**

వేన్ మాడ్సెన్ (కెప్టెన్), మార్కస్ కాంపోపియానో, జియాన్ పియరో మీడే, జైన్ అలీ, అలీ హసన్, క్రిషన్ జార్జ్, హ్యారీ మానెంటి, ఆంథోనీ మోస్కా, జస్టిన్ మోస్కా, సయ్యద్ నఖ్వీ, బెంజమిన్ మానెంటి, జస్ప్రీత్ సింగ్, జేజే స్మట్స్, గ్రాంట్ స్టీవర్ట్, థామస్ డ్రాకా.

## ఇటలీ జట్టులో దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్.. అన్నదమ్ములకు వరల్డ్‌కప్ బెర్తు..!




పొట్టి ప్రపంచకప్ పోటీలకు తొలిసారి అర్హత సాధించిన ఇటలీ పెద్ద జట్లకు షాకిచ్చేందుకు సిద్ధమవుతోంది. భారత్, శ్రీలంక వేదికగా ఫిబ్రవరి 7వ తేదీ నుంచి మొదలవ్వనున్న మెగాటోర్నీ కోసం ఆ దేశ బోర్డు స్క్వాడ్‌ను ప్రకటించింది. వెనే మ్యాడ్‌సెన్ కెప్టెన్‌గా 15 మందితో కూడిన బృందాన్ని ఆదివారం సెలెక్టర్లు వెల్లడించారు. అయితే.. క్వాలిఫయర్స్‌లో ఇటలీని సమర్థంగా నడిపించి.. ప్రపంచకప్ బెర్తు కట్టబెట్టిన జో బర్న్స్‌కు మాత్రం స్క్వాడ్‌లో చోటు దక్కలేదు. మొదటిసారి టీ20 ప్రపంచకప్ ఆడబోతున్న ఇటలీ పటిష్టమైన స్క్వాడ్‌తో వస్తోంది. భారత్, శ్రీలంక పరిస్థితులకు తగ్గట్టుగా.. కాంబినేషన్లను సరిచూసుకున్న ఇటలీ వెనే మ్యాడ్‌సెన్ నేతృత్వంలో వరల్డ్‌కప్ బరిలోకి దిగనుంది. ఆదివారం ప్రకటించిన స్క్వాడ్‌లో దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ జేజే స్మట్స్(జీజీ ూఎబ్ం)కు చోటు దక్కింది. ఇక అన్నదమ్ములు హ్యారీ మనేటి, బెంజమిన్ మనేటిలను తీసుకున్నారు సెలెక్టర్లు.

ఇటలీ స్క్వాడ్ : వెనే మ్యాడ్‌సెన్(కెప్టెన్), మార్కస్ కంపోపియానో(వికెట్ కీపర్), గియాన్ పీరో మీడె, జియాన్ అలీ, అలీ హసన్, క్రిషాన్ జార్జ్, హ్యారీ మనేటి, ఆంథోని మొస్కా, సయ్యద్ నఖ్వీ, బెంజమిన్ మనేటి, జస్ప్రీత్ సింగ్, జేజే స్మట్స్, గ్రాంట్ స్టెవార్ట్, థామస్ డ్రాకా,

ఐసీసీ నిర్వహించే ఒక్క ప్రపంచకప్ అయినా ఆడాలనుకున్న ఇటలీ కల త్వరలోనే సాకారం కానుంది. షెడ్యూల్ ప్రకారం గ్రూప్ సీలోని ఇటలీ ఫిబ్రవరి 9న బంగ్లాదేశ్‌తో తలపడనుంది. అనంతరం.. ఫిబ్రవరి 12న నేపాల్‌తో, ఫిబ్రవరి 16న ఇంగ్లండ్‌తో, ఫిబ్రవరి 19న వెస్టిండీస్‌తో మ్యాడ్‌సెన్ బృందం ఢీకొననుంది.

## బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు మరో షాక్..




టీ20 ప్రపంచకప్–2026లో పాల్గొనేందుకు తమ జట్టును భారత్‌కు పంపబోమని మొండి పట్టుతో ఉన్న బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు మరో భారీ షాక్ తగిలింది. బీసీబీ తాజాగా చేసిన 'గ్రూప్ స్వాపింగ్' ప్రతిపాదనను క్రికెట్ ఐర్లాండ్ నిర్మొహమాటంగా తిరస్కరించింది. తమ లీగ్ మ్యాచ్‌లను శ్రీలంకలోనే ఆడుతామని ఐరిష్ క్రికెట్ బోర్డు స్పష్టం చేసింది. ఈ మెగా టోర్నీలో బంగ్లాదేశ్ గ్రూపు–సిలో ఉంది. షెడ్యూల్ ప్రకారం బంగ్లా జట్టు తమ గ్రూపు మ్యాచ్‌లను కోల్‌కతా, ముంబై వేదికలగా ఆడాల్సి ఉంది. అయితే భద్రతా కారణాలను సాకుగా చూపిస్తూ ఈ మెగా టోర్నీ కోసం భారత్‌కు రాబోమని బంగ్లాదేశ్ పట్టుబడుతోంది. తాజాగా శనివారం ఢాకాలో ఐసీసీ ప్రతినిధి బృందం, బీసీబీ అధికారుల మధ్య సుదీర్ఘ చర్చలు జరిగాయి. భారత్‌లో కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తామని ఐసీసీ హామీ ఇచ్చినా, బంగ్లాదేశ్ ప్రభుత్వం, బోర్డు మాత్రం వెనక్కి తగ్గడం లేదు. ఈ భేటిలో బంగ్లా క్రికెట్ బోర్డు ఐసీసీ ముందు మరో సరికొత్త ప్రతిపాదనను ఉంచింది. గ్రూప్–బిలో ఉన్న ఐర్లాండ్‌తో తమ గ్రూపును మార్పు చేయాలంటూ ఐసీసీని బీసీబీ కోరింది. ఐర్లాండ్‌తో గ్రూప్ స్వాపింగ్ చేసుకుంటే లీగ్ దశ మ్యాచ్‌లన్నింటినీ శ్రీలంకలో ఆడవచ్చని బంగ్లాదేశ్ భావించింది. కానీ అందుకు ఐర్లాండ్ నో చెప్పడంతో కథ మళ్లీ మొదటికే వచ్చింది. ఇదే విషయంపై ఐర్లాండ్ క్రికెట్ బోర్డు అధికారి ఒకరు మాట్లాడుతూ.. "మేము మొదట నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారమే ఆడతాం. గ్రూప్ స్టేజ్ మొత్తం శ్రీలంకలోనే జరుగుతుంది" అని చెప్పుకొచ్చారు. కాగా ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను ఐపీఎల్ నుంచి విడుదల చేయడంతో ఈ వివాదం మొదలైంది. ఒకవేళ టోర్నీలో పాల్గొనేందుకు బంగ్లాదేశ్ జట్టు భారత్‌కు రాకపోతే పాయింట్లను కోల్పోవల్సి ఉంటుంది.

ధర్మఘంట

# ఓవర్సీస్‌లో మెగా రికార్డ్.. 'మన శంకర వరప్రసాద్ గారు'తో చిరంజీవి కెరీర్ బెస్ట్!

మెగాస్టార్ చిరంజీవి బాక్సాఫీస్ వద్ద తన స్టామినాను మరోసారి నిరూపిస్తున్నారు. ఆయన కథానాయకుడిగా నటించిన 'మన శంకర వరప్రసాద్ గారు' అన్ని ఏరియాల్లోనూ అద్భుతమైన వసూళ్లతో దూసుకుపోతోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు ఓవర్సీస్ మార్కెట్లలో కూడా ఈ చిత్రం సాలిడ్ రన్ కొనసాగిస్తూ సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. విడుదలైన ఆరు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ పూర్తి చేసుకున్న ఈ సినిమా ఇప్పటికే లాభాల బాట పట్టింది. మేకర్స్ వెల్లడించిన వివరాల ప్రకారం, కేవలం ఆరు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.261 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లు సాధించింది. ఆదివారం వసూళ్లు కలుపుకొని ఈ చిత్రం రూ.300 కోట్ల మార్క్‌ను కూడా టచ్ చేసినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఓవర్సీస్‌లో ముఖ్యంగా యూఎస్ మార్కెట్‌లో 'మన శంకర వరప్రసాద్ గారు' సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమా వి3 మిలియన్ల మైలురాయిని అధిగమించింది. దీంతో చిరంజీవి కెరీర్‌లోనే నార్త్ అమెరికాలో అత్యధిక వసూళ్లు రాబట్టిన చిత్రంగా ఇది నిలిచింది. ఈ విషయాన్ని మేకర్స్ సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించారు. ఇప్పటివరకు మెగాస్టార్ ఓవర్సీస్‌లో హయ్యెస్ట్ గ్రాస్ సాధించిన సినిమాగా 'సైరా నరసింహారెడ్డి' (వి2.7 మిలియన్లు) ఉండగా, ఇప్పుడు ఆ రికార్డును 'మన శంకర వరప్రసాద్ గారు' బ్రేక్ చేసింది. ప్రస్తుతం ఉన్న ట్రెండ్ చూస్తుంటే, ఈ సినిమా పూర్తి రన్‌లో మరిన్ని రికార్డులు సృష్టించే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. సంక్రాంతి సీజన్‌లో విడుదలై, కంటెంట్‌తో పాటు చిరంజీవి మాస్ ఇమేజ్‌ను పూర్తిగా క్యాష్ చేసుకుంటూ 'మన శంకర వరప్రసాద్ గారు' టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద మెగా విజేతగా నిలుస్తోంది.








# మృణాల్- ధనుష్ పెళ్లి వార్తల వెనుక అసలు కథ.. రూమర్స్‌కు ఫుల్ స్టాప్

సినీ ఇండస్ట్రీలో ఒక పుకారు మొదలైతే అది ఎంత వేగంగా వ్యాపిస్తుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తాజాగా అలాంటి ఒక రూమర్ సోషల్ మీడియాను హోరెత్తిస్తోంది. బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్, కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ త్వరలో వివాహం చేసుకోబోతున్నారనే వార్తలు కొన్ని రోజులుగా నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. వాస్తవానికి వీరిద్దరూ కలిసి పబ్లిక్ ఈవెంట్స్‌లో అరుదుగా మాత్రమే కనిపించారు. అయినా సరే, అదే ఆధారంగా ఇద్దరి మధ్య సన్నిహిత బంధం ఉందంటూ కథనాలు మొదలయ్యాయి. ఇక ఫిబ్రవరి 14న పెళ్లి అంటూ డేట్ కూడా ఫిక్స్ చేసి సోషల్ మీడియాలో ప్రచారం జరగడంతో ఈ రూమర్ మరింత బలపడింది. ఇందుకు తోడు మృణాల్ సోషల్ మీడియాలో షేర్ చేసే పోస్టులకు తరచూ తమిళ పాటలు జత చేయడం కూడా ఈ ఊహాగానాలకు కారణమైంది. ఆమె తమిళ ఇండస్ట్రీకి దగ్గరవుతోందని, అందుకే ధనుష్‌తో రిలేషన్ ఉందని కొందరు నెటిజన్లు వ్యాఖ్యానించడంతో విషయం మరింత వైరల్‌గా మారింది. ధనుష్ ఎప్పటిలాగే ఇలాంటి వార్తలపై స్పందించకుండా తన సినిమాలపైనే దృష్టి పెట్టారు. అయితే పెళ్లి వార్తలు హద్దు దాటడంతో మృణాల్ టీమ్ రంగంలోకి దిగింది. తాజాగా ఆమె టీమ్ విడుదల చేసిన ప్రకటనలో ఈ రూమర్స్‌కు పూర్తిగా చెక్ పెట్టింది. "మృణాల్ ధనుష్ పెళ్లి గురించి వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు. ఫిబ్రవరి 14న మృణాల్ వివాహం చేసుకోవడం లేదు. ప్రస్తుతం ఆమె వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఒక సినిమా త్వరలో రిలీజ్‌కు సిద్ధమవుతుండగా, మరో సినిమా షూటింగ్‌లో ఉంది. ఇలాంటి సమయంలో పెళ్లి అన్న వార్తలకు లాజిక్ లేదు. ఆధారాలు లేని పుకార్లను నమ్మవద్దు" అని స్పష్టం చేసింది. అటు ధనుష్‌కు సన్నిహితులు కూడా ఇదే విషయాన్ని వెల్లడించారు. ఈ వార్తలు పూర్తిగా ఫేక్ అని, ఎలాంటి వాస్తవం లేదని కొట్టిపారేశారు. దీంతో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న పెళ్లి రూమర్స్‌కు అధికారికంగా బ్రేక్ పడినట్టే. మొత్తానికి, అభిమానులను గందరగోళానికి గురిచేసిన ఈ కథనాలన్నీ కేవలం ఊహాగానాలేనని తేలింది. ప్రస్తుతం మృణాల్, ధనుష్ ఇద్దరూ తమ తమ కెరీర్‌లపై ఫోకస్ పెట్టారని స్పష్టమవుతోంది. ఇక వీరి పెళ్లి గురించి మళ్లీ ఎలాంటి వార్తలు వస్తాయా? లేదా అన్నది కాలమే నిర్ణయించాలి.

# ధనుష్ సినిమాపై రూ. 84 కోట్ల నష్టపరిహారం..



కోలీవుడ్ నటుడు ధనుష్, బాలీవుడ్ హీరోయిన్ కృతి సనన్ జంటగా నటించిన రొమాంటిక్ డ్రామా మూవీ 'తేరే ఇష్క్ మే' వివాదంలో చిక్కుకుంది. తెలుగులో 'అమర కావ్యం' పేరుతో ఈ మూవీ రిలీజ్ అయిన విషయం తెలిసిందే. నవంబర్ 28న మొదట హిందీలో థియేటర్స్‌లోకి వచ్చిన ఈ చిత్రంపై ఈరోస్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ముంబై కోర్టును ఆశ్రయించింది. ఈ మూవీ దర్శకుడు, నిర్మాత ఆనంద్ ఎల్. రాయ్‌పై నష్టపరిహారం కోసం కోర్టు మెట్లు ఎక్కిందని బాలీవుడ్‌లో కథనాలు వస్తున్నాయి. 'తేరే ఇష్క్ మే' విడుదల సమయంలో 'రాంఝణా' చిత్రానికి సీక్వెల్ అని ప్రచారం చేశారు. ఇదే వారికి చిక్కులు తెచ్చింది. ధనుష్, దర్శకుడు ఆనంద్ ఎల్. రాయ్ కాంబినేషన్‌లో 'రాంఝణా' (=ఝుఅయిష్ఝుఅఝు) చిత్రాన్ని 2013లో తెరకెక్కించారు. రూ. 35 కోట్ల బడ్జెట్‌తో ఈరోస్ ఇంటర్నేషనల్ సంస్థ ఈ మూవీని నిర్మించింది. బాక్సాఫీస్ వద్ద రూ. 105 కోట్లు రాబట్టి రికార్డ్ క్రియేట్ చేసింది. దీంతో ఈ చిత్ర యూనిట్‌కు మంచి ఇమేజ్ వచ్చింది. ఈ చిత్రానికి సీక్వెల్ అంటూ తేరే ఇష్క్ మే చిత్రాన్ని మేకర్స్ పబ్లిసిటీ చేసుకున్నారు. దీనిని ఈరోస్ సంస్థ తప్పుబట్టింది. తమ ప్రమేయం లేకుండా సీక్వెల్ అని ఎలా ప్రకటిస్తారంటూ ముంబై కోర్టును ఆశ్రయించింది. 'రాంఝణా' సినిమాకు సీక్వెల్ అని చెప్పుకుని భారీగా లాభపడ్డారని ఆ సంస్థ పేర్కొంది. ఆనంద్ ఎల్. రాయ్ చర్యల వల్ల తమ సినిమా ఇమేజ్ దెబ్బతిందని, అందుకు గాను రూ. 84 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని ఈరోస్ కోరింది. 'రాంఝణా' సినిమాకు ఆనంద్ ఎల్. రాయ్ కేవలం దర్శకుడు మాత్రమేనని ఆ మూవీకి సంబంధించిన పూర్తి హక్కులు తమ వద్దే ఉన్నాయని ఈరోస్ చెప్పింది. తమ ప్రమేయం లేకుండా 'రాంఝణా' చిత్రానికి సీక్వెల్ అంటూ 'తేరే ఇష్క్ మే' చిత్రాన్ని ప్రమోట్ చేసుకున్నారని ఆ సంస్థ ఆరోపించింది. మరీ ముఖ్యంగా, తేరే ఇష్క్ మే టీజర్‌లో 'ఫ్రమ్ ది వరల్డ్ ఆఫ్ రాంఝణా, చవరల్డ్ ఆఫ్ రాంఝనా' వంటి హ్యాష్ ట్యాగ్‌లు ఉపయోగించబడ్డాయని ఈరోస్ హైలైట్ చేసింది. ప్రస్తుతానికి, తేరే ఇష్క్ మే నిర్మాతలు స్పందించలేదు.

# దుల్కర్ సల్మాన్ ఆకాశంలో ఒ ఒక తార టీం క్రేజీ న్యూస్.. హీరోయిన్ ఫస్ట్ లుక్, గ్లింప్స్ టైం ఫిక్స్




మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్ బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో పవన్ సాదినేని దర్శకత్వంలో నటిస్తోన్న ఆకాశంలో ఒక తార ఒకటి. ఇప్పటికే రిలీజ్ చేసిన టైటిల్, ఫస్ట్ లుక్‌కు మంచి స్పందన వస్తోంది. చాలా రోజుల తర్వాత ఆకాశంలో ఒక తార చిత్రం హెడ్‌లైన్స్‌లో నిలిచింది. మేకర్స్ ఫైనల్‌గా హీరోయిన్ ఎవరనేది అధికారికంగా క్లారిటీ ఇవ్వనున్నారు. రేపు ఉదయం 11 గంటలకు హీరోయిన్‌ను ఫస్ట్ లుక్‌ను విడుదల చేయనున్నట్టు ప్రీ లుక్ ఒకటి షేర్ చేశారు. ఈ మూవీతో సాత్విక వీరవల్లి డెబ్యూ ఇస్తోంది. ఫస్ట్ లుక్‌తోపాటు గ్లింప్స్ కూడా లాంచ్ చేయనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. ఈ చిత్రంలో శృతిహాసన్ ప్రముఖ పాత్రలో నటిస్తోంది. తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానున్న ఈ చిత్రాన్ని లైట్ బాక్స్, స్వప్నా సినిమాస్, వైజయంతీ మూవీస్, గీతా ఆర్ట్స్ పై సందీప్ గున్నం, రమ్య గున్నం నిర్మిస్తున్నారు.

Printed, Published, Owned by & Editor: MEDE SHANTHI KUMAR, Printed at SPOORTHI PRINTERS, Published From SPOORTHI PUBLICATIONS,
# : 7-8-94/2, Sri Nagar Colony, Panagal Road, Nalgonda, Telangana - 508001, # : F-7, Cherukuri Mini Towers, Road No.4, Jadges colony, Vanasthalipuram, Hyderabad-500070.
epaper.dharmaganta.com, www.dharmaganta.com, dharmagantasp@gmail.com, +919440994108, +919885826108, +919440828108

# తెలంగాణ సామాజిక విప్లవ విజయాలు!

తెలంగాణ ప్రాంత చరిత్రలో సామాజిక విప్లవకారులు ప్రధానంగా 1946–1951 మధ్య జరిగిన సాయుధ రైతాంగ పోరాటంతో ముడిపడి ఉన్నారు. ఇది నిజాం రాజుల ఫ్యూడల్ వ్యవస్థ,రజాకర్ల అరాచకాలు మరియు సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం.ఈ విప్లవకారులు ప్రధానంగా కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు, రైతులు మరియు సామాజిక సంస్కర్తల రూపంలో కనిపిస్తారు.వారు భూసంస్కరణలు,వెట్టి చాకిరీ నిర్మూలన మరియు ప్రజల సామాజిక చైతన్యాన్ని లక్ష్యంగా చేసుకొని విప్లవోద్యమాన్ని నడిపించారు.

తెలంగాణ సామాజిక విప్లవకారులు ఎవరు?

తెలంగాణ సాయుధ పోరాటం కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) నాయకత్వంలో జరిగింది.వారిలో ప్రముఖంగా తెలంగాణ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య, 1946 జూలై 4న విసునూర్‌లో దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి గుండాల చేతిలో మరణించాడు. ఇది తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమానికి అగ్గి రాజేసింది.ఆంధ్ర మహాసభ నాయకుడు,భూసంస్కరణలు మరియు రైతుల హక్కుల కోసం పోరాడిన రవి నారాయణ రెడ్డి పోరాటానికి కీలక పాత్ర వహించాడు.ఆంధ్రా ప్రాంతానికి చెందిన పుచ్చలపల్లి సుందరయ్య కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడుగా తెలంగాణ ఉద్యమాన్ని నడిపించాడు.ఆ పోరాటం గురించి పుస్తకాలు రాశాడు.సిపిఐ నాయకుడుగా చంద్ర రాజేశ్వరరావు సాయుధ పోరాటాన్ని సమన్వయం చేశాడు.మల్లు స్వరాజ్యం మరియు ఆరుట్ల కమలాదేవి మహిళా విప్లవకారులుగా రైతులను సమీకరించి పోరాడారు.కాళోజి నారాయణరావు మరియు దాశరథి రంగాచార్య వంటి కవులు,తమ రచనలతో ప్రజలను చైతన్యం చేశారు. సురవరం ప్రతాపరెడ్డి సామాజిక సంస్కర్తగా ఆంధ్ర మహాసభ ద్వారా ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లాడు.బొమ్మగాని



ధర్మభిక్షం,మాడపాటి హనుమంతరావు,షోయబుల్లాఖాన్ లాంటివారు,రైతులు, శ్రామికులు మరియు అణగారిన వర్గాల నుండి వచ్చినవారు. వీరంతా తెలంగాణ సామజిక విప్లవ చైతన్యపు రథసారధులుగా మారి,వారు ఎంచుకున్న మార్గంలో సాయుధ పోరాట మార్గాన్ని ముందుకు తీసుకెళ్లారు.వీరి సారథ్యంలో నిజాం పాలనలోని ఫ్యూడల్ దేశ్‌ముఖులు,జమీందార్లు మరియు రజాకర్ల అరాచకాలకు వ్యతిరేకంగా రైతులు ఆయుధాలు పట్టారు. ముఖ్య లక్ష్యాలుగా భూసంస్కరణలు వారంతా భూమి లేని రైతులకు భూమి పంపిణీ చేయడం,వెట్టి చాకిరీని నిర్మూలించడం, ప్రజలను బలవంతంగా కూలీలు చేయడం ఆపడం,మత మార్పిడులు కట్టడి చేయడం, అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడటం వంటివి ప్రధాన లక్ష్యాలుగా చేసుకుని ప్రజలను చైతన్యం చేశారు.ఈ విప్లవ ఉద్యమం నల్గొండ,వరంగల్, ఖమ్మం,మహబూబ్‌నగర్ మొదలైన జిల్లాల్లో విస్తృతంగా వ్యాపించింది.కమ్యూనిస్ట్ పార్టీ ద్వారా గ్రామ సమితులు ఏర్పాటు చేసి,ప్రజా రాజ్యాలు స్థాపించారు.ఇదంతా అంతర్జాతీయ కమ్యూనిస్ట్ ఉద్యమాల ప్రభావంతో జరిగింది. ప్రజలను సామాజికంగా చైతన్యం చేయడంలో విప్లవకారులు గణనీయమైన విజయం సాధించారు.అయితే అది పూర్తి విప్లవ లక్ష్యాలు సాధించలేదు.

**సామజిక విప్లవ విజయాలు**

దాదాపు 4,000 మంది ప్రాణాలు కోల్పోయినా,ఉద్యమం నిజాం రాజ్యాన్ని బలహీనపరిచింది. 1948 సెప్టెంబర్‌లో భారత సైన్యం చర్య (పోలీస్ యాక్షన్) ద్వారా హైదరాబాద్ రాష్ట్రం భారత్‌లో విలీనమైంది.భూ సంస్కరణలు జరిగి,వెట్టి వ్యవస్థ రద్దయింది.ప్రజలలో సామాజిక సమానత్వం,హక్కుల గురించి చైతన్యం తెచ్చిన పోరాటం 1951లో ముగిసింది.1952 జరిగిన ఎన్నికల్లో ఆ పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించిన కమ్యూనిస్టులు గ్రామీణ ప్రాంతాల్లో గణనీయమైన విజయం సాధించారు.కానీ, తర్వాత కాలంలో కమ్యూనిస్ట్ వ్యవస్థ ప్రజల్లో పూర్తిగా పట్టు సాధించలేకపోయినా,పట్టణ ప్రాంతాల్లో ప్రభావం తక్కువగా ఉన్నప్పటికీ ఇది తెలంగాణలో సామాజిక మార్పులకు బీజాలు వేసి,తరువాతి ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చింది.తెలంగాణ సామాజిక విప్లవకారులు దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా సాయుధ మార్గాన్ని ఎంచుకుని,ప్రజలను చైతన్యం చేయడంలో గణనీయ విజయం సాధించారు.వారి త్యాగాలు భారత చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయాయి.ఈ ఉద్యమ నేపథ్యం తెలంగాణ సామాజిక న్యాయం కోసం జరిగే పోరాటాలకు మార్గదర్శకంగా మారింది.

గంట సోమన్న,సీనియర్ జర్నలిస్ట్.

## చిన్న రైతుల అభివృద్ధికి (అగ్రికనెక్ట్) వ్యవసాయ అనుసంధానం

# ప్రపంచ బ్యాంక్ గ్రూప్ కీలక కార్యక్రమం

ధర్మఘంట, జనవరి 18, న్యూఢిల్లీ:

చిన్న రైతుల వ్యవసాయాన్ని ఆధునికీకరించి, ఉపాధి అవకాశాలను విస్తరించడంతో పాటు ప్రపంచ ఆహార భద్రతను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రపంచ బ్యాంక్ గ్రూప్ ప్రారంభించిన ప్రతిష్టాత్మక కార్యక్రమం వ్యవసాయ అనుసంధాన విధానం (అగ్రికనెక్ట్).

ప్రపంచవ్యాప్తంగా సుమారు 500 మిలియన్ల కుటుంబ ఆధారిత చిన్న రైతులు ప్రపంచానికి అవసరమైన ఆహారంలో మెజారిటీ భాగాన్ని ఉత్పత్తి చేస్తున్నప్పటికీ, వారిలో చాలామంది పేదరికంలోనే జీవిస్తున్నారు. మార్కెట్లకు సరైన ప్రాప్తి లేకపోవడం, ఆర్థిక సహాయం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వనరులు మరియు ఆధునిక సాంకేతికతల కొరత వంటి సమస్యలు రైతుల అభివృద్ధికి అడ్డంకులుగా నిలుస్తున్నాయి.



ప్రభుదాస్ గండమళ్ళ
ఎకనామిక్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ మరియు ప్రపంచ బ్యాంకు సివిల్ సొసైటీ పాలసీ ఫోరమ్ సభ్యుడు, వాషింగ్టన్ డి.సి, అమెరికా.
9441464767 ; 9390381267

రాబోయే పది సంవత్సరాల్లో 1.2 బిలియన్ యువత ఉద్యోగ వయస్సుకు చేరుకోనుండగా, 2050 నాటికి ప్రపంచానికి 30 శాతం అధిక ఆహారం అవసరం కానుంది. ఈ నేపథ్యంలో వ్యవసాయ రంగాన్ని అవకాశాల కేంద్రంగా మార్చడం అత్యవసరమని ప్రపంచ బ్యాంక్ గ్రూప్ స్పష్టం చేసింది.

ఈ లక్ష్య సాధన కోసం ప్రపంచ బ్యాంక్ గ్రూప్ తన వ్యవసాయ వ్యాపార రంగంలో వార్షిక పెట్టుబడిని 9 బిలియన్ అమెరికన్ డాలర్లకు రెట్టింపు చేయనున్నట్లు ప్రకటించింది. అగ్రికనెక్ట్ కార్యక్రమం ద్వారా రైతులకు మార్కెట్ అనుసంధానం, ఆర్థిక నైపుణ్యాభివృద్ధి అవకాశాలు అందించనున్నారు.

ఈ కార్యక్రమం భాగస్వాములను సమీకరించి చర్యలు చేపట్టేందుకు మూడు కీలక స్తంభాల ద్వారా పని చేస్తోంది. అవి విధాన సవరణలు, భౌతిక మరియు మానవ మూలధన అభివృద్ధి, మూలధన సక్రియత. వీటి ద్వారా రైతులకు మార్కెట్ అనుసంధానం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక మద్దతు మరియు పెట్టుబడుల అవకాశాలు కల్పించనున్నారు.

ప్రపంచవ్యాప్తంగా సుమారు 500 మిలియన్ల చిన్న రైతులు ఆహార ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, రాబోయే పదేళ్లలో 1.2 బిలియన్ యువత ఉద్యోగ వయస్సుకు చేరుకోనుందని, అలాగే 2050 నాటికి 30 శాతం అధిక ఆహారం అవసరం కానుందని ప్రపంచ బ్యాంక్ గ్రూప్ నేడు ధర్మఘంట'తో మాట్లాడుతూ అభిప్రాయపడింది. ఈ సవాళ్లను అవకాశాలుగా మార్చేందుకు అగ్రికనెక్ట్ కీలక పాత్ర పోషించనుందని పేర్కొంది.

ఈ వ్యవసాయ అనుసంధాన కార్యక్రమం రైతుల ఆదాయాలను పెంచడమే కాకుండా, గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలను సృష్టించి, దీర్ఘకాలికంగా ప్రపంచ ఆహార భద్రతకు దోహదపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అభివృద్ధిలో ఓబీసీ ఉద్యోగుల పాత్ర అమోఘం







## సంఘటిత శక్తి ద్వారానే సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం


## ఓబీసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శంకర్

ధర్మఘంట జనవరి18 కరీంనగర్:

సంఘటితంగా ఉండడం ద్వారానే సమస్యల పరిష్కార సాధనకు మార్గం సులభతరం అవుతుందని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఓబిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శంకర్ అన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అత్యధిక శాఖలతో రాష్ట్రంలోనే అతిపెద్ద రెండవ బ్యాంకుగా అవతరించిందని,గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలు అందించడంలో ముందువరసలో నిలిచిందని తెలిపారు.బ్యాంకు సాధిస్తున్న విజయాలలో ఓబీసీ ఉద్యోగుల పాత్ర మరువరానిదని ఆయన చెప్పారు.తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఓబిసి వెల్ఫేర్ అసోసియేషన్ కరీంనగర్, జగిత్యాల రీజియన్ల ఉద్యోగుల సమావేశం ఆదివారం స్థానిక భగత్ నగర్ లోని వారాహి బాంకెట్ హాల్ లో సంగం ప్రాంతీయ కార్యదర్శి ఆలేటి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశంలో బ్యాంక్ ఓబిసి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.దేవేందర్,కార్యనిర్వాహక అధ్యక్షుడు కొండపల్కల వేణుమాధవ్,బండారి శ్రీనివాస్, ఉప ప్రధాన కార్యదర్శులు వై.నవీన్ కుమార్,బాదినేని సుధాకర్, వ్యవహారాల కార్యదర్శి డి.శ్రీనివాస్,ప్రాంతీయ కార్యదర్శులు ఆలేటి రమేష్, వానరాస వెంకటేష్,కోశాధికారి రాజేష్ ఖన్నా,కార్యవర్గ సభ్యుడు కిరణ్ ప్రశాంత్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కరీంనగర్,జగిత్యాల రీజియన్ల పరిధిలోని బ్యాంకు శాఖలలో వివిధ హోదాలలో పని చేస్తున్న ఓబీసీ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ఈ సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఓబీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఈ సంఘం ఒక వారధిలా పనిచేస్తున్నదని చెప్పారు.ఉద్యోగుల సంక్షేమం కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఉద్యోగులు,వివిధ విభాగాల సిబ్బంది బదిలీలు,పదోన్నతులు, బ్యాంక్ రోజువారీ వ్యవహారాలలో ఎదురవుతున్న ఇబ్బందులు వాటి పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలు,బ్యాంకు యాజమాన్యంతో వివిధ అంశాలపై జరపాల్సిన సంప్రదింపుల గురించి ఈ సమావేశంలో చర్చించారు. యూనియన్ కేంద్ర కమిటీ నాయకులు రావుల సంతోష్ కుమార్,రవికుమార్, పి.దేవేందర్,కె.కోటయ్య, బి.సుధాకర్,డి.శ్రీనివాస్,తాళ్ల కృష్ణప్రియ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదం

## సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య




ధర్మఘంట జనవరి 18 సూర్యాపేట

అరైవ్-అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సూర్యాపేట పట్టణ, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ సిఐ వెంకటయ్య వాహనదారులను ఉద్దేశించి మాట్లాడుతూ మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదకరమే కాదు నేరమని, అలాంటి వారికి జైలు శిక్షలు తప్పవని హెచ్చరించారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం మత్తు వల్ల ఎదుటివారి కూడా ప్రాణాపాయస్థితి ఏర్పడుతుందని,ప్రతి ఒక్కరూ నిబంధనల మేరకు పోలీసు సూచనలను పాటించాలన్నారు.అనంతరం ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో నిత్యం మద్యం మత్తు తనిఖీలు నిర్వహిస్తూ కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు.

## మారిన రిజర్వేషన్లతో నేతల లెక్కలు తారుమారు

మోత్కూరులో వైస్ పదవి కోసం ఆశావహుల హోరాహోరీ




**ధర్మఘంట జనవరి 18 మోత్కూరు:** యాదాద్రి భువనగిరి జిల్లాలోని మోత్కూరు మున్సిపాలిటీలో ఎన్నికల రాజకీయాలు కొత్త మలుపు తిరిగాయి.మున్సిపల్ రిజర్వేషన్లు అధికారికంగా ఖరారు కావడంతో,ఇప్పుడు అందరి దృష్టి వైస్ చైర్మన్ పదవిపైనే నిలిచింది.చైర్మన్ పదవి ఎస్సీ మహిళకు రిజర్వ్ కావడంతో,ఇతర సామాజిక వర్గాలకు చెందిన సీనియర్ నేతలు,రాజకీయంగా బలమైన అభ్యర్థులు వైస్ చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. ముఖ్యంగా ఒకటో వార్డు జనరల్ కావడంతో,ఈ స్థానంలో గెలిచి మున్సిపాలిటీలో కీలకమైన వైస్ చైర్మన్ హోదా అనుభవించాలని ఆశావహులు గట్టి ప్రయత్నాలు మొదలుపెట్టారు.గతంలో చైర్మన్ రేసులో ఉంటామని భావించిన వారు కూడా ఇప్పుడు రిజర్వేషన్ల మార్పుతో వైస్ చైర్మన్ పదవిపైనే కన్నేశారు.ఈ నేపథ్యంలోనే పట్టణ రాజకీయాల్లో ఒకటో వార్డు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారింది.జనరల్ కేటగిరీ కావడంతో ఇక్కడ పోటీ చేసేందుకు ఆశావహుల సంఖ్య భారీగా పెరిగింది.పార్టీల పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న అభ్యర్థులు,తమకే ఈ అవకాశం ఇవ్వాలని ఒత్తిడి పెంచుతున్నారు.చైర్మన్ పదవి ఎస్సీ మహిళకు కేటాయించిన నేపథ్యంలో,పాలనలోనూ,రాజకీయ నిర్ణయాల్లోనూ వైస్ చైర్మన్ పాత్ర కీలకంగా మారుతుందని భావిస్తున్న నేతలు,ఈ పదవి కోసం నువ్వా నేనా అన్నట్లుగా పోటీ పడుతున్నారు.రెండో వార్డులో గెలిచిన వారు చైర్మన్ అవుతారని ప్రచారం జరుగుతుండగా,ఒకటో వార్డు అభ్యర్థులు వైస్ చైర్మన్ రేసులో ముందుంటారనే చర్చ జోరుగా సాగుతోంది.పార్టీల పెద్దలు కూడా పెరుగుతున్న ఆశావహుల సంఖ్యను చూసి తలలు పట్టుకుంటున్నారు.జనరల్ వార్డుల్లో పోటీని తగ్గించి, సమర్థులైన అభ్యర్థులను ఎంపిక చేయడం వారికి సవాలుగా మారింది.ఇప్పటికే ఆశావాహుల నుంచి పేర్లు సేకరించి వడపోత కార్యక్రమం మొదలుపెట్టిన నాయకత్వం,అసంతృప్తి తలెత్తకుండా జాగ్రత్తలు పడుతోంది.కొత్తగా రాజకీయాల్లోకి రావాలనుకుంటున్న వారితో పాటు పాత తరం నేతలు కూడా వైస్ చైర్మన్ పదవిపై మక్కువ చూపుతుండటంతో మోత్కూరు మున్సిపాలిటీలో ముందెన్నడూ లేని విధంగా రాజకీయ వాతావరణం వేడెక్కింది.మారిన సమీకరణాలతో గెలుపు గుర్రాలను ఎంపిక చేసే పనిలో పార్టీలు నిమగ్నమవగా, అభ్యర్థులు మాత్రం తమకు అనుకూలమైన వార్డుల కోసం అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నారు.చివరికి ఎవరి పాచికలు పారుతాయో,పార్టీ పెద్దలు ఎవరికి అవకాశం ఇస్తారోనని పార్టీ శ్రేణుల్లో,పట్టణ ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది.

## తప్పుడు ప్రచారం చేస్తే సహించేదే లేదు

గంగానగర్ లారీ యజమానుల సంఘం

సంఘం అధ్యక్షుడు కుంధూరి శ్రీనివాస్ రెడ్డి,కమిటీ సభ్యులపై నిరధార ఆరోపణలు




**ధర్మఘంట జనవరి 18 రామగుండం:** గంగానగర్ లారీ అసోసియేషన్ లో రామగుండం ఏరియా లైన్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కుంధూరి శ్రీనివాస్ రెడ్డిపై మరియు ప్రస్తుత కమిటీ సభ్యులపై కడారి సంతోష్ రావు, కంది శ్రీధర్ అనే లారీ యజమానులు తప్పుడు ప్రచారం చేస్తూ,సంఘంపై నిరాధార కేసులు పెట్టి మీడియాను మరియు సమాజాన్ని తప్పుదోవ పట్టించడాన్ని సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు.గత కొన్ని రోజులుగా జరుగుతున్న ఈ వ్యవహారంపై ఆదివారం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆరోపణలు చేస్తున్న ఇద్దరూ సంఘానికి చేసిన అన్యాయం,దాని వల్ల సంఘానికి జరిగిన నష్టాలపై త్వరలోనే ఆధారాలతో సహా మీడియా ముందుకొచ్చి పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.అలాగే పలువురు లారీ యజమానులు మాట్లాడుతూ శ్రీనివాస్ రెడ్డి మరియు ప్రస్తుత కమిటీ అధికారంలోకి వచ్చిన తర్వాత లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ సహకారంతో బొగ్గు, యూరియా,జిప్సం లోడింగ్‌లు గణనీయంగా పెరిగాయని,వడ్ల టెండర్లు కూడా సంఘానికే దక్కాయని పేర్కొన్నారు.ఇవన్నీ పూర్తిగా ప్రస్తుత కమిటీ కృషి వల్లనే సాధ్యమయ్యాయని స్పష్టం చేశారు.కడారి సంతోష్ రావు,కంది శ్రీధర్‌లు అసలు విషయాన్ని స్పష్టంగా చెప్పకుండా,కొంతమందికి ఒక విధంగా మరికొంత మందికి మరో విధంగా చెప్పి సుమారు 250 మందితో దొంగ సంతకాలు సేకరించి కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులకు ఫిర్యాదు చేయడం ద్వారా అధికారులను కూడా తప్పుదోవ పట్టిస్తున్నారని లారీ యజమానులు ఆరోపించారు.

# ఎన్నికల సమరశంఖం పూరించిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి

రామగుండం మేయర్ పీఠం పై గులాబీ జెండా ఎగురేద్దాం

గులాబీ సైనికులంతా పార్టీ గెలుపుకు కృషి చేయాలి

రెండేళ్లలో ఇక్కడ జరిగింది కుల్చివేతలే

కాంగ్రెస్ మెసపూరిత పాలనను ప్రజలకు వివరించాలి

రామగుండం మాజీ ఎమ్మెల్యే జిల్లా,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్



**ధర్మఘంట జనవరి 18 రామగుండం:** రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ పీఠంపై మరోమారు గులాబీ జెండా ఎగురేసి,ఈ హ్యాట్రిక్ విజయాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామన్నకు గిఫ్ట్ గా ఇద్దామని రామగుండం మాజీ ఎమ్మెల్యే,జిల్లా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికలు నేపథ్యంలో ఆదివారం గోదావరిఖని మార్కండేయ కాలనీలోని శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రామగుండం బీఆర్ఎస్ పార్టీ కార్పోరేషన్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామగుండం కార్పోరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ శ్రేణులుంతా సైనికుల వలే పనిచేయాలని,మన లక్ష్యం మేయర్ పీఠం అన్నారు.ప్రతి డివిజన్ లో బీఆర్ఎస్ గెలుపు కోసం శ్రేణులు పని చేయాలన్నారు.రెండు సంవత్సరాలుగా రామగుండంలో రాక్షస పాలన సాగుతుందని, అభివృద్ధి సాకుతో కమీషన్లు,కూల్చివేతల పర్వం సాగుతుందన్నారు. చిరు వ్యాపారుల దుకణాలు కూల్చి వారి జీవితాలను రోడ్డు పడవేసారన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుర్మార్గపు పాలనకు ప్రజల్లోకి తీసుకువేళ్లాలని సూచించారు.రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు.బీఆర్ఎస్ కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి ప్రజలకు వివరించాలని అన్నారు.కాంగ్రెస్ రెండేండ్లలో చేసింది ఏమీ లేదని,బీఆర్ఎస్ తలపెట్టిన పనులకు కొబ్బరికాయలు కొడుతూ ప్రచారాలు చేసుకుంటున్నారన్నారు. రామగుండంలో రాక్షస పాలన,కూల్చివేతల పాలన కొనసాగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన మెసాలను,బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ భారీ మెజారిటీతో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్పోరేషన్ పరిధిలోని 60 డివిజన్ల కార్పోరేటర్ల అభ్యర్థుల ఎంపిక సర్వే సమన్వయ కమిటీలు నివేదిక అధారంగా టికేట్లు నిర్ణయించండం జరుగుతుందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తాఏంటో చూపుదామని,ఎన్నికల సమరశంఖం పూరించామని అన్నారు.ఈ సమావేశంలో టిబిజికేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి,బీఆర్ఎస్ నాయకులు మూల విజయరెడ్డి,కౌశిక హరి, నడిపెల్లి మురళీధర్ రావు, గోపు అయులయ్య యాదవ్,నడిపెల్లి అభిషేక్ రావు,పిటి స్వామి,అముల నారాయణ,పర్లపల్లి రవి, నారాయణదాసు మారుతి, కుమ్మరి శ్రీనివాస్, పాముకుంట్ల భాస్కర్,పెంట రాజేష్,బోడ్డుపల్లి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణీ,జనగామ కవిత,సరోజిని,గాధం విజయ,మేతుకు దేవరాజ్, వడ్డెపల్లి శంకర్,బోడ్డు రవీందర్,తోట వేణు,కాల్వ శ్రీనివాస్,నూతి తిరుపతి, బుర్ర శంకర్,జక్కుల తిరుపతి,మేడి సదానందం, నూతి తిరుపతి,ముద్దసాని సంధ్యారెడ్డి,బుర్ర వెంకటేష్, ఇరుగురాళ్ల శ్రావణ్,చింటూ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**ధర్మఘంట జనవరి 18 మోత్కూరు:**

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ దిమ్మెలను కూల్చివేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన స్థాయి మరిచి మాట్లాడుతున్నారని,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ అన్నారు.ఆదివారం మోత్కూరు మున్సిపాలిటీలోని అంబేద్కర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ నాయకులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండి పార్టీ దిమ్మెలను కూల్చగలరేమో కానీ,ప్రజల గుండెల్లో ఉన్న గులాబీ జెండాను చెరపడం ఎవరితరం కాదని స్పష్టం చేశారు.రేవంత్ రెడ్డి చంద్రబాబు తొత్తుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.రాష్ట్ర పరిపాలన చేతకాక,ఏం చేయాలో అర్థం కాక రేవంత్ రెడ్డి ఒక మానసిక రోగిలా ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, రైతుబంధు మాజీ అధ్యక్షుడు కొండా సోమల్లు,మండల బిసి సెల్ అధ్యక్షుడు పానుగుల్ల విష్ణు, ఎస్సీ,ఎస్టీ,అట్రాసిటీ జిల్లా మెంబర్ దాసరి తిరుమలేష్, మొరిగాల శ్రీను,చోళ్ళేటి నరేష్, కూరెళ్ల రమేష్, బందెల శ్రీను, లోతుకుంట అనిల్,అజయ్, మొరిగాల రాజు,కొంపెల్లి రమేష్, కూరెళ్ల పరమేష్,విద్యాసాగర్, చుక్క అశోక్,చెడేపల్లి రఘుపతి, కనుకు రాజు,దండ్ల కళ్యాణ్, వడ్డేపల్లి నగేష్,జలాల్,చుక్క వెంకన్న,నల్లబోగుల సతీష్, వల్లందాసు సత్తయ్య,గురజాల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లు నాగార్జున రెడ్డి

జీపు జాత ప్రారంభ సభలో మాట్లాడిన మల్లు



**ధర్మఘంట జనవరి 18 సూర్యాపేట:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,రైతు వ్యతిరేక విధానాలను విడనాడాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లు నాగార్జున రెడ్డి అన్నారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నల్లాల బావిసెంటర్ లో సిఐటియు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని,జి రాంజీ బిల్లును ఉపసంహరించుకోవాలని,విద్యుత్ విత్తన బిల్లులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 18 నుండి 19 వరకు జిల్లా వ్యాప్తంగా చేపట్టే జీపు జాతాను జిల్లా కేంద్రంలోని ఆయన జండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ సర్కార్ పాలనలో ప్రజా వ్యతిరేక రైతు కార్మిక వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ సమస్యల్ని పరిష్కరించాల్సింది పోయి,కొత్త సమస్యలను తీసుకువస్తున్నారన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో విబిజి రామ్ జీ అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు.పాత చట్టాన్ని మహాత్మా గాంధీ పేరును తొలగించడమే ప్రధాన ఉద్దేశంతో పలకడానికి వీలు లేనటువంటి హిందీ,ఇంగ్లీష్ పదాలతో కూడిన వికాసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని ఆరోపించారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం కొరకు ఈ పథకంలో 100 రోజుల పనిని 125 రోజులకు పెంచుతున్నామని, ప్రజలను నమ్మించడం కోసం 125 రోజులకు పెంచారని చెప్పారు.రైతు,వ్యవసాయ కార్మిక సంఘాలు 200 రోజుల పని దినాలు కల్పించాలని,చాలా సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నారన్నారు.125 రోజుల పని నోటిఫైడ్ ఏరియాలకు మాత్రమే వర్తిస్తుందని బిల్లులో పేర్కొందన్నారు.కేంద్ర ప్రభుత్వం గత చట్టంలో 90 శాతం నిధులు ఇవ్వాల్సి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం 10శాతం మాత్రమే ఖర్చు చేసేదన్నారు.కానీ,ఉపాధి హామీ పనిని నిర్వీర్యం చేయడం కొరకు రాష్ట్రాలు 40 శాతం వాటా చెల్లించాలని ఈ చట్టంలో పొందుపరిచారని విమర్శించారు.దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు ఇవ్వకపోవడం వల్ల ఉపాధి హామీ పనులు ఆగిపోతాయన్నారు.ఈ విధంగా ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం అవుతుందని చెప్పారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని పని దినాలను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని దీని ద్వారా కార్మికుడు సంఘం పెట్టుకునే హక్కు నీ సమ్మె చేసే హక్కుని కోల్పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిన నరేంద్ర మోడీ సర్కార్ రైతులు పెద్ద ఎత్తున సంవత్సర కాలంగా పోరాటం చేసి అనేకమంది అమరులై నరేంద్ర మోడీ మెడలు వంచి రెండు చేతుల క్షమాపణ చెప్పించిన ఘనత రైతు పోరాటందన్నారు.వెంటనే తప్పుడు చట్టాలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన జరిగిన ఈ సభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ములకలపల్లి రాములు మట్టిపల్లి సైదులు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోలిశెట్టి యాదగిరిరావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి,వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ ఎల్గూరి గోవింద్, ప్రజానాట్యమడలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు జంపాల స్వరాజ్యం,సిఐటియు జిల్లా నాయకులు వల్లపు దాసు సాయికుమార్,మేకనబోయిన శేఖర్,శశిరేఖ,జయమ్మ,ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ జహంగీర్, జిఎంపిఎస్ జిల్లా నాయకులు వీరబోయిన రవి,ఐద్వా జిల్లా నాయకురాలు పిండిగా నాగమణి, నాయకులు చిన్న పంగి నరసయ్య,మామిడి సుందరయ్య, షేక్ సైదులు,వట్టే ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కర్ల రాజేష్ లాకప్ డెత్ కేసులో... డీఎస్పీ శ్రీధర్ రెడ్డి,ఎస్పీ నరసింహా కూడా నిందితులే...!

పోలీసు స్టేషన్లు పేదలను హింసించే దొరల గడీలలా మారాయి

ఘటన మీద పోలీసు శాఖ డిఐజి లేదా ఐజి స్థాయి అధికారి చేత విచారణ జరిపించాలి

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్ణ మాదిగ



**ధర్మఘంట జనవరి 18 సూర్యాపేట:** కోదాడ కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటనలో నాటి కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, సూర్యాపేట ఎస్పీ నరసింహ పాత్ర ఉందని,ఈ కేసులో వారిద్దరూ నిందితులేనని పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జె గార్డెన్ లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు డా.గోవిందు నరేష్ మాదిగ అధ్యక్షతన నిర్వహించిన ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నిజానికి కర్ల రాజేష్ ను ఏ ఫిర్యాదు లేకుండా, అక్రమంగా,చట్టవిరుద్ధంగా చిలుకూరు పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం డీఎస్పీ,ఎస్పీలకు తెలుసన్నారు. ప్రతి రోజూ పోలీసు స్టేషన్ లాకప్ లకు సంబంధించిన సమాచారం (డైలీ సిట్యువేషన్ రిపోర్ట్) ఎస్పీ, డీఎస్పీలకు ఉన్నప్పటికీ ఉద్దేశ పూర్వకంగానే నిర్లక్ష్యం చేసి రాజేష్ మరణానికి వారు కూడా కారకులయ్యారని,ఈ కేసును పక్కదారి పట్టించేందుకు మొదటి నుండి అన్ని విధాలుగా ప్రయత్నాలు చేశారని ఆరోపించారు.అందులో బాగంగానే రాజేష్ పోస్టుమార్టం కు ముందు ఎస్పీ నరసింహ గాంధీ హాస్పిటల్ కు ఎస్ఐ,సీఐ లను పంపించారన్నారు. పోలీసులే గాంధీ హాస్పిటల్ లో డాక్టర్లను,మరియు ముషీరాబాద్ మెజిస్ట్రేట్ ను మేనేజ్ చేసి పోస్టుమార్టం చేయించుకున్నారు. అందుకే ఆ రోజు డ్యూటీలో లేని లక్ష్మీకాంత్ రెడ్డి అనే రెడ్డి డాక్టర్ ను పిలిపించి పోస్టుమార్టం చేయించారు.వీడియో గ్రాఫర్ ను కూడా కోదాడ నుండి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన రామకృష్ణారెడ్డిని పిలిపించారన్నారు.అందువలన ఈ కేసును కప్పిపుచ్చడానికి తీవ్ర ప్రయత్నాలు చేయడంతో తమ విధుల్లో నిర్లక్ష్యం వహించిన డీఎస్పీ శ్రీధర్ రెడ్డిని ఏ3 గా,ఎస్పీ నరసింహను ఏ4 గా రాజేష్ లాకప్ డెత్ కేసులో చేర్చాలని, పోలీసు శాఖకు నిజాయితీ ఉంటే ఈ ఘటన మీద ప్రధానంగా డీఎస్పీ,ఎస్పీ పాత్రల మీద డిఐజి లేదా ఐజి లేదా అంతకన్నా ఉన్నతస్థాయి అధికారితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.పోలీసు స్టేషన్లలో ఉన్నత వర్గాలకు రాజకీయ నేతలకు అత్యున్నత గౌరవం దక్కుతుందని అణగారిన వర్గాలకు పేదలకు అవమానాలు హింస ఎదురవుతుందన్నారు. ప్రస్తుతం పోలీస్ స్టేషన్లు పేదలను హింసించే దొరల గడీల వలె మారాయన్నారు.ఇది చట్టాన్ని గౌరవించే వారు ఎవరు కూడా అంగికరించరన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటన మీద సిబిఐ చేత విచారణ జరిపించాలన్నారు.ఈ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ మీద చర్చిస్తామని,పూర్తి వివరాలు ఉద్యమ కార్యాచరణ రేపు ప్రకటిస్తామన్నారు.ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ అనుబంధ సంఘాల నాయకులు వై.కె.విశ్వనాథం మాదిగ,అడ్వకేట్ జయకర్ ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, ఎంఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డప్పు మల్లయ్య మాదిగ, నాయకులు బచ్చలికూర వెంకటేశ్వర్లు మాదిగ, జానకిరామయ్య చౌదరి, చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ,యాతాకుల రాజన్న మాదిగ,యర్ర వీరస్వామి మాదిగ,చింతా వినయ్ మాదిగ, కొండపల్లి ఆంజనేయులు మాదిగ,వల్దాస్ జానీజీ మాదిగ, సందే కార్తిక,బోడ సునీల్ మాదిగ,ములకలపల్లి రవి మాదిగ,కరం మేడి కృష్ణ మాదిగ, సిహెచ్.కిరణ్,శ్రీనివాస్ మాదిగ, కొమ్ము శేఖర్ మాదిగ,పండింట్ నవీన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## క్రీడలు యువతకు శక్తివంతమైన వేదికలు

**ఓయూ పీహెచ్డీ రీసెర్చ్ స్కాలర్, డి.బి.ఎస్.ఏ స్టేట్ కోఆర్డినేటర్ జంగిలి దర్శన్**



**ధర్మఘంట, జనవరి 18, ఇబ్రహీంపట్నం:** క్రీడలు యువతకు శక్తివంతమైన వేదికలని ఓయూ పీహెచ్డీ రీసెర్చ్ స్కాలర్, డి.బి.ఎస్.ఏ స్టేట్ కోఆర్డినేటర్ జంగిలి దర్శన్ అన్నారు. నేడు రంగారెడ్డి జిల్లా , ఇబ్రహీంపట్నం మండలం, కప్పపహాడ్ గ్రామంలో నిర్వహించిన కే.పి.ఎల్. సీజన్ 5లో రాజస్థాన్ రాయల్స్ జట్టు ఉత్కంఠభరితమైన పోరులో ఘన విజయం పొంది సెమీ ఫైనల్ కు అర్హత సాధించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు యువతను సానుకూల దిశలో నడిపించే శక్తివంతమైన వేదికలని, వారికి దిశను చూపుతాయని, క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచిన ఈ టోర్నమెంట్ యువతలో విశేష ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు. గ్రామీణ స్థాయిలో నిర్వహించే ఇలాంటి క్రీడా పోటీలు దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయని ఆయన తెలిపారు.

రాజస్థాన్ రాయల్స్ జట్టు విజయం సాధించిన సందర్భంగా జట్టు కెప్టెన్ రాజశేఖర్ కు మరియు జట్టు సభ్యులు గ్రామం ఉప సర్పంచ్ రమేష్ కు డి.బి.ఎస్.ఏ స్టేట్ కోఆర్డినేటర్ జంగిలి దర్శన్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఉత్తమ ప్రదర్శన చేసిన ఉదయ్ చారికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును జంగిలి దర్శన్ మరియు బి.ఆర్.ఎస్.వి ఇబ్రహీంపట్నం విద్యార్థి విభాగం అధ్యక్షుడు నిట్టు జగదీష్ అలాగే జంగిలి సుధాకర్ చేతుల మీదుగా ఘనంగా అందజేశారు. ఇలాంటి క్రీడా కార్యక్రమాలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని, ప్రతి గ్రామంలో క్రీడలకు ప్రోత్సాహం అందాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వాలు గ్రామీణ క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ బడ్జెట్ల రూపకల్పన చేయాలని కోరారు.

# కోదాడలో టూరిస్టుల పాలన...షాడో ఎమ్మెల్యేల పెత్తనం

**గ్రీన్ ట్రిబ్యునల్ నోటీసుల వ్యవహారంలో ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిది ద్వంద్వ వైఖరి.. కోదాడలో మద్యం, మట్టి,గంజాయి మాఫియా విలయతాండవం**

**కర్ల రాజేష్ ది ముమ్మాటికి పోలీసుల హత్యనే.. కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలుగా పోలీస్ స్టేషన్లు**

**పట్టణ సీఐ శివశంకర్ ను వెంటనే తొలగించాలి.. కోదాడ అభివృద్ధిపై చర్చకు సిద్ధం**

**ఉత్తమ్ దంపతులు అభివృద్ధిని గాలికొదిలి హెలికాప్టర్లలో తిరుగుతూ అబద్ధపు ప్రచారాలు.. విలేకరుల సమావేశంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

**ధర్మఘంట జనవరి18 కోదాడ:**
కోదాడ నియోజకవర్గంలో ప్రజాపాలన పూర్తిగా కనుమరుగై,టూరిస్టుల పాలన-షాడో ఎమ్మెల్యేల పెత్తనం కొనసాగుతోందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్రస్థాయిలో విమర్శించారు.ఆదివారం సూర్యాపేట కోదాడలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం,కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీరుపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సమయంలో "ప్రజలే నా కుటుంబం" అంటూ 24 గంటలు కోదాడలోనే ఉంటానని చెప్పిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి,గెలిచిన తర్వాత హైదరాబాద్,బెంగళూరు కేంద్రంగా పార్ట్‌టైమ్ రాజకీయాలు చేస్తూ ప్రజలకు అందుబాటులో లేకుండా కోదాడ ప్రజలను అనాథగా వదిలేశారన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండలానికి ఒక 'షాడో ఎమ్మెల్యే' వ్యవస్థను ఏర్పాటు చేసి,కాంట్రాక్టర్ల వద్ద కమిషన్ల రాజకీయాలు చేస్తున్నారని,దోచుకున్న డబ్బును హైదరాబాద్‌కు తరలిస్తున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ పాలనలో కోదాడ నియోజకవర్గం కుక్కలు చింపిన విస్తరిగా మార్చారని అన్నారు.

**కర్ల రాజేష్ మృతి ముమ్మాటికి పోలీసుల హత్యే**
కర్ల రాజేష్ ది ముమ్మాటికి ప్రభుత్వ హత్యని అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలను అణగదొక్కడానికి పోలీసుల వ్యవస్థను తొత్తులుగా మార్చుకొని యువకుల్ని చిత్రహింసలకు గురిచేసి హత్యకు కారకుడైన ఎస్సై సురేష్ రెడ్డిని కాపాడడానికి పద్మావతి ప్రయత్నం ఎందుకు చేస్తుందో ఆ కుటుంబానికి సమాధానం చెప్పాలన్నారు.పోలీసు వ్యవస్థని పావుగా వాడుకొని రాజకీయ పబ్బం గడుపుకోవాలని అక్కసుతోనే పోలీసుల పట్ల ఎమ్మెల్యే ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని, అమాయకుల మీద కేసులు బనాయించే పోలీసుల పట్ల స్థానిక ఎమ్మెల్యే ఉదాసీనంగా ఉంటూ వాళ్ళకి గిట్టని వాళ్ళ మీద అక్రమ కేసులు పెట్టించడానికి పోలీసులను వాడుకుంటున్నారని ఆరోపించారు.ఈ సంఘటనకు పూర్తి బాధ్యత ఎస్సై సురేష్ రెడ్డిది అయితే దానికి మూల కారణం సూత్రధారి స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డినని అన్నారు. రాజేష్ కుటుంబానికి, లలితమ్మకు,ఎమ్మార్పీఎస్ తో పాటు బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**ఫోటోలు,ఫోజులు,అబద్ధాలే-అభివృద్ధి శూన్యం**
బీఆర్ఎస్ హయాంలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తూ రూ.29 కోట్ల నిధులు మంజూరు చేశామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే శిలాఫలకం వేసి వెళ్లిందని, తట్టెడు మట్టి కూడా పోయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా పట్టణంలో కోట్ల రూపాయలతో సెంట్రల్ లైటింగ్,సీసీ రోడ్లు,నూతన



అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని తెలిపారు.బాలాజీ నగర్‌లో రూ.100 కోట్లతో 560 డబుల్ బెడ్‌రూం ఇళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వమే నిర్మించిశీదని స్పష్టం చేశారు.పేదల కోసం కేవలం రూ.50 లక్షల మౌలిక వసతులు కూడా కల్పించలేని పాలకులు హెలికాప్టర్లలో తిరుగుతూ లక్షల కోట్లతో అభివృద్ధి చేస్తున్నానని,కోదాడ ప్రజలు నా పిల్లలని చెప్పుకుని తిరిగే స్థానిక ఎమ్మెల్యేకు ఈ 560 మంది ప్రజల బాధ కనబడతలేదా అని ప్రశ్నించారు.బాలాజీనగర్‌లో పూర్తయిన ఇళ్లకు విద్యుత్, తాగునీరు,డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు లేక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. కిరాయి ఇళ్లలో ఉంటూ అనారోగ్యంతోనూ, వృద్ధాప్యంతో మృతి చెందితే ఇంటి యజమానులు ఆ మృతదేహాలు ఉంచుకునే పరిస్థితి కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు.
అసలు ఈ డబుల్ బెడ్ రూమ్ ఇల్లాను లబ్ధిదారులకు అందించకపోవడానికి అసలు కారణమేమిటో ఆర్డీవో స్పష్టం చేయాల్సిందిగా కోరారు.
50 లక్షలు కేటాయించలేని అసమర్థ ప్రభుత్వానికి తొత్తుగా మారి గత రెండు సంవత్సరాలుగా లబ్ధిదారులు ఎన్ని ధర్నాలు చేసినా,వినతిపత్రాలు ఇచ్చినా,నిరసన వ్యక్తం చేసినా సదుపాయాలు కల్పించకపోగా, అమాయకులైన లబ్ధిదారుల మీద అకారణంగా పోలీసులతో ప్రజల మీద దాడి చేసే అధికారం ఎవరిచ్చారని ఆర్డీఓని ప్రశ్నించారు.మంజూరైన ఇండ్లని అర్హులైన లబ్ది లబ్ధిదారులకు రాకుండా ఆర్డీఓ అడ్డుకోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.ఇప్పటికైనా నిధులు మంజూరు చేసి ఇళ్లు నివాసయోగ్యంగా చేయకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.
గ్రీన్ ట్రిబ్యునల్ నోటీసులపై ఎమ్మెల్యే ద్వంద్వ వైఖరి పెద్ద చెరువు బాధితులకు గ్రీన్ ట్రిబ్యునల్ నోటీసులు రావడానికి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమన్నారు. ఒకవైపు అధికారులతో నోటీసులపై నోరు మెదపకుండా,మరోవైపు బాధితుల వద్దకు వెళ్లి బీఆర్ఎస్‌పై నిందలు వేయడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు.బాధితులకు అండగా నిలిచి కోర్టుల్లో న్యాయపోరాటానికి ముందుకొచ్చింది బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు.న్యాయస్థానంలో కోదాడ రెవిన్యూ,మున్సిపల్ అధికారులు బాధితుల పక్షాన ఏమి సమాధానం ఇచ్చారో బహిర్గతం చేసి ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు.

**మాఫియాల అడ్డాగా కోదాడ**
కాంగ్రెస్ పాలనలో కోదాడలో
మద్యం మాఫియా, గంజాయి మాఫియా,
ఇసుక మాఫియా,
మట్టి మాఫియా
విచ్చలవిడిగా చెలరేగిపోతున్నాయని ఆరోపించారు.సరిహద్దుల్లో మద్యం సిండికేట్లు,అర్ధరాత్రి ఇసుక లారీలు యథేచ్ఛగా తిరుగుతున్నా అధికారులు వాళ్ళ వాటాలతో సరిపెట్టుకుంటున్నారని విమర్శించారు.

**రౌడీకి ఖాకీ చొక్కా తొడిగిన చందంగా పట్టణ సీఐ వ్యవహారం**
కోదాడ పట్టణ సీఐ శివశంకర్ వ్యవహార శైలి రౌడీకి ఖాకీ చొక్కా వేసిన మాదిరిగా ఉందని,అధికార పార్టీకి తొత్తుగా మారి పోలీస్ స్టేషన్ ను కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలుగా మార్చారని ఆరోపించారు. సిఐ కనుసన్నలలో మద్యం మాఫియా,ఇసుక మాఫియా యదేచ్ఛగా నడుస్తుందని, వైన్స్ షాపుల వద్ద నెలవారీ మామూళ్లు కూడా వసూళ్లు చేస్తున్నారన్నారు.ఇసుక మాఫియా వసూళ్ల వాటాల వ్యవహారంపై ఇతనిపై ప్రధాన పత్రికల్లో పతాక శీర్షికల్లో తాటికాయంత అక్షరాలతో వార్తలు వచ్చినా అధికారులు మాత్రం అసలు దొంగ సీఐని వదిలిపెట్టి,చిన్న స్థాయి ఉద్యోగుల మీద చర్యలు తీసుకున్నారని అన్నారు.ఈ సీఐ గత చరిత్రంతా అవినీతిమయమని, ఈయన సంబంధంలేని విషయాల్లో బీఆర్ఎస్ నాయకులను,కార్యకర్తలను బెదిరింపులకు గురిచేస్తున్నారని,ఈ బెదిరింపులను సహించేది లేదని హెచ్చరించారు.ఈ సిఐ రాబోయే కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో అరాచకాలకు పాల్పడే అవకాశం ఉందని ఈయన్ని వెంటనే ఇక్కడినుండి తొలగించాలని జిల్లా ఎస్పీని కోరారు.

**కోదాడ అభివృద్ధిపై చర్చకు సిద్ధం**
కోదాడ నియోజకవర్గం బీఆర్ఎస్ పాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందదని అన్నారు.ఉత్తమ్ కుమార్ రెడ్డి నిర్మించిన మాధవరం, సింగారం,శాంతినగర్ ఎత్తిపోతల పథకాలు ఇప్పుడు కనీసం ఉపయోగంలో లేకుండా పోయాయని విమర్శించారు.కాంగ్రెస్ పాలనలో కోదాడ అభివృద్ధి పేపర్ ప్రకటనలకు మాత్రమే పరిమితమైందని ఎద్దేవా చేశారు.కోదాడ నియోజకవర్గ అభివృద్ధిపై తాను చర్చకు సిద్ధమని అందుకు ఉత్తమ్ దంపతులలో ఎవరు వస్తారో తేల్చుకోవాలని డిమాండ్ చేశారు.కోదాడ ప్రజలకు ఏ అన్యాయం జరిగినా బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని,కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో నిరంతరం ఎండగడుతూ పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు.

# జిల్లాలో ఘనంగా ఎన్టీఆర్ 30వ,వర్ధంతి వేడుకలు







**విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు**

**ఎన్టీఆర్ సినీ,రాజకీయ ప్రస్థానంపై వక్తల నీరాజనం**

**ధర్మఘంట జనవరి 18 సూర్యాపేట:** తెలుగుజాతి ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో చాటిన మహనీయుడు,తెలుగు సినీ వినీలాకాశంలో విశ్వవిఖ్యాత నట సార్వభౌముడుగా వెలుగొంది,రాజకీయరంగ ప్రవేశం చేసి,పార్టీ పెట్టిన అతి తక్కువ కాలంలో అధికారం చేజిక్కించుకుని, బడుగు బలహీన వర్గాలకు చేయూతనందించి,సామాన్య ప్రజలను రాజకీయ నాయకులుగా మార్చిన ఘనత దక్కించుకున్న పేదల పెన్నిధి,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) 30 వ,వర్ధంతి వేడుకలు ఆదివారం సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. హుజూర్ నగర్ లో హుజూర్ నగర్ పట్టణంలోని టౌన్ హాల్ నందు గల ఎన్టీ రామారావు విగ్రహానికి ఆదివారం తెలంగాణ తెలుగుదేశం నాయకులు షేక్ అలీ,గార్లపాటి శ్రీనివాస్ మఠంపల్లి మండల అధ్యక్షులు రావిరాల లింగయ్య హుజూర్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు అంజయ్య,ఆటోమేకానిక్ అంజి,కొత్తపల్లి వెంకట్, వీరబాబు,నారాయణలతో కలిసి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ, వర్ధంతి సందర్భంగా పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. టిడిపి నేత మండవ వెంకటేశ్వర్లు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే పేదలకు స్వేచ్ఛ స్వతంత్ర్యాలు లభించాయన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వెనుకబడిన వర్గాల వారికి రాజకీయాలలో అవకాశాలు కల్పించిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి రావడం ఒక చరిత్ర అయితే, తన పాలన దక్షతతో అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించి పేదల దేవుడుగా ఎన్టీఆర్ కీర్తించబడ్డాడన్నారు.రెండురూపాయలకు కిలోబియ్యం, మండల వ్యవస్థ ఏర్పాటు చేయడం,ఆడపిల్లకు ఆస్తిలో సమాన హక్కు చట్టాన్ని తీసుకురావడం లాంటి పథకాలు నేటికీ కొనసాగుతూ ఉన్నాయంటే అదే ఎన్టీఆర్ గొప్పతనం అన్నారు.ఎన్టీఆర్ ఆశయ సాధన కొరకు,తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు కొమ్మగాని వెంకటేశ్వర్లు,టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి,టిడిపి సీనియర్ నాయకులు తమ్మిశెట్టి రాములు,పట్టణ ప్రధాన కార్యదర్శి జక్కుల కిరణ్ యాదవ్,బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చల్లా వంశీ, గడేపల్లి టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పొలగాని సురేష్ గౌడ్,మేకల వెంకటేశ్వర్లు, గుండెబోయిన వెంకన్న యాదవ్, ఎం.వెంకటపతి రాజు, ఉదారి వెంకయ్య,పెంద్రా సంపత్,పెంద్ర శ్రీను,వెంకట్ రెడ్డి,కార్మిక నేతలు పాల్గొన్నారు



**అనంతగిరిలో...**
అనంతగిరి మండలం వాయిలసింగవరం గ్రామంలో ఎన్టీఆర్ 30వ, వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఈ సంధర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా స్వర్గీయ ఎన్టీఆర్ చేసినసేవలను కొనియాడారు.కిలో రెండు రూపాయల బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ళ నిర్మాణం, రైతులకు విద్యుత్,మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన,ఆడబిడ్డలకు ఆస్థిలో హక్కు,త్రాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితరసాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు మాజీ పీఏసీఎస్ చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు,గద్దె రఘు,గద్దె వెంకటేశ్వరరావు,కొల్లు సుబ్బారావు,చుండూరు మురళి,గుండ్లపల్లి వెంకన్న, కంటు వేణు,దాములూరి మురళి,బొర్ర నవీన్,బొర్ర యశ్వంత్,బుర్రా నాగమల్లేశ్వరరావు, హనుమంతు లక్ష్మీనరసింహరావు,గద్దె రాంబాబు,శీలం చినసైదులు,బొర్ర వెంకటయ్య,గద్దె వెంకటేశ్వర్లు,మేళ్ళచెర్వు చిన భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## జాతర పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**ధర్మఘంట జనవరి 18 మానకొండూర్:** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో ఈనెల 28వ,తేదీ నుంచి ప్రారంభమయ్యే సమ్మక్క సారక్క జాతర పోస్టర్ ను ఎల్ఎండిలోని ప్రజాభవన్లో ఆదివారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులపాటు జరిగే సమ్మక్క సారక్క జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు నిర్వాహకులు కల్పించినట్లు చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి వనదేవతల అనుగ్రహం పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో కేశపట్నం సమ్మక్క సారక్క జాతర చైర్మన్ గుర్రం స్వామి గౌడ్,టెంపుల్ కార్యనిర్వహణ అధికారి మారుతీరావు,శంకరపట్నం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్,ధర్మకర్తలు గొడిశాల శ్రీనివాస్,గుర్రం బుచ్చయ్య గౌడ్,గుర్రం శ్రీనివాస్,జనగాం శ్రీనివాస్, బొజ్జ కోటి,మేకల కోటి, షారుక్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం బయలుదేరిన కమ్యూనిస్టులు



**ధర్మఘంట జనవరి 18 మునుగోడు:** నల్లగొండ జిల్లా మునుగోడు మండలం రత్తిపల్లి, సింగారం గ్రామాలకు చెందిన 70 మంది భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకులు,కార్యకర్తలు గ్రామ శాఖల ఆధ్వర్యంలో గ్రామల్లో ఎర్రజెండాలు ఎగరేసి, ఆదివారం ఖమ్మంలో జరిగే పార్టీ శతజయంతి ఉత్సవాలకు బయలుదేరి వెళ్లారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశంలో పేద ప్రజల పక్షాన నికరంగా పోరాటం చేసేది కమ్యూనిస్టులు మాత్రమేనని,ఈ రోజు పోరాట ఖిల్లా ఖమ్మం జిల్లాలో శతజయంతి ఉత్సవాలు జరగడం,అందులో తాము భాగస్వాములు కావడం గర్వంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు ఉప్పునూతల రమేష్, రత్తిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు మోకాల పరమేష్,సీనియర్ నాయకులు మాధగోని నరసింహ గౌడ్,రసమల్ల మహేష్,బొమ్మగోని నరసింహ,పున్నమి యాదయ్య, పాలకూరి వెంకన్న,జినుకుంట్ల నరసింహ,మహేష్,గణేష్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ మ్యాచ్



**ధర్మఘంట జనవరి 18 రామగుండం:** గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం స్థానిక జవహరలాల్ నెహ్రూ స్టేడియంలో న్యాయవాదులకు స్నేహపూర్వకమైన క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వెంకట్ సచిన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై టాస్ వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యానికి మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు.ఈ మ్యాచ్ లో తోలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న రంగు శ్రీనివాస్ జట్టు నిర్ణీత 20ఓవర్లలో 177 రన్నులు చేయగా, మహమ్మద్ ఉమర్ జట్టు 178 పరుగులు చేసి విజయం సాధించింది.ఈ మ్యాచ్లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ నుచ్చు శ్రీనివాస్ ని వరించింది.క్రీడా మరియు సాంస్కృతిక కార్యదర్శి ఎరుకుల ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధ్యక్ష కార్యదర్శులు తౌటం సతీష్,జనరల్ సెక్రెటరీ సిరిగ సంజయ్ కుమార్,సీనియర్ న్యాయవాదులు చందాల శైలజ, పెట్టం శ్రీనివాస్,కిషన్ రావు, శీతకారి చంద్రశేఖర్,వరలక్ష్మి, తదితర సీనియర్,జూనియర్ న్యాయవాదులు మరియు బ్లూ స్టార్ క్రికెట్ అసోసియేషన్ సీనియర్ క్రీడాకారుడు కిరణ్, మ్యాచ్ అంపైర్లు శేఖర్,శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ఉన్నట్లా.. లేనట్లా..

మనల్ని కాదన్నట్లు దులిపేసుకుంటున్నారా?

**విజయవాడ**

తెలుగుదేశం పార్టీకి సీనియర్ల అవసరం ఖచ్చితంగా కనిపిస్తుంది. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా కేవలం చంద్రబాబు నాయుడు మీదనే ఆధారపడి ఉండేలా పార్టీ నడిచేది కాదు. కానీ చంద్రబాబు నాయుడు ఇప్పుడు విదేశాలకు వెళ్లినా, మరొకచోటకు అధికార పర్యటనకు వెళ్లినా విపక్షం చేసే విమర్శలకు మాత్రం సూటిగా సమాధానమిచ్చే సీనియర్ నేతలు కొరవయ్యారనే చెప్పాలి. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఒకరిద్దరు నేతలు తప్ప ఎవరూ పెద్దగా పెదవి విప్పడం లేదు. ఇక కొత్తగా వచ్చిన నేతలు ప్రతిపక్ష పార్టీ చేసే విమర్శలకు ఘాటుగా కౌంటర్ ఇవ్వలేకపోతున్నారు. వారి కౌంటర్లు ప్రజల్లోకి బలంగా వెళ్లలేకపోవడం పార్టీకి మైనస్ గా మారిందన్నది అందరూ అంగీకరిస్తున్నదే.మరొకవైపు కూటమిలో ఉన్న మిత్రపక్షాలు తమను

## ఖమ్మం తరలివెళ్లిన కరీంనగర్ కామ్రేడ్లు

సిపిఐ శతజయంతి ఉత్సవాలకు హాజరు

సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్




**ధర్మఘంట జనవరి 18 కరీంనగర్ :** ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు బహిరంగ సభకు సిపిఐ కరీంనగర్ జిల్లా నాయకులు,కార్యకర్తలు, పార్టీ,ప్రజా సంఘాల శ్రేణులు భారీగా తరలి వెళ్లడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారు.ఆదివారం ఖమ్మం నగరంలోని ఎస్సార్ అండ్ బిజిఎన్నార్ మైదానంలో భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు బహిరంగ సభ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరుగుతుందని,ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ డి.రాజా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు నలభై దేశాల అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులు,జాతీయ రాష్ట్ర నాయకులు హాజరవుతారని,ఖమ్మం నగరంలో లక్షలాది మందితో బహిరంగ సభ జరుగుతుందని,వందేళ్ల ఉద్యమ ప్రస్థానంలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన అనేక పోరాటాలు ఉద్యమాలు సాధించిన విజయాలపై నాయకులంతా సుదీర్ఘంగా వివరించారన్నారు.రానున్న రోజుల్లో భారతదేశంలో మరియు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐని బలోపేతం చేయడం కోసం నిరంతరం పని చేయాలని మహాసభల్లో వక్తలు దశ,దిశానిర్దేశం చేశారని తెలిపారు.ఖమ్మంకు తరలి వెళ్ళిన వారిలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,అందే స్వామి,జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్,కొయ్యడ సృజన్ కుమార్,గూడెం లక్ష్మి, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, బత్తుల బాబు,నాగెల్లి లక్ష్మారెడ్డి,బోయినీ తిరుపతి, పిట్టల సమ్మయ్య,న్యాలపట్ల రాజుతో పాటు జిల్లా వ్యాప్తంగా దాదాపుగా రెండు వేల మంది కార్యకర్తలు తరలి వెళ్లారు.

## లక్కీడ్రాల పేరుతో మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ**




**ధర్మఘంట జనవరి 18 సూర్యాపేట:** బెట్టింగ్ యాప్ల ప్రమోషన్లపై రాష్ట్ర వ్యాప్తంగా కఠిన చర్యలతో ఆ దందాకు దాదాపు బ్రేక్ పడటంతో, ఇప్పుడు కొందరు సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు సోషల్ మీడియా వేదికగా "లక్కీ డ్రా" పేరుతో కొత్త మోసాలకు తెరలేపుతున్నారని,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.కార్లు, బైకులు,ఖరీదైన గ్యాడ్జెట్లు ఇస్తామంటూ అమాయక ప్రజలను ఆకర్షించి నగదు దోచుకుంటున్న ఘటనలు పెరుగుతున్నాయని తెలిపారు.
ఇటీవల సామాజిక మాధ్యమాల్లో లక్కీ డ్రా పేరుతో జరుగుతున్న మోసాలపై రాష్ట్రంలో కొన్ని ముఖ్య నగరాల్లో,పట్టణాల్లో పోలీసులకు ఫిర్యాదులు అందుతున్నాయన్నారు.కొందరు సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు,సెలబ్రిటీలు తమ ఫాలోయింగ్ను ఉపయోగించి" డ్రాలో పాల్గొంటే కచ్చితంగా బహుమతి" అన్నట్లుగా ప్రచారం చేస్తున్నారని అన్నారు.ఇలాంటి డ్రాలకు ఎలాంటి చట్టబద్ధత లేదని, బహుమతులు అందకుండా ప్రజలు మోసపోవడమే జరుగుతోందని స్పష్టం చేశారు. లక్కీ డ్రా పేరుతో డబ్బులు వసూలు చేయడం,ప్రజలకు లాభాల ఆశ చూపించి మోసం చేయడం నేరమని అన్నారు.ఈ తరహా కార్యకలాపాలు ది ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ (బ్యానింగ్) యాక్ట్,1978 కింద నేరంగా పరిగణించబడతాయని పేర్కొన్నారు.చట్టాన్ని అతిక్రమించి లక్కీ డ్రాలు నిర్వహించే వారిపై,వాటిని ప్రమోట్ చేసే వారిపై కేసులు నమోదు చేస్తామని తీవ్రంగా హెచ్చరించారు.ఇలాంటి వాటిని నిర్వహించినా,ప్రోత్సహించినా ఎంతటి వారిపైనైనా చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణంలో భాగంగా చిత్ర టీమ్ పర్యటన

**కోదాడ నియోజకవర్గం లో పలు గ్రామాల్లో సహనిర్మాతల చేరికలు**

**ధర్మఘంట జనవరి 18 కోదాడ:**



దొడ్డి కొమరయ్య చిత్ర దర్శకులు మహలంక సేనాపతి ఆదివారం సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలోని అనంతగిరి,కోదాడ,మునగాల మండలాల్లో పర్యటించారు.
అమీనాబాద్,గణపవరం,రేపాల,రామసముద్రం గ్రామాల్లో పర్యటించి,పలువురు సహ నిర్మాతలు భాగస్వాములను చేసినట్లు దొడ్డి కొమరయ్య సినిమా సహనిర్మాత,కోదాడ నియోజకవర్గ చైర్మన్, అంకతి అనసూయ ఒక ప్రకటనలో తెలిపారు.ఏ తెలంగాణ ప్రజల కోసం అయితే ఆనాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొడ్డి కొమరయ్య చనిపోయాడో, అదే ప్రజల చేత దొడ్డి కొమరయ్య సినిమా తీయాలన్న ఆలోచనతో, తెలంగాణలోని 243 కులాల నుండి 2000 మంది సహనిర్మాతలను,సినిమా నిర్మాణంలోకి భాగస్వాములను చేస్తున్నామన్నారు.తద్వారా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య చరిత్రను నేటి తరానికి తెలియజేయడం మా మొదటి లక్ష్యమని,దొడ్డి కొమరయ్య చిత్ర దర్శకులు మహలంక సేనాపతి అన్నారని,స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయినా తెలుగు చలనచిత్ర పరిశ్రమలో,తెలంగాణ ప్రజలకు కళాకారులకు చిత్ర పరిశ్రమలో అవకాశాలు ఇవ్వడం లేదని,తెలంగాణ కళాకారులు అంటే అంత అంటరానివారా లేక కళను ప్రదర్శించే చేతకానివారా అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇకనుంచి తెలంగాణ ప్రజలం సినిమా చూసేవాళ్లం కాదు మేం కూడా,సినిమా తీసేవాళ్లం అని చిత్ర పరిశ్రమకు సవాల్ చేస్తూ ఇండియన్ పీపుల్ ఫ్యాక్టరీ అనే బ్యానర్ పై తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య సినిమాను నిర్మిస్తున్నామని వారన్నారు.

# భువనగిరిలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయండి

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా

**ధర్మఘంట జనవరి 18 మోత్కూరు :** కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికులు, రైతులు,వ్యవసాయ కార్మికులపై భారాలు మోపుతోందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా అన్నారు.లేబర్ కోడ్స్,జి రామ్ జి చట్టం,జాతీయ విత్తన చట్టం,విద్యుత్ సవరణ బిల్లులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న కార్మిక కర్షక పోరుయాత్ర ఆదివారం మోత్కూరుకు చేరుకున్న సందర్భంగా నర్సింహ్మా మాట్లాడుతూ,మోదీ ప్రభుత్వం కార్మికులు రైతులు సాధించుకున్న హక్కులను కుదించేలా చట్టాలు తెస్తోందని విమర్శించారు.ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, విద్యుత్ ప్రైవేటీకరణ, ఉపాధి హామీ చట్టంలో కోతలు,విత్తన బిల్లు వల్ల బహుళజాతి కంపెనీలకు లాభాలు తప్ప రైతులకు నష్టం జరుగుతుందన్నారు. కార్మికుల వేతనాలను తక్కువగా నిర్ణయించడం, రైతులకు కనీస మద్దతు ధర పెంచకపోవడం,పేదల సంక్షేమ పథకాలకు బడ్జెట్ కోతలు వేయడం ప్రజా వ్యతిరేక నిర్ణయాలని పేర్కొన్నారు.ఈ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 19వ తేదీన భువనగిరిలో జరిగే నిరసన



సమావేశంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి మెంట ఎల్లయ్య అధ్యక్షత వహించగా,తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు,సిఐటియు జిల్లా అధ్యక్షకార్యదర్శులు కొమటిరెడ్డి చంద్రారెడ్డి, కల్లూరి మల్లేశం,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ,రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ల యాదిరెడ్డి,సిఐటియు మండల కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మెతుకు అంజయ్య,ఆషా వర్కర్స్ యూనియన్ నాయకురాలు భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ 30వ,వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన తెలుగు తమ్ముళ్లు

## టిడిపి పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు వంచ శ్రీనివాస్ రెడ్డి





**ధర్మఘంట జనవరి18 కరీంనగర్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు,తెలుగు ప్రజల ఆశాజ్యోతి,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ,వర్ధంతి వేడుకలను ఆదివారం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయంలో పార్లమెంట్ అధ్యక్షుడు వంచ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మానేరు బ్రిడ్జి వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తర్వాత హౌసింగ్ బోర్డ్ కాలనీలోని శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆశ్రమంలో పండ్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమం,వంచ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఒక కుటుంబ పార్టీ పాలనలో రాష్ట్రంలో అరాచకాలు,దాడులు,ఇబ్బందికర పరిస్థితులు సృష్టిస్తున్న తరుణంలో బడుగు,బలహీన, మైనార్టీ వర్గాల వారి అర్ధనాదాలు విన్న ఎన్టీఆర్ తెలుగువాడి ఆత్మగౌరవానికి ప్రతీకగా ఆంధ్ర రాష్ట్రంలోని పేద ప్రజల కోసం కూడు,గూడు,నీడ నినాదంతో, వారి రుణం తీర్చుకోవాలని ప్రజలే దేవుళ్ళు-సమాజమే దేవాలయం అనే నినాదంతో హైదరాబాదు నడిబొడ్డున తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల కాలంలోనే పార్టీని అధికారంలోకి తెచ్చిన గొప్ప యుగపురుషుడు ఎన్టీఆర్ అని కొనియాడారు.అన్నగారు భౌతికంగా తెలుగు ప్రజలకు దూరమైనా,వారి గుండెల్లో చిరస్మరణీయమైన స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రి పదవి చేపట్టాక పేద,బడుగు,బలహీన, మైనార్టీ వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం జరిగిందన్నారు.అందులో భాగంగానే రెండు రూపాయలకు కిలో బియ్యం,జనతా వస్త్రాలు, సగం ధరకే దుస్తులు,మహిళలకు ఆస్తిలో హక్కు ఇలా అనేక పథకాలు పేద ప్రజల కోసం అందించడం జరిగిందని, ఇంటింటికి దీపం పథకం అందించారని,పటేల్,పట్వారి వ్యవస్థ రద్దు చేయడంలో ఎన్టీఆర్ ప్రముఖ పాత్ర పోషించారన్నారు.పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసిన ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. ఎన్టీఆర్ ఆశయాలను మరింత ముందుకు తీసుకువెళ్లాలని గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తూ పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని, అందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాగుల బాలగౌడ్, దామరా సత్యం,పర్లపల్లి రవీందర్,రొడ్డ శ్రీనివాస్,రొడ్డ శ్రీధర్,లొంకా భాస్కర్ శర్మ, తాటికొండ శేఖర్,సాయిల్లా రాజమల్లు,తాటికొండ శేఖర్, సందబోయిన రాజశం,ఎర్రవెల్లి వినీత్,బోలుమల్ల సదానందం, ఎలిమిళ్ల కిషన్,ఆకుల కాంతయ్య,పెరుమాండ్ల సతీష్ గౌడ్,బోగా సీతయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## కాకినాడలో 84,000 కోట్ల పెట్టుబడి అతిపెద్ద గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు

**కాకినాడ**

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో సరికొత్త చరిత్ర లాంటి పెట్టుబడి రానుంది. కాకినాడ కేంద్రంగా ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టును ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సంస్థ సిద్ధమైంది. సుమారు 10 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ. 84,000 కోట్లు భారీ పెట్టుబడితో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ద్వారా ఏటా 1.5 మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియాను ఉత్పత్తి చేయనున్నారు. ఈ మెగా ప్రాజెక్టుకు అవసరమైన విద్యుత్తు కోసం 7.5 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని , 1 గిగావాట్ పంప్డ్ హైడ్రో స్టోరేజీని వినియోగించనుండటం విశేషం. ఇది భారతదేశం నుండి అంతర్జాతీయ మార్కెట్కు గ్రీన్ ఎనర్జీని ఎగుమతి చేసే తొలి ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా నిలవనుంది.ఈ ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ గ్రీన్ ఎనర్జీ వ్యాల్యూ చైన్లో కీలక భాగస్వామిగా మారుతోంది. ఇక్కడ ఉత్పత్తి అయ్యే గ్రీన్ అమ్మోనియాను జర్మనీ, సింగపూర్ , జపాన్ వంటి అగ్రదేశాలకు ఎగుమతి చేయనున్నారు. పర్యావరణ హితమైన ఇంధన తయారీలో అత్యాధునిక సాంకేతికతను వాడటం ద్వారా ఏపీ పారిశ్రామికంగా కొత్త పుంతలు తొక్కనుంది. కేవలం పెట్టుబడులకే పరిమితం కాకుండా, ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 8,000 మంది యువతకు ఉన్నత స్థాయి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఇది కాకినాడ ప్రాంత ఆర్థిక ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చివేస్తుందని భావిస్తున్నారు.ఈ భారీ ప్రాజెక్టుపై మంత్రి నారా లోకేష్ అత్యంత ఆనందం వ్యక్తం చేశారు. కాకినాడలో ఈ మెగా ప్రాజెక్టు ఏర్పాటు కావడం ఏపీకి గర్వకారణం. ఇది రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిలో ఒక మైలురాయి అని ఆయన పేర్కొన్నారు. భారీ పెట్టుబడులను ఆకర్షించడంలో కూటమి ప్రభుత్వం విజయం సాధించిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీ మళ్లీ పెట్టుబడుల గమ్యస్థానంగా మారుతోందని లోకేష్ ధీమా వ్యక్తం చేశారు. గ్రీన్ హైడ్రోజన్ , గ్రీన్ అమ్మోనియా రంగాల్లో ఆంధ్రప్రదేశ్ను ప్రపంచ స్థాయి హబ్గా మార్చడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఒప్పందాలు పూర్తి కావడంతో, త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి.

## సచివాలయ ఉద్యోగులకు ఫేషియల్ అటెండన్స్

**విజయవాడ**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ , వార్డు సచివాలయ వ్యవస్థను మరింత జవాబుదారీగా మార్చేందుకు సరికొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ఇకపై సచివాలయ సిబ్బంది అందరికీ ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ విధానాన్ని తప్పనిసరి చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగుల సమయపాలనపై వస్తున్న ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించిన సర్కార్, టెక్నాలజీ సాయంతో పనితీరును మెరుగుపరచాలని భావిస్తోంది. ఈ మేరకు సంబంధిత శాఖాధికారులు ఇప్పటికే ప్రాథమిక ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త నిబంధనల ప్రకారం, సచివాలయ ఉద్యోగులు ఉదయం నిర్ణీత సమయానికే విధులకు హాజరు కావాల్సి ఉంటుంది. ఒకవేళ ఎవరైనా ఆలస్యంగా వస్తే, ఆ సమాచారం నేరుగా సెంట్రల్ సర్వర్కు చేరుతుంది. నిర్దేశించిన సమయం కంటే ఎక్కువ సార్లు ఆలస్యంగా వస్తే, ఆ రోజు వేతనంలో కోత విధించేలా సాఫ్ట్వేర్లో మార్పులు చేస్తున్నారు. బయోమెట్రిక్ విధానంలో ఉన్న లోపాలను అరికట్టేందుకు, ఒకరి బదులు మరొకరు హాజరు వేసే అవకాశం లేకుండా ఈ ఫేషియల్ అటెండెన్స్ను ప్రవేశపెడుతున్నారుసచివాలయ వ్యవస్థ ఉద్దేశమే ప్రజల చెంతకు పాలనను చేర్చడం. అయితే, క్షేత్రస్థాయిలో కొందరు ఉద్యోగులు విధులకు సక్రమంగా హాజరు కాకపోవడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం గుర్తించింది. ఈ ఫేషియల్ అటెండెన్స్ వల్ల ఉద్యోగులు కచ్చితంగా కార్యాలయాల్లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. తద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు నిర్ణీత సమయంలో అందుతాయని, వ్యవస్థ మరింత పటిష్టమవుతుందని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది.ప్రభుత్వ నిర్ణయంపై సచివాలయ ఉద్యోగ సంఘాల నుంచి మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లే సమయంలో ఈ హాజరు విధానం ఇబ్బందికరంగా మారుతుందని కొందరు ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సాంకేతిక సర్దుబాట్లు చేయాలని కోరుతున్నారు. అయితే, ప్రభుత్వం మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గేది లేదని, పారదర్శకమైన పాలన కోసం ఇలాంటి కఠిన నిర్ణయాలు తప్పవని స్పష్టం చేస్తోంది. రాబోయే కొద్ది రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా అన్ని సచివాలయాల్లో ఈ విధానం పూర్తిస్థాయిలో అమలులోకి రానుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటి వద్దకే చేరవేసే లక్ష్యంతో 2019లో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటైంది.